వాసుకి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 278 పేజీలు: 10+4 వెల: 6.50

అతివాద శక్తులకు కెనడాలో ఆశ్రయం!
5లో
ఢిల్లీలో అదుపుతప్పిన వాయు కాలుష్యం





## 'పట్టం' ఎవరికో?
ఆసక్తికరంగా అమెరికా పోలింగ్

### వివిధ రాష్ట్రాలలో ఓటుహక్కు వినియోగించుకొంటున్న ప్రజలు
### డిక్స్‌విల్లేలో వెల్లడైన తొలి ఫలితం
### కమల, ట్రంప్‌కు చెరో మూడు ఓట్లు
### తుది ఫలితాలకు మరికొన్ని రోజులు పట్టే అవకాశం

**వాషింగ్టన్, నవంబరు 5:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మొదలైంది. అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పోటీపడుతున్నారు. మంగళవారం పోలింగ్ మొదలైన కొన్ని గంటలకే అక్కడి ఓ చిన్న కౌంటీలో కౌంటింగ్ కూడా పూర్తయింది. అమెరికా వ్యాప్తంగా అధ్యక్ష ఎన్నికలు అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం ప్రారంభం కానుండగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ సమయాలు వేర్వేరుగా ఉన్నాయి. అమెరికాలో వివిధ కాలమానాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో ఉదయం ఆరు గంటలకు, మరికొన్ని రాష్ట్రాల్లో ఏడు, ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలవుతుంది. న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్రంలో ఉదయం ఆరు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా డిక్స్ విల్లే నాచ్ ప్రాంతంలో మాత్రం అతి తక్కువ ఓట్లు ఉండటంతో నవంబర్ 5వ తేదీలోకి అడుగుపెట్టిన కొన్ని గంటలకే పోలింగ్ నిర్వహించి కౌంటింగ్ కూడా పూర్తి చేశారు. మొత్తం 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్న అమెరికాలో పోలింగ్ రేపు ఉదయం 1:30 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపడతారు. తుది ఫలితాలు వచ్చేందుకు కొన్ని రోజుల >>2

# సాగుకు మరింత చేయూత

### సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలి
### ప్రకృతి సేద్యానికే ముందుముందు పెద్దపీట
### రబీ నుంచి రైతులకు పాతపద్ధతిలో పంట బీమా: సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతును నిలబెట్టి సాగును మరింత ప్రోత్సహించేందుకు అవసరమైనన్ని నూతన విధానాలను రాష్ట్రంలో వ్యవసాయశాఖ అమలు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. వ్యవసాయ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షను నిర్వహించారు.నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను వినియోగించి రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా సిఎం అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు ఐటి ఎలా అయితే గేం ఛేంజర్ అయ్యిందో రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయం కూడా గేం ఛేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రకృతి సేద్యంలో ఎపి పయనీర్‌గా నిలవాలని దీనికి టెక్నాలజీని జోడించడం ద్వారా అనూహ్య, అద్భుత ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. ప్రకృతి సేద్యం- అగ్రిడీప్ టెక్ విధానంతో దేశానికి ఎపి వ్యవసాయ రంగంలో దిక్సూచి అయ్యేలా చేయాలని అందుకు అవసరమైన ప్రణాళికలను అమలు చేయాలని సిఎం ఆదేశించారు. ఖర్చులు గణనీయంగా పెరిగి రైతులకు సాగు భారంగా మారిన పరిస్థితుల్లో టెక్నాలజీ ద్వారా ఆ ఖర్చులు తగ్గించాలని అన్నారు.

పంటల సాగులో డ్రోన్లకు కేంద్ర ప్రభుత్వం రూ.8 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కూడా కల్పిస్తుందని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సిఎం సూచించారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు డ్రోన్‌లపై శిక్షణ ఇచ్చి డ్రోన్ పైలెట్లుగా తీర్చిదిద్దితే ఇదొక కుటీర పరిశ్రమ అవుతుందన్నారు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రకృతి సేద్యాన్ని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని తెలిపిన అధికారులు ప్రకృతి సేద్యంతో సాగయ్యే పంటలు సాధారణ పంటల కంటే ఎక్కువగా వరదలు, విపత్తులను తట్టుకుంటున్నట్లు పరిశీలనలో తేలిందని అధికారులు వివరించారు. రెండు నెలల క్రితం వచ్చిన భారీ వర్షాలు, వరదల సమయంలో చేసిన స్టడీలో ఈ విషయాలు వెలుగు చూశామని తెలిపారు.

ఒకే ప్రాంతంలో పక్క పక్కనే ప్రకృతిసాగు, సాధారణ సాగు చేసిన ఒకే రకమైన పంటలు వరదలకు దెబ్బతిన్న శాతాన్ని పరిశీలించి తాము ఈ అంశంపై నివేదిక సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. వరదల కారణంగా కెమికల్ ఫార్మింగ్ జరిగే పంటలు 100 శాతం దెబ్బతింటే ఆ పక్కనే ఉన్న ప్రకృతి వ్యవసాయం కింద సాగయ్యే పంట 10 శాతం మాత్రమే దెబ్బతిన్నట్లు తాము గుర్తించామని అధికారులు తెలిపారు.

ఇది చాలా కీలకమైన అంశమని రైతులను ప్రకృతి సాగు వైపు తీసుకువెళ్లడానికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని సిఎం అన్నారు. ఇలాంటి సమాచారాన్ని ప్రజల వద్దకు చేర్చివారిని ప్రకృతి సేద్యం లాభాల గురించి తెలుసుకునేలా చేయాలని సిఎం చెప్పారు. అంతకముందు అధికారులు పంట ఉత్పత్తుల పెంపు సాగు విస్తీర్ణం పెంపు, భూసార పరీక్షలు వంటి అంశాల్లో తీసుకున్న చర్యలను సిఎంకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా భూసారపరీక్షలు చేసి రైతులకు అవసరమైన పోషకాలు అందించే పరిస్థితి రావాలని సిఎం అన్నారు. జులై నెలలో జరిగిన పంటనష్టానికి సంబంధించి రూ.37 కోట్లు రైతులకు పరిహారం కింద చెల్లించాల్సి ఉందని అధికారులు చెప్పగా ఆ నిధులు విడుదలకు సిఎం అంగీకారం తెలిపారు. సెప్టెంబరు నెలలో వచ్చిన వరద >>2

# పోలీసు శాఖ మరింత పటిష్టం

### రాష్ట్రంలో ఎక్కడ అఘాయిత్యాలు జరిగినా కఠినంగా అణచివేస్తాం
### నార్కోటిక్స్ కట్టడికోసం మంత్రులతో సబ్‌కమిటీ
### చట్టాలకు అనుగుణంగా పనిచేయాలి: రాష్ట్ర హోంమంత్రి అనిత, డిజిపి తిరుమలరావు



ప్రతిభకనబరిచిన డీఎస్పీలకు పతకాలు అందజేస్తున్న హోం మంత్రి అనిత

**అనంతపురం, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమల రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రొబేషనరీ డీఎస్పీల దిశానిర్దేశం చేశారు.

**శాంతిభద్రతలను పరిరక్షించండి: హోంమంత్రి అనిత**

రాష్ట్ర శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించి ఇందులో భాగస్వామ్యం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఇన్ని రోజులు కష్టపడి తమ కలలు, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి విధుల్లో చేరబోతున్న నూతన డీఎస్పీలందరికీ హృదయకపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసుల ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదన్నారు. ఇందులో 24 గంటల పాటు విధుల్లో ఉంటారన్నారు. బాధితుల పట్ల సానుభూతి, విధిపట్ల అంకితభావం కలిగి ఉండాలని అన్నారు. పోలీసు శాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖ నిర్వీర్యమయ్యిందన్నారు. ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైన మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రి ఆయా జిల్లాల ఎస్పీలతో >>2

## నేడు కేబినెట్ సమావేశం

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశం ఈ నెల6వ తేది బుధవారం జరుగుతుంది.ఉదయం 11గంటలకు ఈ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982బిల్లు ప్రతిపాదనపై కేబినెట్ కీలకంగా చర్చిస్తుంది. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ అక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గత ప్రభుత్వ హయంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఇందుకు సంబంధించి పలు ఫిర్యాదులను తాజా ప్రభుత్వానికి వచ్చాయి. ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80శాతం భూ అక్రమణలపైనే ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రస్తుత చట్టంతో భూ అక్రమణదారులపై చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులున్నాయని ప్రభుత్వ భావిస్తోంది.

దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది,కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిభిషన్ బిల్లు-2024 తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం సిద్ధమవుతుంది. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. నామినేటేడ్ పోస్టులో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించడం తదిరంశాలపై మంత్రి వర్గం చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.


మంగళవారం ఇంటర్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్

# మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటు

### ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 5,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ కళాశాల్లో విద్యా ప్రమాణాల పెంపునకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ఉండవల్లిలోని నివాసంలో ఇంటర్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కాలేజీల్లో స్టూడెంట్స్ లెర్నింగ్ ఆవుట్ కమ్స్ పై దృష్టి సారించాలన్నారు. ప్రవేటు కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఐఐటి, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పోటీలను దినపత్రికల్లో ప్రచురించేలా కసరత్తు చేయాలన్నారు.

ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకుఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల 15వేల వరకు అడ్మిషనుల పెరిగాయనే విషయాన్ని అధికారులు మంత్రికి >>2



## ప్రైవేటు ఆస్తుల స్వాధీనం హక్కు రాష్ట్రాలకు లేదు..

### సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు
### కొన్ని కేసుల్లో మినహాయింపు: సిజెఐ చంద్రచూడ్
### ప్రైవేటు ఆస్తి సమాజవనరు కాదన్న న్యాయస్థానం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8.1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించవచ్చా? అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేట్ ఆస్తి సమాజ వనరు కాదు. అన్ని ప్రైవేట్ ఆస్తులూ సమాజ వనరులే ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడింది. 1950ల్లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహారణ జరుగుతోంది. ప్రైవేట్ పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా >>2

## డిసెంబరులో లక్ష గృహప్రవేశాలు: సిఎం

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** డిసెంబరులో లక్ష గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. గృహ నిర్మాణ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 2029 నాటికి అర్హులైన అందరికీ ఇల్లు నిర్మించే లక్ష్యంతో పని చేయాలని సిఎం అన్నారు. రాష్ట్రంలో పిఎంఎవై 2.0 పథకం ప్రారంభించేందుకు కేంద్రంతో ఎంఓయూ కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక పిఎంఎవై అర్బన్ కింద 58,578 ఇళ్లు పిఎంఎవై గ్రామీణం కింద 17,197 ఇళ్లు నిర్మించినట్లు అధికారులు సిఎంకు వివరించారు.

లక్ష ఇళ్లు డిసెంబరు నాటికి పూర్తవుతాయని లబ్దిదారులకు ఇంటి తాళాలు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులకు సిఎంకు వివరించారు. 2026 నాటికి మరో 7.60 లక్షల ఇళ్లనిర్మాణం పూర్తిచేయాలని సిఎం ఆదేశించారు. డ్రోన్ల ద్వారా ఇళ్ల నిర్మాణ నాణ్యత >>2

# అసెంబ్లీ సమావేశాలు 11 నుంచి

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర 16వ శాసనసభ రెండో సమావేశాలు, శాసనమండలి 46వ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నట్టు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వాటి వివరాలను అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ వెల్లడించారు. రెండు సభలు కూడా ఆ రోజున ఉదయం 10 గంటలకు సమావేశమవుతాయని పేర్కొన్నారు.



# సంస్కరణలు ఇంకా ఎప్పుడు?

భక్తులకు త్వరిత దర్శనం సాకారమవుతుందా?
తాగునీటి సమస్యకు ఏదీ పరిష్కారం?
విఐపి బ్రేక్ దర్శనాలు కుదిస్తారా! కొనసాగిస్తారా?
నేడు కొలువుదీరనున్న టిటిడి కొత్త బోర్డు

**పి.పద్మనాభమ్/తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలన వ్యవహారాలు పర్యవేక్షణతో బాటు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కొలువుదీరుతున్న 54వ ధర్మకర్తలమండలి ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ సవాళ్లను బుధవారం తిరుమలలో ప్రమాణస్వీకారం చేయనున్న ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడుతో బాటు కొందరు పాత,కొత్త సభ్యులు ఎలా ఎదుర్కోనున్నారనేది భక్తుల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా రోజువారీగా లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నా....85వేలమందికి మహాలఘులోనే శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. సామాన్యభక్తులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఎంతో దూరం నుండి కొండకు వస్తున్నా సంతృప్తికరంగా వారికి స్వామివారి దర్శనం వీలైనంత తక్కువ సమయంలో చేయించాలనేది కొలువుదీరుతున్న బోర్డు ఆకాంక్ష.మరీ ఈ నూతన విధానం అమలుకావడానికి ఆటంకాలను అధిగమించేలా బోర్డు కార్యాచరణ రూపొందించుకోవాలి. ఇందుకు రోజువారీగా జారీ అవుతున్న విఐపి బ్రేక్ దర్శనాలను కుదించడంగానీ, లేకుంటే ఈ దర్శనాలను ఆన్‌లైన్ చేయడంగానీ చేస్తే సామాన్యభక్తులకు కొంత ఊరటకలిగించినట్లవుతుందనేది పలువురు అభిప్రాయం.

ఇప్పటికే తిరుమలలో ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో అనధికారికంగా చలామణి అవుతున్న వారి ఆగడాలకు చరమగీతం పెడతారా?లేక అనధికార పిఆర్‌ఒలను కొనసాగిస్తారా అనేది కూడా ఇప్పుడు బోర్డు ముందు పెద్ద సవాల్. ప్రతి హిందు భక్తుడు ఒక్కసారైనా లేక వీలైతే మరొకసారి ఆపదమొక్కుల వాడు...అనాధరక్షకుడు,ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని తనివితీరా వీక్షించాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు. అయితే ఇదీ ఇప్పటి పరిస్థితుల్లో సామాన్యభక్తులకు సాధ్యం కాదనేది వినిపించే ఆవేదన. సాధారణ రోజుల్లోనేగాక వారాంతం, ప్రత్యేక పర్వది >>2


మంగళవారం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని హౌస్ అరెస్టు చేస్తున్న పోలీసులు

## మాజీమంత్రి కాకాని హౌస్ అరెస్టు

**నెల్లూరు రూరల్ (నెల్లూరు), నవంబరు 5, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రైతులతో కలిసి కనుపూరు కాలువ పనులను పరిశీలించేందుకు వెళుతున్న కాకాని గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కాకాని గోవర్ధన్ రెడ్డికి వాగ్వాదం నెలకొంది. పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు ఆయన అభిమానులు ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. ఆయన నివాసం వద్ద కాసేపు ఉద్రికత నెలకొంది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం వెళుతున్న తనని అడ్డుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని పోలీసులు ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా అవినీతిని అడ్డుకునేందుకు వెళుతున్న నన్ను ఆపడం సరైన పద్ధతి కాదని పోలీసులకు తెలిపారు.

మంగళవారం ఆయన డైకస్ రోడ్డులోని ఆయన నివాసంలో కాకాని గోవర్ధన్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి శాసన సభ్యులు చంద్రమోహన్ రెడ్డి అవినీతిని బట్ట బయలు చేస్తాననితెలిసే పోలీసులు నన్ను అడ్డుకున్నారని అన్నారు. గతంలో సర్వే >>2



మంగళవారం న్యూఢిల్లీలో బౌద్ధ శిఖరాగ్ర సమావేశానికి హాజరైన రాష్ట్రపతి ముర్ము

# ఇంటర్ కళాశాల ఏర్పాటు

>>వివరించారు. వచ్చే ఏడాది 2లక్షల వరకు అడ్మిషన్లు పెరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. జూనియర్ కాలేజీల్లో పనివేళలు పెంచడంతోపాటు విద్యార్థుల హాజరుపై సమీక్ష, ప్రొగ్రెస్ కార్డులను అందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామ రాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**'పకడ్బందీగా మెగా డీఎస్సీకి ఏర్పాట్లు చేయండి'**

రాష్ట్రంలో టెట్ 2024విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో మెగా డిఎస్సీని పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడు య్కేషన్‌పై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మెగా డిఎస్సీ నిర్వహణ విధివిధానాలపై సమావేశంలో చర్చించి సాధ్యమైనంత ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఈనెల 11వ తేదిన నిర్వహించే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఇందులో భాగంగా అటెండెన్ మెరుగు దలు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఏడాదికల్లా మండలానికో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పాస్‌పర్సంటేజి మెరుగుదలపై దృష్టి సారించాలన్నారు. అందుకు అవసరమైతే వెనుక బడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర పాఠశాల విద్యకార్యదర్శి కోన శశిధర్ ,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్వాధీనం హక్కు రాష్ట్రాలకు లేదు..

>> ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి అని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది.

నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగా లేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు అని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీక రించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# ఇంకా ఎప్పుడు?

>>నాల్లో తిరుమలేశుని దర్శనం కోసం అశేషసంఖ్యలో భక్తులు వస్తుంటారు. 50వేలమంది భక్తులు దాటితే ఆలయం వెలుపల కిలోమీటర్ల క్యూలైన్లు వ్యాపిస్తాయి. గంటలతరబడి నిరీక్షిస్తూ వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లోనికి చేరేకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీన్ని మరింత తక్కువ సమయంలో సులభంగా ఆలయంలోనికి చేరుకునే విధానం అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఇక భక్తుల సంఖ్యకు తగ్గట్లు వసతి కల్పన గగనంగా మారింది. 40వేలమంది భక్తులకు తిరుమలలో వసతి సౌకర్యం ఉంది. ఆ సంఖ్యదాటితే సామాన్యభక్తులు పడిగాపులు తప్పడంలేదు.

**శాశ్వతతాగునీటి సమస్య పరిష్కారం చూడాలి:**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది భక్తులు వస్తున్నారు. ప్రతిరోజూ 32లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. తిరుమలలోని గోగర్భండ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార. పసుపుధార ప్రాజెక్టులు 13,495గ్యాలన్ల నీటి సామర్థ్యం కలిగివున్నాయి. శేషాచలంకొండల్లోని తిరుమల ప్రాధాన్యత దృష్ట్యా శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి "బాలాజీ రిజర్వాయర్" చేపట్టాల్సిన అవసరం ఉందని 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని టిటిడి పాలకమండలి చర్చించి సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తిరుపతి కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను నిర్మిస్తే తిరుమల తాగునీటి అవసరాలకు నీటి కొరత తలెత్తదనేది భావించారు. 2018లో కొంతవరకు పనులు మొదలయ్యాయి. 2019లో ప్రభుత్వం మారడంతో ఈ రిజర్వాయర్ పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయి. 2021,2022లోనూ ఈ రిజర్వాయర్ చేపట్టాల్సిన అవసరాన్ని టిటిడి పాలకమండలి గుర్తించింది. అయితే పనులు మాత్రం చేపట్టలేదు. ప్రస్తుతం 54వ టిటిడి బోర్డు తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవచూపాల్సివుందని భక్తులు కోరుతున్నారు. ఇక శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం చర్యలుతీసుకోవాలి. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారుచేయడంతో ఈ స్థలాలను కలిగివున్న యజమానులకు ఊరట కలిగించే విషయం పున: పరిశీలించాల్సి ఉంది. హిందూ ధార్మికతను ప్రపంచవ్యాప్తం చేయడానికి, టిటిడి నిర్వహిస్తున్న విద్య, వైద్యరంగాలపై కూడా నూతన బోర్డు సానుకూలంగా నిర్ణయాలు తీసుకుని మంచి చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. తిరుమల ఆలయ పవిత్రతను మరింత ఇనుమడింపజేయడానికి బిఆర్‌నాయుడు సారథ్యంలోని బోర్డు ఎలాంటి నిర్ణయాలు తీసుకోనుందనేది చూడాల్సిందే.

# 'పట్టం'ఎవరికో?

>> సమయం పట్టే అవకాశం ఉంది.

**డిక్స్‌విల్లే చాన్‌లో తొలిఫలితం..**

న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్రంలోని డిక్స్‌విల్లే నాచ్‌లో తొలి ఫలితం వచ్చేసింది. అక్కడ మొత్తం ఆరుగురు ఓటర్లు ఉండగా డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌కు మూడు, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మూడు ఓట్లు వచ్చాయి. 2020లో మాత్రం డెమోక్రటిక్ అభ్యర్థి జో బైడెన్ వైపు డిక్స్‌విల్లే నాచ్ ఓటర్లు మొగ్గుచూపారు. ఆ ఎన్నికల్లో ఆయనే విజయం సాధించడం విశేషం. డిక్స్‌విల్లే నాచ్ అమెరికా, కెనడా సరిహద్దులో ఉన్న ప్రదేశం. ఇక్కడ ప్రస్తుతం ఆరుగురు ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఎలక్షన్ డే మొదలైన తర్వాత వీరంతా స్థానిక పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ గీతాన్ని ఆలపించాక ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందరూ ఓటేసిన 15 నిమిషాల తర్వాత ఫలితాలు ప్రకటించారు. 1960 నుంచి అర్ధరాత్రి ఓటు హక్కు వినియోగించుకునే సంప్రదాయం ఇక్కడ కొనసాగుతోంది. దీంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో దేశంలోనే తొలి ఫలితం ఇచ్చే ప్రదేశంగా డిక్స్‌విల్లే నాచ్ పేరుగాంచింది. దేశవ్యాప్తంగా నవంబర్ 5న పోలింగ్ మొదలవగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ సమయాలు వేర్వేరుగా ఉన్నాయి. ఉదయం ఆరు గంటలకు కనెక్టికట్, ఇండియానా, కెంటకీ, మైన్, న్యూహ్యాంప్‌షైర్, న్యూజెర్సీ, న్యూయార్క్, వర్జీనియా మొదలవగా, ఆరున్నర గంటలకు ఒహాయో, నార్త్‌కరోలినా, వెస్ట్ వర్జీనియా, వెర్మొంట్‌లలో, ఏడుగంటలకు అలబామా, డెలవేర్, వాషింగ్టన్ డీసీ, ఫ్లోరిడా, జార్జియా, ఇల్లినోయీ, కాన్సస్, మేరీల్యాండ్, మసాచుసెట్స్, మిషిగన్, మిస్సోరి, పెన్సిల్వేనియా, రోడ్ ఐల్యాండ్, సౌతకరోలినా, టెన్నెసీ, 8 గంటలకు ఆరిజోనా, అయోవా, లూసియానా, మిన్నెసోటా, సౌత్ డకోటా, నార్త్ డకోటా, ఒక్లహోమా, టెక్సాస్, విస్కాన్సిన్‌లలో పోలింగ్ కొనసాగింది. ఒక్కో రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు వేర్వేరుగా ఉంటాయి.

# లక్ష గృహప్రవేశాలు

>> మెజర్మెంట్స్ తీసుకునేందుకు గృహ నిర్మాణ శాఖ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిందని అధికారులు వివరించారు. ఇదే సాంకేతికతను పెద్ద లేఅవుట్లలో కూడా వినియోగించాలని సిఎం ఆదేశించారు. ఆయా శాఖల సమన్వయంతో అన్ని లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. 597 మందిని డిప్యుటేషన్ ద్వారా గృహ నిర్మాణ శాఖలోకి తీసుకునేందుకు సీఎం అంగీకారం తెలిపారు.



మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ

# సిఎంను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సిఎం చంద్రబాబును మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనతో పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం మంద కృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 32అంశాలపై చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణతో సహా వివిధ అంశాలపై గంటపాటు చర్చించామన్నారు. వాటిపై సిఎం చంద్రబాబు సానుకూలతను చూపించారన్నారు. ఎపిలో కూటమి గెలుపులో ఎమ్మార్పీఎస్ భాగస్వామ్యం ఉందని గుర్తించాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కలిసి నాలుగో స్తంభంగా తాము పనిచేసామన్నారు. మాదిగలకు అన్ని చోట్లా భాగస్వామ్యం కల్పించాలనేదే తమ లక్ష్యం అన్నారు. మంద కృష్ణతో పాటుగా పలువురు కీలక ఎమ్మార్పీఎస్ నేతలు చంద్రబాబును కలుసుకున్నారు.

# కాకాని హౌస్ అరెస్టు

>> పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు ఈ నాడు సోమిరెడ్డిని అడ్డుకోలేదని తెలిపారు. ఆరోజు నేను సోమిరెడ్డిని అడ్డుకొని ఉంటే అల్లిపురం నుండి బయటకు వచ్చే పరిస్థితి కాదని తెలిపారు.

సర్వేపల్లి ఎమ్మెల్యేగా సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నవంబరు 11వ తేదీ వరకు టెండర్లు గడువు ఉన్న నామమాత్రంగానే ముందుగా పనులు ప్రారంభించి ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు స్కెచ్ వేశారని అన్నారు. పోలీసులు సోమిరెడ్డి అవినీతికి భద్రత కల్పిస్తున్నారని ప్రశ్నించారు.

సోమిరెడ్డి దోపిడి ప్రజలకు తెలియజేయాలని బయలుదేరుతున్న తనను అడ్డుకోవడం కూటమి ప్రభుత్వ నైజం బయట పడిందని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లిలో ఎమ్మెల్యే అవినీతిపై పోరాటం కొనసాగుతుంది తప్ప పోలీసులు అడ్డుకున్న ఎవరు ఏమీ చేసినా అవినీతిని అరికట్టే వరకు వదిలిపెట్టె ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# మద్దెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్‌కు బెయిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు5:** మద్దెల చెరువు సూరి హత్య కేసులో నిందితుడు భాను కిరణ్‌కు బెయిల్ మంజూరైంది. సిఐడీ ఆమ్స్ యాక్ట్ కేసులో బెయిల్ లభించింది. అయినప్పటికీ జీవిత ఖైదు కేసులో భాను జైల్లోనే ఉండవన్నారు. సూరి హత్య కేసులో భాను కిరణ్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. భాను కిరణ్ ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో ఉన్నాడు. 12 సంవత్సరాలుగా భాను కిరణ్ జైల్లో ఉంటున్నాడు. జీవిత ఖైదు కేసులో భాను కిరణ్ సుప్రీంను ఆశ్రయించాడు. స్థానిక కోర్టులో తేల్చుకోమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జీవిత ఖైదు కేసు ఈనెల 11న విచారణకు రానుంది. 2011 జనవరి 4న భానుకిరణ్ చేతిలో మద్దెలచెరువు సూరి హత్యకు గురయ్యాడు. పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు, నగరంలోని సనత్‌నగర్ నవోదయ కాలనీలో భానుకిరణ్... సూరిని కాల్చి చంపేశాడు.

# మరింత చేయూత

>> లతో రైతుల పంటనష్టానికి గాను రూ.319 కోట్లు నెలరోజుల వ్యవధిలోనే చెల్లించినట్లు అధికారులు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటి సూచనల ప్రకారం ఈ రబీ నుంచి పాత పద్ధతిలో క్రాప్ ఇన్స్యూరెన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 06-11-2024, బుధవారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**కార్తీకమాసం, దక్షిణాయనం,**
**శరదృతువు, శుక్లపక్షం,**
పంచమి రా.12.41
మూల ఉ.10.59
వర్జ్యం : ఉ.9.19-11.00, 2) రా.8.54-10.33
దు.ఉ.11.37-12.23
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.5.00-5.40
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు ఏర్పడినా సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. శ్రమానంతరం కొన్ని పూర్తిచేస్తారు.

**వృషభం :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంతానం నాకు కొంతవరకు అనుకూలం.

**మిథునం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అప్రయత్నంగా పనులు పూర్తి.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. సేవాకార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కన్య :** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. చాకచక్యంగా కొన్ని మోసాల నుండి బయటపడతారు.

**తుల :** సంతానం నాకు సాంకేతిక విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కరించు కొంటారు. ఋణాలలో ఒత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**మకరం:** చేపట్టిన వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. ఉద్యోగులకు పదవులు, హోదాలు పొందుతారు.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 05/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 928101
2nd Prize Rs.7000/- 31716
3rd Prize Rs.3500/-
00201 02227 04136 13474 31526
36471 45748 47329 53580 63928
4th Prize Rs.200/-
1469 2027 2622 2666 3026
3292 7310 7545 9529 9805
5th Prize Rs.100/-
1560 1921 2010 2960 4499
5364 6652 6762 7338 7675
6th Prize Rs.50/-
0213 2105 3854 5696 7240 8666
0314 2114 3946 5753 7274 8667
0456 2200 4030 5795 7385 8672
0466 2282 4046 5817 7516 8674
0550 2751 4068 5877 7522 8806
0605 2872 4157 5899 7827 8911
0726 3119 4406 5954 7893 9036
0815 3287 4747 6357 7903 9092
0924 3384 4833 6415 7984 9097
1128 3433 4898 6477 8052 9262
1284 3497 4945 6569 8231 9572
1402 3513 5060 6601 8233 9714
1558 3562 5091 6683 8330 9718
1641 3727 5160 6803 8419 9857
1812 3739 5566 6830 8440 9914
1950 3740 5632 6956 8445
2055 3749 5636 7053 8549

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 329569
2nd Prize Rs.7000/- 75122
3rd Prize Rs.3500/-
10650 18543 21701 28151 29361
44257 55092 57303 65726 91709
4th Prize Rs.200/-
2114 2331 2569 2695 2959
3887 7615 8524 8721 9437
5th Prize Rs.100/-
0247 0356 0745 1112 4039
5645 6026 7310 8385 9421
6th Prize Rs.50/-
0140 1973 2916 5296 6622 8310
0349 2022 2947 5298 6700 8583
0505 2113 3178 5412 6874 8619
0619 2130 3200 5484 6930 8628
0786 2147 3262 5507 7028 8789
1024 2185 3276 5570 7138 8880
1042 2209 3320 5654 7161 9047
1095 2248 3391 6025 7175 9268
1319 2480 3892 6156 7382 9378
1373 2574 4313 6191 7523 9392
1404 2576 4367 6250 7565 9573
1411 2653 4424 6265 7570 9601
1662 2691 4510 6383 7975 9602
1665 2762 4721 6538 7985 9816
1714 2768 4725 6552 8087 9944
1741 2852 4964 6566 8247
1743 2891 5149 6575 8294

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 125309
2nd Prize Rs.7000/- 26220
3rd Prize Rs.3500/-
02320 32254 45156 59818 59834
65934 71228 73237 73645 93290
4th Prize Rs.200/-
0978 2418 3801 4252 4563
4636 4938 5363 6910 7348
5th Prize Rs.100/-
0105 0504 0599 1604 1715
3094 4647 7639 7903 8717
6th Prize Rs.50/-
0042 2318 4264 6046 7706 8921
0190 2407 4266 6104 7744 8987
0284 2460 4358 6311 7745 9164
0290 2461 4386 6358 7800 9189
0531 2492 4459 6419 7878 9283
0570 2831 4684 6558 8102 9291
0590 3056 4714 6641 8118 9480
0660 3091 4784 6690 8198 9500
0753 3449 4990 6704 8229 9639
0891 3459 5381 6737 8398 9657
1051 3572 5605 6790 8516 9672
1263 3741 5607 6872 8521 9705
1494 3768 5622 6976 8569 9729
1517 3790 5634 7006 8640 9870
1527 3874 5655 7015 8765 9960
1697 3887 5859 7169 8845
1711 4155 5910 7541 8908

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 329849
2nd Prize Rs.7000/- 99750
3rd Prize Rs.3500/-
03553 09645 12658 25815 29448
37745 43323 43590 78075 81394
4th Prize Rs.200/-
0258 0385 1961 2217 2366
4936 4965 8570 9317 9970
5th Prize Rs.100/-
1013 1274 6878 7050 8543
8742 8872 9250 9265 9339
6th Prize Rs.50/-
0167 1658 3770 5588 7248 8344
0280 1802 3781 5751 7382 8462
0442 1843 3958 5920 7396 8679
0518 1850 4237 6082 7437 8751
0525 2027 4469 6173 7438 8775
0588 2087 4582 6245 7508 8780
0593 2244 4640 6285 7544 8909
0946 2336 4658 6494 7615 9185
0965 2439 4669 6788 7628 9483
1000 2661 4673 6828 7685 9517
1009 2764 4740 6845 7794 9601
1020 2915 4928 6873 7815 9602
1023 2974 5001 6952 8088 9735
1078 3200 5036 6991 8090 9745
1089 3322 5119 7057 8202 9971
1231 3356 5159 7122 8229
1377 3631 5303 7247 8261

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 752291
2nd Prize Rs.7000/- 79691
3rd Prize Rs.3500/-
17096 29337 30782 42734 48875
48893 60859 61682 62687 75837
4th Prize Rs.200/-
1387 1832 1869 4138 6858
7087 7653 9412 9648 9824
5th Prize Rs.100/-
2147 3324 3912 4376 4960
5455 5841 7322 7607 8397
6th Prize Rs.50/-
0107 1809 3347 5232 6868 8790
0124 1856 3353 5453 6892 8907
0306 1891 3396 5742 6979 8923
0390 1925 3498 5766 7092 8953
0410 1991 3536 5811 7121 9020
0429 2028 3782 5874 7559 9075
0571 2077 3831 5899 7588 9234
0772 2268 3890 5967 7719 9249
0989 2323 3895 6006 7911 9555
1141 2348 4078 6165 8140 9586
1151 2422 4095 6287 8142 9601
1172 2550 4134 6306 8162 9867
1228 2686 4137 6441 8267 9915
1589 2714 4767 6546 8323 9945
1605 2888 4848 6692 8331 9999
1688 2996 4945 6731 8422
1724 3266 4947 6771 8567

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 448457
2nd Prize Rs.7000/- 35350
3rd Prize Rs.3500/-
00727 04143 07827 37234 49484
55134 60577 60840 71988 75169
4th Prize Rs.200/-
1401 1457 2072 4319 4818
5208 6433 7139 7783 9991
5th Prize Rs.100/-
1890 3277 5384 5810 6297
7089 8178 8732 8979 9634
6th Prize Rs.50/-
0197 1061 3186 4643 6391 8777
0233 1133 3211 4685 6495 8944
0309 1459 3453 4686 6716 9041
0314 1615 3513 4820 6987 9069
0569 1725 3556 4942 7031 9258
0593 1756 3585 5045 7339 9351
0719 1815 3737 5074 7492 9356
0778 2204 3755 5110 7700 9371
0793 2434 3940 5302 7716 9387
0800 2569 3993 5411 7754 9587
0802 2664 4016 5420 7907 9592
0879 2830 4271 5452 8094 9710
0880 2848 4356 5511 8449 9842
0919 2914 4566 5543 8629 9879
0943 2962 4571 5981 8674 9982
0979 3102 4580 6129 8717
0986 3170 4604 6273 8743



THE GOVERNMENT OF BODOLAND
Results of 05/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 184376
2nd Prize Rs.7000/- 51319
3rd Prize Rs.3500/-
13019 30600 44708 67003 70909
73647 75876 76034 85823 97373
4th Prize Rs.200/-
1266 4183 6265 6494 6755
6803 6910 7732 9239 9887
5th Prize Rs.100/-
0362 1599 2813 4063 5865
7117 8523 9002 9169 9944
6th Prize Rs.50/-
0022 2054 3237 4551 5494 7767
0199 2334 3277 4552 5522 8069
0241 2399 3598 4613 5609 8170
0326 2527 3608 4659 5723 8205
0595 2547 3644 4676 5777 8304
0709 2640 3695 4698 6094 8552
1013 2650 3835 4820 6399 8573
1254 2702 3889 4862 6456 8602
1278 2735 3914 4976 6546 8936
1322 2750 3928 5007 6602 8981
1552 2776 4060 5054 6727 9038
1555 2794 4186 5066 6807 9204
1667 2835 4234 5273 6810 9221
1746 2845 4300 5285 7219 9831
1882 3049 4307 5382 7254 9925
1939 3105 4430 5410 7709
2037 3156 4452 5429 7719

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 917161
2nd Prize Rs.7000/- 92750
3rd Prize Rs.3500/-
01226 01864 02191 09796 13384
27317 41684 47360 72741 98613
4th Prize Rs.200/-
1958 1964 1981 3246 3415
3529 4632 6268 7927 9350
5th Prize Rs.100/-
0299 2188 2629 4655 6122
7617 8037 8342 9117 9358
6th Prize Rs.50/-
0002 1440 3810 5644 7306 8844
0080 1490 3878 5728 7401 9070
0343 1574 3956 5760 7786 9089
0365 1694 3997 5770 7870 9101
0632 1702 4123 5858 7928 9206
0788 2046 4277 5886 7986 9267
0791 2359 4285 6062 7997 9308
0794 2686 4674 6168 8087 9311
0865 2868 4743 6264 8090 9423
0937 2951 4760 6403 8197 9572
0987 2960 4883 6448 8269 9635
1003 3275 5152 6569 8354 9819
1214 3304 5342 6622 8396 9833
1215 3355 5416 6646 8552 9929
1244 3453 5505 6680 8625 9942
1259 3665 5524 7071 8738
1346 3673 5558 7254 8832

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 571953
2nd Prize Rs.7000/- 14908
3rd Prize Rs.3500/-
02435 20809 28689 43283 62709
76239 85125 89077 93241 95563
4th Prize Rs.200/-
0127 0882 2841 3697 5760
6611 6839 8015 8718 9624
5th Prize Rs.100/-
0457 2360 2377 3004 3866
4972 5588 5849 7483 9407
6th Prize Rs.50/-
0003 2112 3351 6006 7176 8521
0024 2123 3539 6034 7307 8642
0173 2187 3745 6116 7342 8988
0386 2200 4238 6332 7350 9209
0885 2214 4366 6398 7397 9272
0987 2242 4405 6429 7485 9277
1152 2245 4616 6448 7573 9322
1244 2316 4712 6451 7672 9410
1303 2323 4865 6481 7725 9448
1411 2351 4957 6528 7744 9452
1649 2650 5211 6600 7938 9522
1687 2682 5530 6665 8032 9537
1782 2802 5622 6666 8074 9873
1797 2803 5658 6691 8125 9933
1849 3007 5736 7109 8166 9965
1863 3311 5989 7116 8172
1929 3321 6002 7159 8417

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 855655
2nd Prize Rs.7000/- 93006
3rd Prize Rs.3500/-
01551 04364 07534 32436 38579
60571 69622 71157 82910 92880
4th Prize Rs.200/-
2964 4698 5174 5359 6423
7473 7517 8065 8615 9872
5th Prize Rs.100/-
0604 0837 1882 3391 4717
5172 6430 7209 7544 9105
6th Prize Rs.50/-
0113 1751 3885 5106 6686 8781
0358 2095 3895 5134 6728 8887
0413 2097 3920 5214 6797 8916
0432 2211 3966 5303 7018 8928
0538 2410 4127 5443 7106 9017
0540 2896 4144 5526 7145 9062
0594 2949 4171 5559 7260 9079
0628 3207 4192 5916 7447 9369
0892 3336 4217 6116 7619 9376
1132 3337 4247 6174 8102 9405
1135 3389 4452 6187 8237 9561
1212 3503 4481 6300 8270 9656
1227 3543 4666 6435 8328 9904
1282 3549 4697 6436 8400 9923
1382 3566 4743 6512 8431 9957
1665 3755 4796 6603 8623
1698 3806 4904 6618 8714

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 258509
2nd Prize Rs.7000/- 72359
3rd Prize Rs.3500/-
15578 23705 31968 44552 53421
59483 69587 77492 82074 93649
4th Prize Rs.200/-
0439 0818 1310 1556 2472
3343 3475 4679 6238 9456
5th Prize Rs.100/-
1386 3102 4359 5487 6234
6475 6683 7122 8569 9768
6th Prize Rs.50/-
0042 2820 4435 6261 7366 8910
0139 2835 4588 6316 7635 9035
0166 2860 4845 6369 7667 9097
0340 2982 4890 6467 7743 9135
0875 3026 5108 6634 7788 9171
0927 3286 5169 6656 7833 9341
0946 3314 5263 6789 7926 9391
1378 3524 5273 6834 8007 9508
1398 3554 5370 6846 8023 9515
1626 3662 5444 6899 8041 9525
1868 3677 5600 6924 8097 9617
2057 3771 5625 6981 8171 9679
2087 3797 5686 7065 8183 9694
2251 4014 5834 7132 8531 9915
2400 4044 5937 7303 8645 9984
2794 4273 6077 7311 8766
2796 4300 6105 7334 8793

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 479999
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
17498 26490 31176 56909 63429
73045 84521 84666 91638 97779
4th Prize Rs.200/-
1345 2799 4158 4494 6933
7284 7507 8187 8907 8917
5th Prize Rs.100/-
3641 4064 4876 5564 5602
5690 5907 6949 7703 8839
6th Prize Rs.50/-
0153 1696 3576 4657 6603 8866
0218 1795 3676 4661 6996 8903
0269 2108 3751 4732 7094 8926
0451 2227 3756 4802 7166 9105
0556 2379 3766 4889 7298 9161
0621 2481 3850 4907 7303 9419
0845 2488 3911 5022 7330 9504
0857 2663 3939 5188 7596 9538
0877 2703 3978 5281 7695 9646
0892 2745 4008 5402 7742 9677
1230 2796 4072 5454 7745 9730
1310 3052 4188 5512 7827 9816
1388 3077 4287 5759 7858 9928
1477 3107 4377 5837 7995 9932
1541 3284 4398 6059 8242 9975
1551 3343 4482 6206 8345
1639 3492 4572 6425 8606


# మరింత పటిష్టం

>> మాట్లాడి ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. గంజాయి మత్తులో రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒదిగడుతున్నారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇటీవల విజయవాడలోమ వచ్చిన వరదల్లో కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు రంగంలోకి దిగి బాధిత ప్రజలకు సేవలుఅందించడం అభినందనీయమని అన్నారు.

**ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపు రానిది: డిజిపి తిరుమలరావు**

ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపురానిదని తిరుమల రావు తెలిపారు. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని సమాజంలో అడుగిడుతున్నారని అన్నారు. కానిస్టేబుల్ నుంచి సిఐల వరకు విధులు నిర్తంచాల్సి ఉందన్నారు. దశల వారీగా నిర్వర్తించే ప్రొబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు అవగతమవుతాయని అన్నారు. చట్టాల పట్ల సమగ్ర అవగాహన కలుగుతుందన్నారు నిష్పక్షపాతంగా నిర్భయంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. మానవ హక్కులనుకూడా కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడూ మరువకూడదని అన్నారు. సైబర్ ఫోరెన్సిక్ విషయంలో కొత్త టూల్స్ కొనుగోలు చేసే ప్లానింగ్‌లో ఉన్నామని అన్నారు. పెరుగుతున్న వైట్ కాలర్ క్రైం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నార్కోటిక్స్‌ల కట్టడి కోసం మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మానసికంగా వేదనకు గురిచేసే సోషల్ మీడియా క్రైం నియంత్రణకు తగు చర్యలు చేపట్టబోతున్నామని అన్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డిఎస్పీలకు హోంమంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, పోలీసు శాంతిభద్రతల ఐజిపి సి.హెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డాక్టరు షిమోషి, ఉమ్మడి జిల్లాల ఎస్పీలు జగదీస్, వి.రత్న, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువశ్రీనివాసులు, అస్మిత్‌రెడ్డి, శ్రావణి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, జడ్పీచైర్మన్ గిరిజమ్మ, నగర మేయరు వసీం, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకో పశువుల వసతి గృహం

## ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పశుసంరక్షణలో కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాకో పశువుల వసతి గృహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. పశుసంరక్షణ వాటి పోషణకు వీలుగా వీటిని ప్రారంభించనుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల్లో ఒక్కో వసతి గృహం ఏర్పాటుకు రూ.50 లక్షలు చొప్పున ఖర్చు చేయనుంది.

జిల్లాలోని ఏ మండలంలో వసతి గృహం ఏర్పాటు చేయాలో పరిశీలించి పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతిపాదించనున్నారు. రైతులు అత్యవసర సమయాల్లో గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు పశువులను వసతి గృహాలకు అప్పగిస్తే నిర్వాహకులు వాటి పోషణ బాధ్యత తీసుకుంటారు. ఇందుకోసం స్వల్పంగా రుసుము వసూలు చేస్తారు. అదేవిధంగా సరైన సంరక్షణ లేక వీధుల్లో తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే పశువులను నిర్వాహకులు వసతి గృహాలకు తీసుకెళ్లి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. వీటి ద్వారా వచ్చే పేడతో ఎరువులు వంటివి తయారు చేస్తారు. పశువులను విక్రయించేందుకు రైతులు దూర ప్రాంతాల్లోని సంతలకు వెళ్లే అవసరం లేకుండా వసతి గృహాల్లోనే క్రయ విక్రయాలకు అవకాశం కల్పించనున్నారు. దీనివల్ల వారికి రవాణా ఖర్చులు తగ్గడంతోపాటు మధ్యవర్తుల బెడద తప్పనుందని పశుసంవర్ధకశాఖాధికారులు తెలిపారు.

# పెరిగిన అర్చకుల కనీస వేతనాలు: మంత్రి ఆనం

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ విషయాన్ని మంగళవారం విడుదలచేసిన సమాచార పత్రంలో వెల్లడించారు. రూ.50వేలు ఆదాయం దాటిన ఆలయాల్లో సనిచేసే వారి వేతనాలు పెంచుతున్నట్లు తెలిపారు. అర్చకు లకు రూ.15 వేల కనీస వేతనం ఇవ్వాలని సిఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయంతో 3,203 మంది అర్చకులకు లబ్ది చేకూరుతుం దని మంత్రి వివరించారు. వేదపండితులు, వేద విద్యార్థులకు నిరుద్యోగ భృత్తి ద్వారా నెలకు రూ.3వేల ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు.

## రాష్ట్రంలో ప్రాంతాల వారీగా మధ్యాహ్న భోజనం మెనూ

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ప్రాంతాల వారీగా మెనూ అమలుచేస్తే బాగుంటుందని పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. ఆహారపు అలవాట్లను అనుసరించి మూడు ప్రాంతాలకు మూడు మెనూలను అమలు చేయొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంపై నిర్వహించిన ట్రైనింగ్ కేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన శశిధర్ మాట్లాడుతూ ఇప్పటివరకు అమలు చేస్తున్న మెనూలో పోషకాలు ఎంత వరకు ఉంటున్నాయి. కొన్నింటిని పిల్లలు ఎందుకు ఆసక్తిగా తినడం లేదనేది తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో జిల్లా నుంచి ఆరుగురు చొప్పున పాఠశాలల్లో వంట చేసేవారిని తీసుకొచ్చి, ప్రాంతాల వారీ వంటకాలతో మెనూ తయారు చేయించారు. వంట వారు తయారుచేసిన ఆహార పదార్థాలను కార్యదర్శి కోన శశిధర్ పరిశీలించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా లభించే కూరగాయలతో పోషకాహారం పెడితే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది. ప్రస్తుతం ఉన్న బడ్జెట్‌లోనే కొత్త మెనూను రూపొందించాలి అని పేర్కొన్నారు.

## కృష్ణా నదీ యాజమాన్య మండలిపై ఒకే ధర్మాసనానికి ఎపి, టిజి ప్రభుత్వాల రిట్ పిటిషన్లు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణానదీ యాజమాన్య మండలి పై ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు వేర్వేరుగా దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్లనూ ఒకే ధర్మాసనం ముందుకు లిస్ట్ చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ అభయ్ ఎస్.ఓక జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహలతో కూడిన ధర్మాసనం సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. కేఆర్‌ఎంబీ న్యాయపరిధిపై కేంద్ర ప్రభుత్వం జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్ సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసు విచరాణ నుంచి గత నెల 18న జస్టిస్ సంజయ్‌కుమార్ వైదొలిగిన నేపథ్యంలో ఆ కేసు సోమవారం జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ కె.వి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఎదుటకు విచారణకు వచ్చింది. అయితే ధర్మాసనం ఇందులోని వాదనలు వినకుండానే కేసు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. మరో వైపు కేఆర్‌ఎంబీ పరిధిని నిర్దేశిస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం శ్రీశైలం నాగార్జునసాగర్ నిర్వహణను దానికి అప్పగించేలా ఆదేశించాలంటూ ఏపీ ప్రభుత్వం జారీచేసిన మరో రిట్ పిటిషన్ సోమవారమే జస్టిస్ అభయ్ ఎస్.ఓక జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహల ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలుచేసిన కేసు ఈ కేసులోని అంశాలు ఓవర్‌ల్యాప్ అయ్యే అవకాశమున్నట్లు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీంతో ఈ రెండు కేసులనూ ఒకే ధర్మాసనం విచారణ చేపట్టేలా లిస్ట్ చేయాలని ఈ విషయాన్ని పరిపాలనాపరంగా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీని జస్టిస్ అభయ్ ఎస్.ఓక ఆదేశించారు.

తెలంగాణ కేసు గురువారం మధ్యాహ్నం జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వం లోని ధర్మాసనం ముందుకు విచారణకు రానున్న నేపథ్యంలో ఏపీ కేసు కూడా అదే ధర్మాసనం ఎదుటకు వచ్చే అవకాశముంటుందని న్యాయవాదులు పేర్కొన్నారు.

## ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసు సుప్రీం కోర్టును ఆశ్రయించిన విద్యాసాగర్

**విజయవాడ,నవంబరు5 ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జెత్వాని కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.తన అరెస్ట్‌ను సమర్ధిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత నెల 10న ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో విద్యాసాగర్ సవాల్ చేసారు.విద్యాసాగర్ పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ అరవింద కుమార్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే బెయిల్ అప్లికేషన్ దాఖలు చేసినట్లు సుప్రీం కోర్టుకు విద్యాసాగర్ తరపు న్యాయవాదులు చెప్పారు. బెయిల్ అప్లికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని విద్యాసాగర్ న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు. మూడు వారాల్లో బెయిల్ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు ధర్మాసనం మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రతివాదులకు సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# తిరుమల సమాచారం

## 9న తిరుమలేశునికి పుష్పయాగం

### ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకు 8వతేదీ శుక్రవారం అంకురార్పణ జరుగుతుంది.

సువాసనలు వెద జల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవర్లకు వేదమంత్రాలతో పుష్పార్చన చేస్తారు. ఏడుకొండలస్వామికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహిం చడం సంప్రదాయం. 9వతేదీ ఉదయం సంపం గిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్సవ మూర్తులకు విశేష



స్నపన తిరుమంజనం నిర్వ హిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలం కరించి పుష్పయాగం చేస్తారు. కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి.

## మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఐదేళ్ల క్రితం జరిగిన ఒక వ్యక్తి హత్య కేసులో తుని రూరల్ పోలీసులు రాజాపై కేసు నమోదు చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా ఎదురుదెబ్బతగిలింది. తుని నియోజకవర్గం తొండంగి మండల పాత్రికేయరంగంలో పనిచేస్తున్న కాతా సత్యనారాయణ 2019 అక్టోబరు 15 న రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ఎస్.అన్నవరంలోని ఇంటికి వెళ్లన్నారు. అక్కడి లక్ష్మీదేవి చెరువుగట్టుపై కొందరు దుండగలు



అడ్డగించి కత్తులతో నరికి చంపారు. హత్యకు దాడిశెట్టి రాజా సూత్రధారి అనేది మృతుని కుటుంబీకుల ఆరోపణగా ఉంది.వారి ఫిర్యాదుతో తుని రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. ఈ కేసులో దాడిశెట్టి సహా ఆరుగురిని నిందితులుగా చేర్చారు. రాజా మంత్రి అయ్యాక దర్యాప్తు ముందుకు సాగలేదు. 2023 లో ఛార్జిషీటులో ఆయన పేరు తప్పించారు. నింది తులను శిక్షించాలంటూ సత్యనారాయణ సోద రుడు, న్యాయవాది కాతా గోపాలకృష్ణ పోరా డారు. రాజాపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్‌హెచ్‌ఆర్‌సీతోపాటు హైకోర్టును ఆశ్రయించారు. తుని నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర వచ్చి నప్పుడు నారా లోకేశ్‌ను కలిసి న్యాయం చేయా లని విన్నవించారు. కూటమి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని లోకేశ్ అప్పట్లో భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో దాడిశెట్టి రాజాపై పోలీసులు కేసు నమోదు చేశారు.



## నేడు కొలువుదీరుతున్న టిటిడి బోర్డు

**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం 54వ నూతన ధర్మకర్తలమండలి బుధవారం ఉదయం కొలువు దీరుతోంది. 29మంది సభ్యులున్న ఈ బోర్డులో బుధవారం ఛైర్మన్ బిఆర్ నాయుడుతోబాటు 15మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరంతా ఇప్పటికే కుటుంబసభ్యులతో మంగళవారం రాత్రికి తిరుమలకు చేరుకోవడంతో పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంతం పూర్తిగా నూతన బోర్డుసభ్యులతో సందడిగా మారింది. సాయంత్రం తిరుమలకు చేరుకున్న నూతన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు గాయత్రి అతిధిగృహం వద్ద డిప్యూటీ ఇఒ భాస్కర్, విజిఒ సురేంద్ర పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అభిమానులు గుమ్మడికాయ దీష్టి తీశారు. నేటి ఉదయం 7.30గంటలకు ఛైర్మన్‌గా ఆలయంలో బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా సంస్కరణలు చేయడానికి సుముఖత చూపుతున్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు




**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.మహిళలు వేకువ జామునే పుట్టలల్లో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం కార్తీక శుద్ధచతుర్ది కావడంతో భక్తి శ్రద్దలతో నాగుల చవితిని జరుపుకున్నారు.అనేక ప్రాంతాల్లోని శ్రీనాగాలయాల్లోను,శివాలయాల ప్రాంగణాల్లో ఉన్న పుట్టల వద్ద భక్తులు బారులు తీరి శ్రీస్వామి పాలను పోసారు.అనేక చోట్ల నాగదేవతాలయాల్లోను పూజలు చేసారు.శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లోను భక్తులు పూజలు చేసారుపలువురు భక్తులు పిల్లలకు పుట్టల వద్ద చేవులు కుట్టించారు. కృష్ణా జిల్లా మోపిదేవి గ్రామంలోని ప్రసిద్ద శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి ఉత్సవాలు జరుగుతున్నాయి. తెల్లవారు జామున నుంచే ఇక్కడ పుట్టలో భక్తులు పాలుపోయడం ఆరంభమైంది. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, కాకినాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని శ్రీనాగరాజు పుట్టలో భక్తులు పాలుపోసారు. గుడ్లు, తదితరాలు నైవేద్యంగా సమర్పించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు,కాకినాడ, శ్రీకాకుళం,విశాఖ, విజయనగరం, నెల్లూరు,కడప,చిత్తూరు తదితర జిల్లాలో ప్రసిద్ద నాగాలయాల్లో చవితి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పుట్టల వద్ద భక్తులు బాణా సంచాను కాల్చారు. విజయవాడ నగరంలో ప్రత్యేకంగా కొన్ని ఆలయాల్లో నాగచతుర్ది వేడుకలు నిర్వహించారు.

## నాగులచవితి పర్వదినాన పెద్దశేషునిపై మలయప్ప

**తిరుమల,నవంబరు 5 ప్రభాతవార్తప్రతినిధి:** నాగుల చవితి పర్వదినాన మంగళవారం రాత్రి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామి వారిని విశేష ఆభరణాలంకృతుడ్ని చేసి మాఢ వీధుల్లో ఊరేగించారు. చల్లటిగాలులు వింజామ రలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ



అర్చకులు పాల్గొన్నారు.



భారత తొలి మంగళయాన్ ప్రయోగం

## మార్స్ మిషన్ ప్రయోగానికి 11 యేళ్లు పూర్తి

**శ్రీహరికోట (తడ), నవంబరు 5 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం) ప్రయోగించి 11 ఏళ్లు పూర్తయినట్లు ఇస్రో గుర్తు చేసింది. 2013లో శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి ఎక్స్ఎల్ సి25 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అప్పట్లో అతి తక్కువ ఖర్చుతో మార్స్‌ని ప్రయోగించిన దేశంగా ఇండియా ప్రశంసలు అందుకుంది. తొలి ఆసియా దేశంగాను, ప్రపంచంలోనే నాలుగవ దేశంగాను మార్స్‌ను ప్రయోగించిన సంస్థగా ఇస్రో నిలిచిపోయింది. ఈ సందర్భాన్ని రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు, అధికారులు కూడా గుర్తు చేసుకున్నారు.

## స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ ఏర్పాటు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈమే రకు ఉత్తర్వులు జారీ చేసింది.ఇక ఈ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీలో ఇండస్ట్రీస్ కమిషనర్ మెంబర్‌కన్వీనర్‌గా ఫైనాన్స్, రెవెన్యూ, ఇరిగేషన్ , ఇండస్ట్రీస్, ఇతర బాధ్యత గల డిపార్ట్మెంట్‌ల స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలను సభ్యులుగా నియమించారు. ఏపీలో పెట్టుబడులు ఇతరం శాలపై సీఎం చంద్రబాబు వరుస సమీక్షల్లో భాగంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం,గ్రీన్ ఎనర్జీ,పోర్టులు, పరిశ్రమలు, ఆటోమొబైల్, టూరిజం,ఐటి, ఎఐ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి పెట్టి సీఎం చంద్రబాబు క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక సంస్థలు,ఐటి సంస్థల ప్రతినిధులతో చర్చించారు.మంగళవారం సైతం ఆయన పలువురు పారిశ్రామిక వేత్తలతో ఆయన సంప్రదింపులు చరిపారు.రాష్ట్రంలో పెట్టుబ డులను ఆకర్షించే పనిలో పడిపోయింది .కేంద్రం సైతం పెట్టుబడుల పరంగా వివిధ సంస్థలు ఏపీకి వచ్చేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్య టనలో పలు దిగ్గజ సంస్థలు ఆయా సంస్థలు ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు ఏపీలో ఉన్న మౌలికసదుపాయాలపై వివరిం చారు. ఇప్పుడు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీని నియమించింది ప్రభుత్వం మరోవైపు సీఎం చంద్రబాబు వివిధ శాఖలపై పాలసీల రూపకల్పనపై వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పెట్టు బడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని ఒక నిర్దిష్ట ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయిలో నిలపాలన్న లక్ష్యంతో సీఎం అడుగులు వేస్తున్నారు.



## శ్రీవారిసేవలో సినీనటి అనన్య

**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు సినీనటి అనన్య తెలిపారు. మంగళవారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## దీపం-2కు భారీ స్పందన

### 1682646 బుకింగ్, నేటివరకు 646350 సిలిండర్లు డెలివరీ చేసిన ప్రభుత్వం

### ఇప్పటివరకు రూ.16.97కోట్ల సబ్సిడీ లబ్దిదారుల ఖాతాల్లో జమ

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దీపం-2 పథకం కింద మహిళల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి భారీ స్పందన లభిస్తోందని పౌరసరఫరాశాఖాధికారులు వెల్లడించారు.గత నెల్లో దీపావళి కానుకగా లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఇప్పటివరకు మొత్తం 1682646 సిలిండర్లు బుకింగ్ చేసుకోగా ఇప్పటి వరకు 646350 సిలిండర్లు డెలివరీ చేయడం జరిగింది. ఇప్పటివరకు సిలిండర్స్ బుక్ చేసుకున్న లబ్దిదారులకు రూ.38.07 కోట్ల సబ్సిడి అందించాల్సి ఉండగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.16.97 కోట్ల సబ్సిడీ లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. 4.11.2024 తేదీన ఒక్కరోజు దీపం-2 పథకం కింద రూ.64980 గ్యాస్ సిలిండర్లు బుక్ కాగా 17313 సిలిండర్లు డెలివరీ చేశారు. 3.11.2024 తేదీన ఒక్కరేజో 629037 సిలిండర్లు డెలివరీ చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల నిమిత్తం ఏర్పాటు చేసిన 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఇప్పటివరకు 3660 కాల్స్ రాగా వాటికి పరిష్కారం చూపడం జరిగింది.

## దేశంలోనే అత్యుత్తమ క్రీడావిధానాన్ని రూపొందించాం: మంత్రి రాంప్రసాద్

**సచివాలయం,నవంబరు 5,ప్రభాతవార్త :** దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించామని క్రీడా సంఘాల తోడ్పాటుతో ఇలాంటి మరిన్ని క్రీడా పోటీలు నిర్వహణ జరగడం పట్ల మంత్రి రాంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఇండోర్ స్టేడియాలు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని అమరావతిలో దేశంలోని అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న వడ్లమూడి మోహనకృష్ణ మెమోరియల్ ఏపి స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ అండర్-13 క్రీడా పోటీల్లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తెలిపారు. మోహనకృష్ణ చిత్రపటానికి మంత్రి నివాళులర్పించారు. నిర్వాహకులు మంత్రిని,




మంత్రి రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న బ్యాడ్మింటన్ నిర్వాహకులు

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌నాయుడుని ఘనంగా సన్మానించారు.క్రీడాకారులకు కూటమి ప్రభుత్వ హాయాంలో అన్నివిధాల తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయుడు,మంత్రి రాంప్రసాద్ బాడ్మింటన్ ఆడారు.



## టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై తక్షణం విచారణ చేపట్టాలి

### మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 5, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని మంత్రి నారాయణకు కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల వినతిపత్రం అందజేశారు. కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రి, కాకినాడ జిల్లాల ఇంచార్జ్ పొంగురు నారాయణకు తెలుగుదేశం పార్టీ నాయకులు గత పాలకులు చేసిన అరాచకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మల్లిపూడి వీరు తుమ్మల రమేష్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల రూపంలో కాకినాడ కార్పొరే షన్ నిధులను సుమారు 500 కోట్ల రూపాయలు దోచుకున్నాడని, సురేష్ నగర్ నందు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన భూమిపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నాడని, అదేవిధంగా దుమ్ము లపేట ప్రాంతం నందు ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిపై సుమారు 251 కోట్ల రూపాయల టి.డి.ఆర్ బాండ్లు మంజూరు చేయించి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ద్వారంపూడి దోచుకు న్నాడని అంతేకాకుండా ఇళ్ల స్థలాల భూసేకరణ మరియు ఫిల్లింగ్ పేరుతో ప్రభుత్వ సొమ్ములను కాజేశాడని, స్మార్ట్‌సిటీ నిధులు కార్పొరే షన్ నిధులను ఇష్టానుసారరీతిలో దుర్వినియోగం చేసి దోచుకున్నారని వీటన్నింటిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, దండుప్రోలు నాగబాబు, పంతాడి రాజు,మల్లాడి గంగాధరం, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అమరావతి లింక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్లిప్ బోగీల నిలిపివేత

### కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బోగీల పెంపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 5,ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వాస్కోడిగామా,హుబ్లీల మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు జత చేసే/ స్లిప్ బోగీలను బుధవారం నుంచి నిలిపివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి వాస్కోడిగామాకు వెళ్లే రైలు నంబర్ 17603/ 18047 అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు జతచేసే అదనపు/స్లిప్ బోగీలను బుధవారం నుంచి నిలిపివేస్తుండగా, వాస్కోడిగామా నుంచికాచిగూడకు వెళ్లే నంబర్ 18048/ 17604 నంబర్ లింక్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు లకు ఈ నెల8వ తేదీ నుంచి నిలిపి వేస్తున్నామన్నారు. అలాగే కాచిగూడ నుంచి హుబ్లీ వెళ్లే రైలు నంబర్ 17226/ 17604లింక్ ఎక్స్‌ప్రెస్‌కు జతచేసే అదనపు స్లిప్ బోగీలను ఈ నెల 9వ తేదీ నుంచి నిలిపి వేస్తున్నామన్నారు.

**కాచిగూడ-యలహంక ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బోగీల పెంపు:** ప్రయాణికుల అవసరాలను/ రద్దీని దృష్టిలో ఉంచుకుని కాచిగూడ- యలహంక- కాచిగూడల మధ్య తిరిగేనంబర్ 17603/04 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా బోగీలను పెంచామన్నారు. ఈ రైలు సర్వీసులకు ఇకపై 23బోగీలతో నడుపుతున్నట్లు తెలిపారు. కాచిగూడ నుంచి యలహంక వెళ్లే నంబర్ 17603ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 7వ తేదీ నుంచి,యలహంక నుంచి కాచిగూడ వెళ్లే నంబర్ 17604 ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 8వ తేదీ నుంచి బోగీలను పెంచుతున్నట్లు తెలిపారు.

## పాలసలో పోషక పదార్థాలపై పరిశోధనలకు పేటెంట్ పొందిన ప్రొఫెసర్



పేటెంట్ పత్రాన్ని చూపుతున్న ప్రొఫెసర్ పి.వి.కృష్ణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు 5,ప్రభాతవార్త:** వర్సిటీలో ప్రొపెసరగా పని చేస్తున్న పి.వి.కృష్ణ గోదావరిలో లభించే పొలస చేపల్లో ఉండే పోషక పదార్థాలపై చేసిన పరిశోధనలకు గాను పేటెంట్ హక్కులను పొందారు. ఈ మేరకు చెన్నైలోని భారత ప్రభుత్వ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేటెంట్ కార్యాయం నుంచి అధికారిక ఆమోద ముద్ర వేస్తూ ధృవ పత్రం అందిందు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు ప్రొఫెసర్ పివి కృష్ణకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా పేటెంట్ హక్కు గ్రహీత ప్రొఫెసర్ పి.వి.కృష్ణ మాట్లాడుతూ పులస చేపల్లో ప్రోటీన్లు,సాచ్యురేటెడ్, అన్‌సాచ్యురేటెడ్ ఆమ్లాల్లో అతి ముఖ్యమైన డోకోసహెక్సయినోయిక్ ఆమ్లాల మీద పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన గత 30ఏళ్ళుగా వర్సిటీలో పరిశోధనలు కొనసాగిస్తూ 130దేశ విదేశీ జర్నల్స్‌లో ప్రచురించారు. 120సెమినార్లు, వర్క్‌షాప్‌ల్లో పాల్గొన్నారు. ఈయన పర్యవేక్షణలో 33మంది విద్యార్థులకు పిహెచ్‌డిలు ప్రదానం చేయడం జరి గింది. వీటిలో ఎక్కువగా అక్వాకల్చర్, ఫిషరీ సైన్స్ మీద పరిశోధనలు న్నాయి. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వేంక టేశ్వర్లు, జియాలజీ విభాగా ధిపతి ఆచార్య పిజి రత్నాకర్, అధ్యాపకులు పివికృష్ణకు అభినం దనలు తెలిపారు.

వార్త

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

-రామకృష్ణ పరమహంస

# ప్రమాదాలను ఆపలేని చట్టాలు!

ఒకరు కాదు, ఇద్దరు కాదు పదులు, వందలే కాదు, వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్నిసమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా చట్టాల మీద చట్టాలు తెస్తున్నా ప్రమాదాలు పెరుగుతున్నాయే కానీ తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడనే భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు, వికలాంగమో, వీరస్వర్గమో అన్నట్లుగా దాపురిస్తున్నాయి. దేశవ్యాప్తంగా నిత్యం రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. నిన్న సోమవారం ఉత్తరాఖండ్‌లో జరిగిన ఒక బస్సు ప్రమాదంలో ఏకంగా ముప్పైఆరుమంది మరణించారు. గర్వాల్ నుండి కుమావుకు వెళ్తున్న బస్సు మార్చుల వద్ద పక్కనే ఉన్న రెండువందల అడుగుల లోతు లోయలో పడిపోయింది. సంఘటనా స్థలం లోనే ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో పదహారు మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ కన్ను మూశారు. మరో అరడజన్ మందికిపైగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రితోపాటు ప్రధాన ప్రధానమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణాలపై న్యాయ విచారణకు ఆదేశించినట్లు ఆ రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర,రోడ్డు రహదారుల మంత్రిత్వశాఖ మొన్న ఆ మధ్య విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవైఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే లక్షాఅరవైఎనిమిదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది క్షతగాత్రులయ్యారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే 2022లో ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతానికిపైగా పెరగగా మరణాలు తొమ్మిదిన్నర శాతం ఎగబాకాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే రోజూ దేశంలో పన్నెండువందలకు పైగా రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటే వాటిలో ప్రతిరోజూ నాలుగువందల అరవైరెండు మంది ప్రాణాలు వదులుతున్నారు. ముప్పైమూడు శాతం రహదారి ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్న విషయం ఆందోళన కలిగించే అంశం. వాస్తవంగా దేశవ్యాప్తంగా ఉన్న రోడ్లలో జాతీయ రహదారుల వాటా దాదాపు రెండు శాతంవరకే ఉంటే ముప్పైమూడు శాతం ప్రమాదాలు ఆ రోడ్లపైనే జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి వాటిని సవరించే ప్రక్రియ ప్రతి యేడాది చేస్తూనే ఉంటారు. జాతీయ రహదారులపై ఐదువేల ఎనిమిది వందలకుపైగా ఈ బ్లాక్‌స్పాట్లు ఉన్నట్లు గుర్తించి వాటిలో మూడువేల తొమ్మిదివందల డెబ్బైకిపైగా ఆ బ్లాక్‌స్పాట్లను సరిచేశామని కేంద్రం గత యేడాది డిసెంబరులో లోక్‌సభ లో ప్రకటించింది. జాతీయ రహదారుల మరమ్మతులు నిర్వహణతో పాటు ఈ బ్లాక్‌స్పాట్లను సరిదిద్దేందుకు 2018-2023 మధ్య దాదాపు పదిహేను వేల ఏడువందల కోట్లకుపైగా ఖర్చుచేసినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అన్నివేల కోట్లు రోడ్ల మరమ్మత్తుకు, బ్లాక్‌స్పాట్లకు ఖర్చుచేస్తే ప్రమాదాలు తగ్గాలి. కానీ 2018లో జాతీయ రహదారుల మీద ఒక లక్షానలభైనాలుగు వేల ప్రమాదాలు జరిగితే 2022నాటికి అవి లక్షాయాభైరెండు వేలకు పెరిగాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నవారిలో అరవైశాతంపైగా ముప్పైఐదు యేళ్లలోపు వయస్సున్న వారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిలో మూడోవంతు ద్విచక్రవాహనాలే. ప్రధానంగా హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించే వారే ఎక్కువ మంది ఉంటున్నారు. అలాగే ఆటో రిక్షాల కారణంగా కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం పైగా ప్రాణాలుకోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేను వేల మందికి పైగా మరణిస్తుండగా, అరవైవేల మందికి పైగా గాయపడుతున్నారు.గత దశాబ్దంలో తెలుగు రాష్ట్రాల్లో లక్ష మందికిపైగా మరణిస్తుండగా అంతకు నాలుగు రెట్లకు పైగా క్షతగాత్రులవుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. పెరుగుతున్న ఈ ప్రమాదాల్లో బలైపోతున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమోననిపిస్తున్నది. సమీక్షలకు, సమావేశాలకు కొరత లేదు. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదన చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలాఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగా కొన్ని ప్రోత్సాహకాలు కూడా ప్రకటించింది. వాస్తవంగా 2024 నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యంకాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది. అయినా అప్పటికీ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఈ ప్రమాదాల నివారణకు పటిష్టమైన నిర్దిష్టమైన విధానాలతో అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకుమనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



ఎమర్సన్

సజ్జనుడి జీవితం ఎలా ఉత్తమమవుతుందీ అంటే ప్రేమతో, దయాగుణంతో అతను చేసే చిన్న చిన్న పనుల వల్లనే.



గిబ్బర్

# ప్రజావాక్కు



### ఉచిత సిలిండర్‌తో కెవైసీ తిప్పలు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో దీపం 2.0కింద ఉచిత సిలిండర్ పథకానికి సిలిండర్ రాయితీ పొందాలంటే ఈ కేవైసీ అనే నిబంధన అన్నిసంస్థల డీలర్లు పెట్టడంతో పెద్దఎత్తున గ్యాస్ డీలర్ల వద్దకు వెళుతుండడంతో చాలా రద్దీ తలెత్తుతోంది. దీంతో వయసు పై బడిన వాళ్లు లైనులో నిలబడ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. గతంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఈ కేవైసీ తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. తర్వాత దాన్ని అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆవిధానం అమలయ్యేలా చూడాలి లేదా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అయినా ఈ కేవైసీ తీసుకునే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయాలి.

-దాసం వెంకటరెడ్డి,ఊరదాళ్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

### పదవుల్లో కురువృద్ధులు

ఒక వయసు వచ్చాకఎలాంటి పదవుల్లో కూడదని రాజకీయ పార్టీలకుచెందిన నాయకులు నియమం పెట్టుకోవాలి. దాన్ని తు.చ తప్పకుండాపాటించాలి.అంతేకానిప్రజలు తన నాయకత్వాన్ని బలపరుస్తున్నారు.ఆదరిస్తున్నారు. ఓట్లేసి గెలిపిస్తున్నారు. చరిష్మా కరిష్మా అంటూ ఎంత వయసు మారిన వారయినాసభల్లో ప్రసంగించడం, ప్రచారం చేయడం ఎన్నికల్లో పోటీ చేయడం, పదవులను పట్టుకుని వేలాడ్డం చేయకూడదు.యువత కోసం వృద్ధనేతలే అధికార పదవులను వదులుకోవాలి.హుందాగా రాజకీయాలనుంచి తప్పుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బోర్డులను ఏర్పాటు చేయాలి

కానరాని సహ చట్టం బోర్డులు సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి సుమారు ఇరవై ఏళ్లుఅయినా రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు సమాచార హక్కు చట్టంకి చెందిన బోర్డులు లేవు. కొన్ని కార్యాలయాల ముందు మాత్రమే వున్నాయి. ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి,అప్పిలేట్ అధికారి వారి హోదాతో వుండే బోర్డులు లేవు. తద్వారా సమాచార హక్కు చట్టం నీరు గారిపోతుంది.తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు సమాచారహక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### తిలా పాపం,తలా పిడికెడు!

వలంటీర్ల వలనే ఓడిపోయామని తాజాగా వైకాపా రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి అంటున్నారు.పార్టీ కార్యకర్తలు సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఒంటెద్దు పోకడల వలనే ఓడిపోయామని వాపోతున్నారు. కొంతమంది నేతలు ఈవిఎంలవలనే ఓటమి అంటున్నారు. నిజానికిపార్టీ ఓటమికి అందరూ బాధ్యులే! జగన్ మోహన్‌రెడ్డి పూర్తిగా తన సామాజిక వర్గానికే పెద్దపీటవేసి ఇతర సామాజికవర్గాల నేతలను డమ్మీలు చేశారు. అలాగే కులంకార్డుతో గెలుపొందిన నేతలు తమ తమ కులాలకు న్యాయం చేయకపోగా రేపనేది లేదన్నట్లు అడ్డంగా దోచుకున్నారు. వైకాపా పార్లమెంట్ సభ్యులు రాష్ట్రానికి కావల్సిన నిధులు,పరిశ్రమల వంటిసమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తిన పాపాన పోలేదు. మెడలు వంచి విభజన హామీలు అమలు అయ్యేలా కేంద్రం నుంచి సాధిస్తామని చెప్పి కేసుల నుంచి విముక్తి కోసం సాగిల పడ్డారు. అసలు ఓటమికి ఇదే బలమైన కారణం. కోడికత్తి,గులకరాయి డ్రామాలు వికటించి ఘోర పరాజయానికి మరో కారణం అయ్యాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### అందరూ విజేతలు కాలేరు

రాజకీయ నాయకులు ఎన్నికల్లో క్రీడాకారులు ఆటల్లో గెలుపొందాలని చాలా కష్టపడతారు. అయినా కష్టపడిన వారందరు గెలుపొందలేదు. పోటీపడిన ఇద్దరిలో ఒకరు గెలుస్తారు. మరొకరు ఓడతారు. గెలిచిన వారు పొంగిపోతారు. ఓడిన వారు కుంగిపోతారు. సహజంగా జరిగేది ఇదే. అయితే పోటీలో ఓడినా, చెదరని చిరునవ్వుతో ప్రశాంతంగా ఉండే వారిని స్థితప్రజ్ఞులు అంటారు. ఇలాంటి వారికి ఎన్ని ఓటములు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోరు. గెలుపుపై నమ్మకంతో ఉంటారు. ఇలాంటి వారు ఏరంగంలోనైనా అరుదుగా ఉంటారు.

-రాశి, హైదరాబాద్

### బస్సుల్లో వికలాంగులకు సీట్లు!

పల్లె నుండి పట్నం వరకు ఉన్న వికలాంగులైన ప్రయాణికులకు బస్సులలో వారికి కేటాయించిన సీట్లను వారికి తప్పకుండా వర్తింపజేయాలి.బస్సులలో వికలాంగులు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలోనే నిర్ణయించి అమలు చేస్తుంది. అదే విధంగా ప్రభుత్వం వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పవన్ వ్యాఖ్యలు శ్రుతి మించాయా!

**ఈ స్థితిలో రాజకీయ లక్ష్యాలు,కోణాల సంగతి ఎలా వున్నప్పటికీ ప్రజలు మాత్రం పవన్ ఆవేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి సమాధానం లభిస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఆ పార్టీ నాయకులు తెలుగుదేశం, జనసేన పార్టీలు పోటీపడి తమ పార్టీలలో చేర్చుకోవడంపై ఆయా పార్టీల కార్యకర్తలు ఆశ్చర్యపోతున్నారు. జగన్మోహన్‌రెడ్డి సమీప బంధువులను తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవాల్సినఆగత్యం ఏమిటని ఆ పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన నేతలు నేడు జనసేన పార్టీలో కీలకంగా మారుతుండడం కూటమి కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

నేను హోమ్ మంత్రినైతే రాష్ట్రంలో పరిస్థితులు ఈ విధంగా వుండేవి కావు, అవసరమైతే నేనే హోమ్ మంత్రినవుతాను'అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. సహచర మంత్రి పనితీరుపై మరో మంత్రి వ్యాఖ్యానం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇదే ప్రథమమని చెప్పవచ్చు. పవన్ మాట్లాడిన తీరు చూస్తుంటే తాను కూడా కూటమి ప్రభుత్వపాలనలో భాగస్వామ్యుడనే అంశాన్ని మరచిపోయినట్టుగా వుంది. ప్రతిపక్షనాయకుడు ప్రభుత్వాన్ని విమర్శించినట్టుగా విమర్శించడంలో ఆయన ఆవేశంలో విచక్షణ కోల్పోయి శ్రుతిమించి మాట్లాడారా? లేక తెరవెనుక లక్ష్యం వేరేగా వున్నదా? అనే అనుమానం కలుగుతోంది. నాణానికి బొమ్మ బొరుసు వున్నట్టుగానే పవన్ వ్యాఖ్యలను రెండు కోణాలలో చూడాల్సి వుంది. మొదటి కోణం విషయానికి వస్తే ఉప ముఖ్యమంత్రి పవన్ తన సహజ సిద్ధమైన ఆవేశంతో మాట్లాడారనిపిస్తోంది. సహజంగా హోమ్ మినిస్టరు పోలీసు విభాగానికి బాధ్యత వహిస్తున్నప్పటికీ లా అండ్ ఆర్డర్ నిర్ణయం మాత్రం ముఖ్యమంత్రి చేతిలో వుంటుంది. పవన్ కళ్యాణ్ మాట్లాడిన అంశాలలో అధిక భాగం లా అండ్ ఆర్డరుకు సంబంధించినవే. ఈ స్థితిలో ఆయన బహిరంగంగా హోమ్ మంత్రి శ్రీమతి అనిత పేరు ప్రస్తావించినప్పటికీ పరోక్షంగా ముఖ్యమంత్రిని లేదా ప్రభుత్వ పాలనాతీరును విమర్శించినట్లు అవుతుంది. అంతేకాకుండా ప్రత్యేక సందర్భాలలో ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకున్నప్పటికీ పాలనాపరమైన నిర్ణయాలన్నీ కేబినెట్ నిర్ణయం మేరకే అమలు జరుగుతాయి. రాజకీయపరంగా నమోదైన కొన్ని రకాల కేసులను ఉపసంహరించుకోవడం లేదా రద్దుచేయడం వంటి అంశాలు కేబినెట్ నిర్ణయం మేరకే జరుగుతాయి. అందువల్ల కేబినెట్ మంత్రిగా ప్రభుత్వ వైఫల్యాలకు ఆయన కూడా బాధ్యత వహించాల్సి వుంటుంది. ఈఅంశాలు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో వున్న పవన్ కళ్యాణ్‌కు తెలియవని అనుకోలేం. అందువల్ల తాను కేబినెట్లో అందరిలో ఒకని మాదిరిగా కాకుండా తన వ్యక్తిగత, తన పార్టీ జనసేన ప్రత్యేకతను చాటుకోవాలని భావిస్తున్నారా? బిజెపితోకూడిన రాజకీయ లక్ష్యం ఏమైనా వున్నదా? అనే అనుమానం కలుగుతోంది. "నేను హోమ్ మంత్రినైతే రాష్ట్రంలో పరిస్థితులు ఈ విధంగా వుండేవి కావు. అవసరమైతే నేనే హోమ్ మంత్రినవుతాను, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ మాదిరిగా వ్యవహరిస్తాను' అని అనడంలో బిజెపి ప్రభావం వుందనే భావన ప్రజలలో కలుగుతోంది. ఒకే దెబ్బకురెండు పిట్టలు అన్నట్టుగా ఒకేసారి వ్యక్తిగతంగా తన పార్టీ జనసేన ప్రతిష్టను, బిజెపినేత ఆదిత్యనాథ్ పేరు ప్రస్తావించడం ద్వారా అటు భారతీయ జనతాపార్టీ గొప్పతనాన్ని చాటి చెప్పినట్లయింది. ఇదేసమయంలో "దేశానికి తొలి హోమ్ మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి తొలి ప్రధాన మంత్రి అయినట్లయితే భారతదేశం మరోవిధంగా



వుండేది" అని బిజెపి, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్) అభిమానులు తరచూ వ్యాఖ్యానిస్తుంటారు. ఇదేతరహాలో "నేను హోమ్ మంత్రినైతే రాష్ట్రంలో పరిస్థితులు ఈ విధంగా వుండేవి. కావు" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడంలో వెనుక వున్నది ఎవరో అందరికీ అర్థం అవుతోంది. రెండో కోణం విషయానికి వస్తే ముఖ్యమంత్రిని చంపుతానని బెదిరించినవారిపై చర్యకు భయమెందుకు? పార్టీ కార్యాలయాలపై దాడులు చేసినవారిపై చర్యలు మీనమేషాలు లెక్కించడం ఎందుకు? అనే అభిప్రాయం పవన్ కళ్యాణ్‌లోనే కాదు సాధారణ ప్రజలలో ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడిన కూటమి పార్టీల కార్యకర్తలందరిలో వుంది. అటు తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు (మంత్రులు సైతం), ఇటు పవన్ కళ్యాణ్‌కు సామాజిక వర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు(మంత్రులు సైతం) చేసిన వ్యాఖ్యాలు, దుర్భాషలను కార్యకర్తలు మరచిపోలేకపోతున్నారు. వైరి పక్షాలకు చెందిన నాయకులు రాజకీయంగా విమర్శలు చేసుకోవడం సహజమే, కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు నాటి ప్రతిపక్ష నేతల భార్యలు, పిల్లల వ్యక్తిత్వహరణ చేస్తూ నీచంగా మాట్లాడారు. ఆనాడు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన అనేకమంది కార్యకర్తలకు కూడా క్షేత్రస్థాయిలో నరకాన్ని చూపించారు. ఈ కారణంగానే ప్రజలు కసితో ఎక్కడ ఎక్కడి నుంచో వచ్చి ఓటింగ్లో పాల్గొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడారు. ఈ స్థితిలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే తాము పడ్డ కష్టాలకు సమాధానం లభిస్తుందని కార్యకర్తలు భావించారు. కానీ ఆచరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవసరానికి మించి పెద్దరికాన్ని ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం ప్రజలలో వ్యక్తం అవుతోంది. ఇదే అంశాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో ప్రస్తావించారు. 'జగన్ అనుమతిస్తే చంద్రబాబును, లోకేష్‌ను గంటలో లేపేస్తా, పిల్లల పోలిక ప్రస్తావిస్తూ నేతల భార్యల వ్యక్తిత్వాన్ని హననం చేసిన నేతలపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు? పసిపిల్లలపై ఘోరాతి ఘోరంగా హత్యాచారాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకోవడంలో కులం ఏమిటి? అంటూ ప్రశ్నించడాన్ని సాధారణ కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. ఇప్పటి వరకు అరెస్టు అయిన వైసిపి నాయకులలో అత్యధికులు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారు. అధికార అహంతో పిల్లల పోలికలను ప్రస్తావిస్తూ నీచాతినీచంగా ఉన్న అగ్రకులాలకు చెందిన నేతలను పోలీసులు కనీసం తాకలేకపోతున్నారు. ఈ స్థితిలో రాజకీయ లక్ష్యాలు,కోణాల సంగతి ఎలా వున్నప్పటికీ ప్రజలు మాత్రం పవన్ ఆవేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి సమాధానం లభిస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఆ పార్టీ నాయకులు తెలుగుదేశం, జనసేన పార్టీలు పోటీపడి తమ పార్టీలలో చేర్చుకోవడంపై ఆయా పార్టీల కార్యకర్తలు ఆశ్చర్యపోతున్నారు. జగన్మోహన్‌రెడ్డి సమీప బంధువులను తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవాల్సినఆగత్యం ఏమిటని ఆ పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన నేతలు నేడు జనసేన పార్టీలో కీలకంగా మారుతుండడం కూటమి కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. •

# ప్రమాదంలో మానవ మనుగడ


పుల్లెంల గణేష్

జీవ పరిణామ పరివర్తన సిద్ధాంతం ఆధారంగా కొన్ని వేల లక్షల సంవత్సరాల క్రితం ప్రకృతిలో ఉన్న పంచభూతాలమధ్య జరిగిన సంఘర్షణలో భాగంగా భూగ్రహంపై ఎన్నో వేలలక్షల జాతుల జీవాలు పురుడు పోసుకున్నాయి. అయితే నేడు మానవుడు సాధించిన నాగరికత ప్రగతిలో భాగంగా ఒక భూగ్రహం మాత్రమే వివిధ జీవరాశులకు మనుగడ సాగించటానికి అనుకూలమైన ప్రాంతం కాగా, భూగ్రహంపై ఉన్న వేలాదిలక్షలాది జీవాల్లో బుద్ధిగల జీవి మానవ జాతి మాత్రమేనని జగమెరిగిన సత్యం. అయితే ఆనాటి ప్రాచీనకాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు అన్ని జీవరాశుల మనుగడలో భాగంగా మానవుడు కూడా మనుగడ సాగించటానికి పోరాటం చేస్తూనేఉన్నాడు. నాటి ప్రాచీన కాలంలో మానవుడు మేధస్సు మెరుగుపడక ఒకరిని ఒకరు చంపుకొని క్రూరమైన జీవరాశులతో పాటు తేడా లేకుండా జీవిస్తే, నేడు ఇంత ఆధునిక సమాజంలో ఉండి కూడా క్రూరమైన జంతువుల వలె మానవుడు ప్రవర్తిస్తూ జీవిస్తున్నాడని లోతుగా ఆలోచిస్తే నిరూపణ కాబడుతుంది. అన్ని జీవరాశుల వలె మానవుడు మనుగడలో ఉండగలుగుతున్నాడు. ఇక రోజురోజుకు మానవుడు సాధించిన ప్రగతి నాగరికతలో భాగంగా మెరుగైన జీవన విధానాన్ని సాగించటం కోసం మానవ సాంస్కృతిక విప్లవంలో భాగంగా మానవుడు వర్ణం, మతం, కులం, ప్రాంతీయ, భాషాపర తారతమ్యాలను పెంచి పోషించుకుంటున్నాడు. వీటిలో భాగంగానే మానవుడు మరింత గొప్పగా జీవించటానికి భయభ్రాంతులతో కూడిన మెరుగైన జీవన విధానం ఉండటం కోసం దైవత్వాన్ని సృష్టించుకుని తనకు తానుగా స్వీయ క్రమశిక్షణ విధానాన్ని పాటించుకొని మానవుడు చేసే తప్పొప్పుల్లో భాగంగా దైవత్వాన్ని సృష్టించుకున్నాడు. ప్రాచీన కాలంలో మానవ మనుగడని కాపాడటం కోసమే దైవత్వాన్ని సృష్టించుకున్న మానవుడు నేడు అదే దైవత్వం పేరుతో సాటి మానవుడి పైనే స్వేచ్ఛసమానత్వ సోదరభావ మానవత్వ విలువ లేకుండా తోటి మానవుడిని బుద్ధిలేని జీవి వలె క్రూరంగా చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడు. ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు మానవుడు తోటి మానవుడితో సంబంధాలు పెట్టుకొని వర్ణం జాతి మతం కులం భాష వివిధ భేదాలతో వివిధ దేశాలుగా ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను కాపాడుకోవటం కోసంఎంతో అత్యాధునికమైన రక్షణ ఆయుధాలను మానవుడు తయారుచేసుకున్నాడు. ప్రకృతి ధర్మంలో భాగంగా ఒక జీవి బ్రతకాలంటే మరొక జీవిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడక తప్పదు.అందులో భాగంగానే అవసరానికి మించి ఒక జీవిని చంపి మరొక జీవి జీవించాల్సిన పరిస్థితి సహజంగా ఉండినప్పటికీ, నేడు ఆ సహజ సూత్రాలను మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం తోటి మానవుడిని చంపే అనాగరికంలోకి నెట్టివేయబడ్డాడు. ఇదిఆనాటి నుండి నేటివరకు మానవుడు సాధించినఅత్యంత గొప్పదైన అభివృద్ధి అని చెప్పుకోవటం మానవ సమాజానికే సిగ్గుచేటు. ఆధునిక సమాజంలో జీవిస్తూ కూడా తెలియకుండానే ప్రాకృతిక వ్యవస్థను అమలుపరుస్తున్నాం. ప్రాకృతిక వ్యవస్థ అంటే ఎంతోమంది రాజనీతిజ్ఞుల అభిప్రాయం ప్రకారం రాజ్యం రాజకీయ జీవితం ఏర్పడకముందు మానవుడు కొనసాగించిన జీవన విధానమే "ప్రాకృతిక వ్యవస్థ" ఈ ప్రాకృతిక వ్యవస్థలో మనిషి మనిషికి మధ్య స్వేచ్ఛ సమానత్వ సోదరభావం వివిధ మానవత విలువలు లేవు. నేడు మానవుడు సాధించిన ప్రగతిలో భాగంగా మా దేశమే గొప్పగా అభివృద్ధి చెందాలని, మా దేశీయులు మాత్రమే అత్యంత ఉన్నత స్థానంలో ఉండాలని, మా మత దేవుడు మాత్రమే ప్రథమ స్థానంలో ఉండాలన్న నెపంతో వివిధ దేశాల మధ్య ప్రత్యక్షంగా పరోక్షంగా నేడు యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య పరోక్షంగా 'కోల్డ్‌వార్' జరుగుతూనే ఉన్నది. కారణాలు ఏమైనప్పటికీ మానవుడు సృష్టించుకున్న కులం మతం ప్రాంతం వర్ణం, భాష, దైవత్వం వివిధ తారతమ్యాల మూలంగా ఒకవిధంగా మానవ మనుగడనే ప్రమాదంలోకి నెట్టివేయబడిందని స్పష్టంగా నిరూపణ కాబడుతున్నది.మానవ మనుగడకే ముప్పుతెస్తున్న మారణహోమం చేస్తున్న దుర్భేద్యమైన ఆయుధాలు లేని మానవ సమాజాన్ని చూడగలమా అనే ప్రశ్నవేసుకుంటేసాధ్యమయ్యే పనేనా అని మరో ప్రశ్న రాక మానదు. మొదటి ప్రపంచ యుద్ధ తదనంతరం ఏర్పడిన నానాజాతి విఫలం అవ్వటం మూలంగానే రెండవ ప్రపంచ యుద్ధం జరిగి ఐక్యరాజ్య సమితి ఏర్పాటైంది. దాదాపుగా ఏడాది పైగా రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం, నేడు తాజాగా ముస్లిం క్రిస్టియన్ దేశాల మధ్య జరుగుతున్న బాంబుల యుద్ధం మూలంగా ఐక్యరాజ్య సమితి విఫలమై మూడవ ప్రపంచ యుద్ధమే జరిగితే నేడు ప్రపంచ దేశాలకు ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మూలంగా అణుబాంబులతో యుద్ధాలు జరిగితే ఈ భూమిపై ఒక్క మానవ మనుగడకే కాదు సమస్త జీవరాశులకే మానవుడు ముప్పు తెచ్చినవాడు అవుతాడు. ఒక మానవ సమాజంతప్ప మిగతా జీవరాశులన్నీకూడా వాటికి ఎలాంటి రక్షణ ఆయుధాలు లేకుండా ఆయా జీవరాసులు బతకటం కోసమే మరోజీవిపై ఆధారపడుతూ సజాతిగల జీవరాశులన్నీ కూడా బుద్ధిలేని జీవరాశులైనప్పటికీ ఐకమత్యంగా జీవించగలుగుతున్నాయి. కాని ఈ అనంత విశ్వంలో ఒక్క మానవ సమాజం మాత్రమే బుద్ధిగల జీవజాతి అయినప్పటికీ మానవులుగా తమకు తాము సృష్టించుకున్న మతం కులం వర్ణంప్రాంతం భాషదైవత్వం, మరెన్నో తారతమ్యాల మూలంగా మానవ సమాజమంతా సజాతీయంగా ఐకమత్యంగా జీవించలేకపోతున్నాం. మానవుడు అత్యాశను స్వార్థబుద్ధిని పక్కకు పెట్టి మానవ సమాజమంతా ఒక్కటేనని బ్రతకటానికిఇలాంటి తారతమ్యాలు అవసరంలేదు. •

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థికలాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వు కోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీవల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం వనరులను పరిరక్షించ దానికి తగిన విధానాలను అనుసరించలేకపోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది. ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం,తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈసమస్యను అరికట్టేందుకు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం. అడవుల నరికివేత, భారీ పరిశ్రమలు నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించిపోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి. పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు,వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లనునరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరవు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరవులు, అగ్ని



ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించకపోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయుకాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యంవల్ల నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రబలుతున్నాయి. శరీరంలో విషపదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్యసమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్ట దానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం సొంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం,అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవన శైలిని సవరించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలుచేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయుకాలుష్యం తగ్గించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం, మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి కృషిచేయాలి. పర్యా వరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించగలుగుతాం. •

# అతివాద శక్తులకు కెనడాలో ఆశ్రయం!

## ఆ దేశ తీరుపై విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ ధ్వజం



**కాన్‌బెర్రా, నవంబరు 5:** అతివాద శక్తులకు కెనడా రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. ఇటీవల అక్కడి హిందూ ఆలయంపై జరిగిన దాడిని ఉద్దేశిస్తూ ఈవ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడ జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనడాపై విరుచుకుపడ్డారు. 'ఆ దేశం గురించి మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా. మొదటి.. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతరులపై ఆరోపణలు చేసే పద్ధతిని పాటిస్తూ వస్తోంది. రెండోది.. మా విషయంలో భారత దౌత్యవేత్తలపై కెనడా నిఘా పెట్టింది. ఈ తరహా చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇక మూడోది.. ప్రస్తుతం మనమంతా చూస్తున్నది..! అందుకు ఈ విడియోనే (ఆలయంపై దాడి ఘటనకు సంబంధించిన దృశ్యాలు) సాక్ష్యం. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే.. అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనే విషయం అవగతం అవుతోంది' అని జైశంకర్ పేర్కొన్నారు.

విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ నెల 3న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. ఏడో తేదీన పర్యటన పూర్తికానుంది. ఈ క్రమంలోనే ఆయన కెనడాలో జరిగిన చర్యను ఖండించారు. కాగా.. కెనడాలో హిందూ ఆలయం లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ జెండాలతో సిక్కు వేర్పాటువాదులు వీరంగం సృష్టించారు. కర్రలతో హిందూ సభా మందిరం ప్రాంగణంలోని వ్యక్తులపై దాడికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఉద్దేశపూర్వకంగా చేసిన విధ్వంసక ఘటన అంటూ కెనడాపై భారత్ మండిపడింది.

**అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా..**

మరోవైపు.. అమెరికా అధ్యక్షఎన్నికలపై జైశంకర్ స్పందించారు. ఎవరు విజయం సాధించినా అగ్రరాజ్యంతో భారత్ సత్సంబంధాలు పెరుగుతూనే ఉంటాయన్నారు. 'అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలల ఆ దేశంతో భారత్ సత్సంబంధాలు కొనసాగించింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహబంధం పురోగతి సాధిస్తుందని ఆశిస్తున్నా' అని అన్నారు.



## కేంద్ర మంత్రి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదు!

**బెంగళూరు, నవంబరు 5:** కేంద్ర మంత్రి, జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎడిజిపి ఎం చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కుమారస్వామి, ఆయన కుమారుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. కుమారస్వామి నిందితుడుగా ఉన్న మైనింగ్ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి తాను నేతృత్వం వహిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. మైనింగ్ కేసులో విధులు నిర్వర్తించకుండా అడ్డుకునేందుకు తనను కుమారస్వామి, ఆయన కుమారుడు నిఖిల్ బెదిరించారని ఎడిజిపి చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎడిజిపి ఫిర్యాదు మేరకు సంజయ్ నగర్ పోలీసులు కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, 2006 నుంచి 2008 వరకు కుమారస్వామి కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన చట్టాన్ని ఉల్లంఘించి బళ్లారి జిల్లాలోని శ్రీసాయి వెంకటేశ్వర మినరల్స్‌కి 550 ఎకరాల మైనింగ్‌లీజుకు అక్రమంగా ఆమోదించారనే ఆరోపణలుఉన్నాయి. దీనిపైవిచారణ జరుగుతోంది.

# రాజకీయ విరమణపై త్వరలో నిర్ణయం

## ఎవరైనా ఎక్కడో ఒకచోట ఆగాల్సిందే: శరద్‌పవార్

**ముంబయి, నవంబరు 5:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రముఖ రాజకీయ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్‌పవార్ రాజకీయాల నుంచి వైదొలగడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఓ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాజ్యసభలో తమ పదవీకాలం ఇంకా ఏడాది కాలం మిగిలి ఉందని ఇది ముగిసిన అనంతరం మరో పదవిలో కొనసాగాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కాగా ఇప్పటికే శరద్ పవార్ పాల్గొంటున్న పలు సభల్లో ఆయన వ్యతిరేకులు ఇకనైనా రాజకీయాల నుంచి రిటైర్ కావాలని ప్లకార్డులు ప్రదర్శించడంపై మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడో ఒకచోట ఆగిపోవాల్సిందే కదా అంటూ వ్యాఖ్యానించారు. నవంబరు 20న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపి అభ్యర్థి యుగేంద్ర పవార్ తన పెదనాన్న అజిత్ పవార్‌తో తలపడనున్నారు. దీంతో శరద్‌పవార్ తన మనవడు యుగేంద్ర తరఫున ప్రచారం చేస్తున్నారు.



రాష్ట్రంలో అజిత్ పవార్ 25 ఏళ్లకు పైగా పనిచేశారని, ఆయన సేవలపై ఎలాంటి సందేహం లేదని అన్నారు.

అయితే ఇప్పుడు భవిష్యత్తు కోసం సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కొత్త నాయకుడు అవసరమని ఆయన అన్నారు. రాబోయే 30 ఏళ్లు పనిచేస్తే నాయకత్వాన్ని మనం తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయిదు దశాబ్దాలకు పైగా మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ రాజకీయ నాయకుడిగా సేవలందించిన శరద్‌పవార్ భారత రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. పార్లమెంటరీ రాజకీయాలనుంచి ఆయన తప్పుకుంటే ఆ ప్రభావం మహారాష్ట్ర రాజకీయాలపై కూడా ఉంటుంది. కాగా రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. 288మంది శాసనసభ్యులున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం బిజెపి, శివసేన, ఎన్సీపీలతోకూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపి, శివసేనలతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

## రూ.2వేల నోట్లపై ఆర్బీఐ తాజా ప్రకటన!

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశంలో రూ.2వేల నోట్లను 2023 మే 19న ఉపసంహరించినట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్బీఐ ప్రకటన చేసే నాటికి దేశంలో 3.56 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. ఆర్బీఐ ప్రకటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు సంస్థలు, ప్రముఖులు వారి వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంక్‌లలో డిపాజిట్ లేదా ఎక్ఛేంజ్ చేసుకున్నారు. అక్టోబర్ 7, 2023 వరకూ అన్ని బ్యాంకు బ్రాంచ్‌ల్లో రూ.2 వేల నోట్లను డిపాజిట్ లేదా ఎక్ఛేంజ్ చేసుకునే సదుపాయంకల్పించినఆర్బీఐ ఆతర్వాత ఆర్బీఐకి చెందిన 19 కార్యాలయాల్లో, ఆర్బీఐ ఇష్యూ ఆఫీసుల్లో, పోస్టాఫీసుల్లో సైతం రూ.2 వేల నోట్లను మార్చుకునే అవకాశం కల్పించింది. దేశంలో చలామణి అయిన రూ.2 వేల నోట్లలో దాదాపు 98.04 శాతం నోట్లు ప్రజల నుంచి తిరిగి బ్యాంకులకు వచ్చి చేరినట్లుగా తెలిపింది. కేవలం తాజాగా ప్రజల వద్ద మిగిలి ఉన్న రూ.2 వేల నోట్లపై ఆర్బీఐ ప్రకటన చేయడంతో వీటిపై ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది.

# క్షమాపణలు చెప్పాలి, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలి

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బదరింపులు!


**ముంబయి, నవంబరు 5:** మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే బాబా సిద్దిఖీ హత్య తర్వాత బాలీవుడ్ నటుడు సల్మాన్‌కాన్‌కు వరుసగా బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో నటుడిని బెదిరిస్తూ ముంబయి పోలీసులకు ఓ మెసేజ్ వచ్చింది. అందులో సల్మాన్‌కు దుండగులు రెండు ఆప్షన్స్ ఇచ్చినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ముంబయి పోలీస్ ట్రాఫిక్ కంట్రోల్‌రూమ్‌కు చెందిన వాట్సప్ నంబర్‌కు మెసేజ్ వచ్చింది. 'నేను లారెన్స్ బిష్ణోయ్ సోదరుడిని. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలంటే అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలి. అలా జరగనిపక్షంలో మేం అతడిని చంపేస్తాం. మా గ్యాంగ్ ఇంకా క్రియాశీలకంగానే ఉంది' అని ఆ మెసేజ్‌లో పేర్కొన్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. కాగా అక్టోబరు 30న కూడా సల్మాన్‌ఖాన్‌ను బెదిరిస్తూ మెసేజ్ వచ్చిన సంగతి తెలిసిందే. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే నటుడిని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసువర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అంతకు కొన్ని రోజుల ముందు కూడా ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలంటే ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. లేదంటే మాజీ ఎమ్మెల్యే సిద్దిఖీ కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని ఆగంతకులు మెసేజ్ పంపారు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి నటుడికి బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు



ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచిఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఈ క్రమంలోనే గత నెల సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ ఇటీవల దారుణ హత్యకు గురవడంతో ఈ గ్యాంగ్ పేరు మళ్లీ వార్తల్లో నిలిచింది.

# నామినేషన్లు ఉపసంహరించని అసమ్మతి నేతలపై శివసేన వేటు

**ముంబయి, నవంబరు 5:** మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన పార్టీ తమ అసమ్మతి నేతలపై వేటు వేసింది. నామినేషన్‌లను ఉపసంహరించుకోకపోవడం వల్లే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు దాఖలు చేసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. ఈ క్రమంలో పార్టీ నుంచి టికెట్ అందని నేతలు ఆయా నియోజకవర్గాల నుంచి స్వతంత్ర



అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో వాటిని ఉపసంహరించుకోవాలని పార్టీ ఆదేశించింది. అయినప్పటికీ నేతలు వాటిని వెనక్కి తీసుకోక పోవడంతో వారిపై చర్యలు తీసుకున్నట్లు పార్టీ కార్యాలయం పేర్కొంది. వీరిలో భివాండి తూర్పు ఎమ్మెల్యే రూపేష్, విశ్వనాందేకర్, చంద్రకాంత్ ఘుగుల్, సంజయ్ అవారి, ప్రసాద్ ఠాక్రేలు ఉన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబర్ 20న ఓటింగ్ జరగనుండగా, 23న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నికల వేళ డిజిపిలను తొలగిస్తున్న ఇసి

## దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో హఠాత్తుగా డిజిపిలకు స్థాన చలనం

## ఎస్ఎస్‌పి యాదవ్ మొదలుకుని రష్మీ శుక్లా వరకు అనేక మందిపై వేటు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రాలకు జరిగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసు శాఖకు బాస్‌గా వుండే డిజిపిలకు ఎన్నికల సంఘం ఝలక్ ఇవ్వడం కొనసాగుతూనే వుంది. గత ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తరువాత ఫలితాలు వెలువడుతున్న సమయంలో నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినందుకు అప్పటి డిజిపి అంజనీ కుమార్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిజిపి పై వేటు పడడం ఇటీవల కాలంలో దేశంలోనే అదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సమయంలో ఎన్నికల సంఘం రవి గుప్తాను కొత్త డిజిపిగా నియమించింది.

ఇదే సమయంలో నాటి హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ సహా పలువురు పౌర, పోలీసు అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిజి స్థాయి అధికారి అయిన ఆనంద్‌ను ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి దూరంగా వుంచడం దేశం లోనే ఇదే తొలిసారి. ఈ ఘటన కూడా సంచలనం రేపింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ సర్కారు కొలువు తీరాక ఆనంద్‌ను ఎసిబి డిజిపిగా నియమించారు. దీని తరువాత ఈ ఏడాది ఎపిలోజరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి ఎపి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం తప్పించి ఆయన స్థానంలో హరీష్ గుప్తాను నియమించడం సంచలనం రేపింది. ఇక ఉమ్మడి ఎపిహయాంలో 2009లో అప్పటి ఎపి డిజిపిగావున్న శ్యాంసుందర్ ప్రసాద్ యాదవ్(ఎస్ఎస్‌పియాదవ్)ను ఎన్నికల సంఘం ఉన్నపళంగా తప్పించి అరుణ్‌కుమార్ మొహంతి (ఎకె మొహంతి)ని డిజిపిగా నియమించింది. అయితే ఎన్నికల తరువాత తిరిగి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీఎస్ఎస్‌పి యాదవ్‌ను మళ్లీ డిజిపిగా నియమించి ఎకె మొహంతిని రోడ్ సేఫ్టీ విభాగానికి బదిలీ చేసింది. ఈ ఉదంతాలతో పాటు గత నెలలో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర డిజిపి అనురాగ్ గుప్తాను ఎన్నికల సంఘం తప్పించి అజయ్ కుమార్ సింగ్‌ను డిజిపిగా నియమించింది.

ఇక తాజాగా మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర డిజిపి రష్మీ శుక్లాను ఎన్నికల సంఘం తప్పించి నూతన డిజిపిని నియమించేందుకు సీనియర్ల జాతితాను ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని ఆదేశం చింది. ఇదే తరహాలో గతంలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌సహా పలు రాష్ట్రాలలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పోలీసు బాస్‌లకు స్థాన చలనం తప్పలేదు. వీరితో పాటు పలు రాష్ట్రాలలో జిల్లాల ఎస్‌పిలు సైతం బదిలీ అయ్యారు. ఈ ఏడాది ఎపిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలు జిల్లాల ఎస్‌పిలను, డిఐజిలను, ఐజిలను ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల ఫిర్యాదుల నేపథ్యంలో బదిలీ చేసింది. గత ఏడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న వెంకటేశ్వర్లు సహా మరో అదనపు డిసిపిని హఠాత్తుగా బదిలీచేసింది. ఇదే సమయంలో తనిఖీ సమయంలో పట్టుబడ్డ డబ్బులను ఇచ్చివేశారనే అభియోగంతో ఒక ఇన్స్పెక్టర్‌ను మరో ఎస్ఐను ఎన్నికలసంఘం సస్పెండ్ చేసింది. కేవలం పోలీసు అధికారులే కాకుండా ఐఎఎస్‌లతో పాటు ఆర్‌డిఓ, జాయింట్ కలెక్టర్ల క్యాడర్ అధికారులపైనా వేటు పడింది. ఇందులో కొందరు బదిలీ కాగా మరికొందరు సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు అనేక రాష్ట్రాలలో జరిగాయి. ఎన్నికల వేళ ఎన్నికల సంఘం సుప్రీంఅనేది మరోసారి రూఢీ అయ్యింది.



జార్ఖండ్‌లోని ఛాత్రా జిల్లాలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో సిఎం హేమంత్ సోరెన్

## ఇండియా కూటమి టపాసుల్లా పేలితే..

# మేం రాకెట్‌లా దూసుకెళ్తాం

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**రాంచీ, నవంబరు 5:** జార్ఖండ్‌లో అధికారంలో ఉన్న జెఎంఎం నేతృత్వంలోని సర్కారుపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమి టపాసులా పేలితే.. బిజెపి శక్తివంతమైన రాకెట్‌లా దూసుకెళ్తూ రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని అన్నారు. హతియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. సోరెన్ ప్రతిపాదకుడు మండల్ ముర్మ్ము బిజెపిలో చేరిన విషయమై మాట్లాడుతూ జెఎంఎం మునిగిపోతున్న నావ అని తెలుసు కాబట్టే అతడు తమ పార్టీలో చేరారని అన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ఎవరు సర్కారును ఏర్పాటు చేస్తారో స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీలను అణచివేస్తూ.. వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తోందని దుయ్యబట్టారు. చొరబాటుదారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని.. ఆదివాసీ జనాభా తగ్గిపో



తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

బిజెపికి అధికారం ఇస్తే జార్ఖండ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు. 2027 నాటికి అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 81 మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా.. ఈ నెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# ఢిల్లీలో అదుపుతప్పిన వాయు కాలుష్యం

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచన!



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతున్నది. రోజు రోజుకు కాలుష్యం పెరుగుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరి తీసుకోవడం ఇబ్బందికరంగా మారగా మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. దేశ రాజధాని నగరంలో మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి 400పైగానే నమోదైంది. ప్రస్తుతం నగరంలో సెకండ్ ఫేజ్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలులో ఉన్నది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఉదయం 8 గంటలకుఆనంద్ విహార్‌లో ఎక్యూఐ 457, అలీపూర్‌లో 389, వజీర్‌పూర్ 437, జహంగీర్‌పురి 440, రోహిణి 397, పంజాబీ భాగ్‌లో 403 ఎక్యూఐ రికార్డయింది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది.

వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియాగేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లలో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు.

ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పనిచేస్తున్నాయని కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు.

## యుపి మదర్సా చట్టం రాజ్యాంగబద్ధమే: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభించింది. యుపి మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఉత్తర ప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దుచేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10 వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16 వేల మదర్సాల కార్యకలాపాలు యధావిధిగా కొనసాగనున్నాయి.



జమ్ములో ఆర్టికల్ 370 రద్దుకు మద్దతుగా శివసేన కార్యకర్తలు మంగళవారం భారీ ప్రదర్శన దృశ్యం



నాగుల చవితి సందర్భంగా అభిషేకం నిర్వహిస్తున్న ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్


# రుద్రపాదాల వద్ద వేడుకగా నాగుల చవితి

**శ్రీకాళహస్తి,నవంబరు5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో మంగళవారం నాగుల చవితి పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయాధికారులు ఏర్పాట్లను భక్తుల మనోభావాలకు అనుగుణంగా చేస్తున్నారు. దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక కేదారగౌరీ వ్రతం సందర్బంగా సమీక్షలోనే నాగుల చవితి ఏర్పాట్లును సమీక్షించారు. మంగళవారం ఉదయం నుంచి సన్నిధివీధిలోని రుద్రపాదాల చెంత వెలసిన నాగశిలల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ నాగశిలలకు షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి, అంజనేయ శర్మ, పరిచాంకులు గోవింద్‌శర్మలు పూజలు నిర్వహించగా ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఎస్ఓ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు.

# నారద పుష్కరిణిలో లక్ష దీపార్చన

## విశేషంగా పాల్గొన్న మహిళలు

**శ్రీకాళహస్తి నవంబరు 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా ఊరంతా సందడి అన్నట్లు దేవస్థానం ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండ, సుబ్రమణ్యం స్వామి కొండ, భక్తకన్నప్ప కొండ, నాలుగుమాడావీధులు, అనుబంధ ఆలయాలను విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా జీవనది స్వర్ణముఖి ఒడ్డున ఇటు అటు ఏర్పాటు చేసిన అమ్మవారి దీపాల విగ్రహాలు ఇట్టే ఆకట్టుకుం టున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శ్రీకాళహస్తిలోని నారద పుష్కరిణిలో లక్ష దీపార్చనకు విశేష స్పందన వచ్చింది. కాగా లక్షార్చనకు ఎంఎల్‌ఏ దంపతులు పాల్గొని ఆఖండ దీపాలను వెలిగించారు. కార్తీకమాసం దక్షిణ కైలాసాన్ని ఓసారి సందర్శిస్తే బాగుంటుందని చూసిన వారు ప్రచారం చేసే రీతిలో తీర్చిదిద్దారు.



బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల శోభ

# హత్యాచారం జరిగినట్లు టెస్టుల్లోనూ నిర్ధారణ కాలేదు:ఎస్ఐ

**యర్రావారిపాలెం, నవంబరు 5 ప్రభాతవార్త :** బాలికపై హత్యాచారం జరగలేదని ఎస్ఐ డివై స్వామి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. బాలిక పాఠశాల నుండి ఇంటికి వస్తుంటే యువకులు అడ్డగించి ప్రేమించాలని గొడవకు దిగారని అన్నారు. ఈ క్రమంలో బాలికకు గాయాలయ్యాయని తెలిపారు. మహిళా పోలీసులు, బాలిక తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టామన్నారు. బాలిక విష యంలో మీడియా, రాజకీయ నాయకులు ఇలా లేనిపోని విషయాలను ప్రచారంచేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డకు అత్యాచారం జరగకపోయినా జరిగినట్లు ప్రచారం చేసి పరువును తీయవద్దని కోరారని అన్నారు. తల్లిదండ్రులు, పోలీసులు ఎవరూ చెప్పక ముందే అత్యాచారంజరిగిందని మీడియాలో అసత్య కథనాలురాడం మంచిపద్ధతి కాదని అన్నారు.

# సివిల్ సప్లయిస్ డిటి అరెస్ట్



**పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త :** పుత్తూరులో పౌర సరఫరాల శాఖ గోదాము నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించి విక్రయించినట్టు అభియోగం ఎదుర్కొంటున్న సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దారు సిహెచ్.విష్ణును మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి 14 రోజుల పాటు రిమాం డ్‌కు పంపారు. దీనిపై సిఐ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుమతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు. ఈ కేసులో తొలి ముద్దాయి ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డిఓ ఆఫీస్ డిప్యూటీ తహశీల్దారు అయిన సిహెచ్.విష్ణును ఈ నెల 4వ తేదీన ఆర్డిఎం గేట్ వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. విచారణలో 2022 డిసెంబరు నుంచి 2024 ఆగస్టు వరకూ పుత్తూరు మండలంలోని పౌరస రఫరాల శాఖ గోదాము డిటిగా వ్యవహరిస్తూ 5040 రేషన్ బియ్యం బస్తాలను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించి రూ. 29.70 లక్షలు సొమ్ము చేసుకు న్నట్టు అంగీకరించారని తెలిపారు.

ఈ మొత్తంలో 17 లక్షలు తన అప్పులు తీర్చినట్టు చెప్పారన్నారు. ఈ కేసుకు సంబంధించి మరి కొందరిని విచారించాల్సిన అవసరం వుందని తెలిపారు.

# వృద్ధురాలి దారుణ హత్య

## చెన్నైలో చిక్కిన నిందితులు

**నెల్లూరు క్రైం (నెల్లూరు), నవంబరు 5, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఓ వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. వృద్ధురాలిని అతికిరాతకంగా చంపి ఆమె మృతదేహాన్ని సూట్ కేస్‌లో కుక్కి అదృశ్యం చేసే క్రమంలో నిందితులు చెన్నైలో మంగళవారం పోలీసులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే నెల్లూరు కుక్కలగుంట ప్రాంతానికి చెందిన రమణమ్మ అనే వృద్ధురాలు సోమవారం ఉదయం కూరగాయల కోసమంటూ బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. సాయంత్రం వరకు వెదికిన కుటుంబ సభ్యులు జాడ తెలియకపోవడంతో సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే క్రమంలో మంగళవారం తెల్లవారు జామున చెన్నై సమీపంలోని మింజూరు రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న సుబ్రమణ్యం ఆయన కుమార్తె దివ్యలను రైల్వే పోలీసులు ప్రశ్నించగా ఈ దారుణం వెలుగుచూసింది. కుక్కలగుంట ప్రాం తానికే చెందిన సుబ్రమణ్యం వృద్ధురాలు రమ ణమ్మ నగలపై కన్నేశాడు. సోమవారం ఉదయం కూరగాయలు తీసుకుని ఇంటికి వెళ్తున్న రమ ణమ్మతో సుబ్రమణ్యం మాట కలిపి వారి ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో ఆమెను హత్య చేసి ఒంటిపై ఉన్న నగలను తీసుకున్నారు. శవాన్ని ట్రావెల్ బ్యాగులో కుక్కాడు. సోమవారం సాయంత్రం కుమార్తె దివ్యతో కలిసి ఆ సూట్ కేసుతో బయలుదేరాడు. స్థానికులకు ఊరెళ్తున్నట్లు నమ్మించాడు. నెల్లూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లి సూట్ కేస్ తో పాటూ చెన్నై రైలు ఎక్కారు. చెన్నై సమీపం లోని మింజూరు రైల్వే స్టేషన్‌లో జనాలు ఎక్కువ మంది లేకపోవడంతో అక్కడ రైలు దిగేశారు. మంగళవారం తెల్లవారు జామున సూట్ కేస్‌ను రైల్వే స్టేషన్‌లో వదిలి తిరిగి నెల్లూరుకు చేరుకో వాలని ప్రయత్నించారు. అదే క్రమంలో అక్కడే ఉన్న రైల్వే పోలీసులకు అనుమానం వచ్చి వారిని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెప్ప డంతో సూట్‌కేసును తెరిచి చూడాగా వృద్ధురాలి శవం కనిపించింది. తమ శైలిలో విచారణ చేయ డంతో అసలు నిజం పోలీసులకు చెప్పారు. విష యాన్ని చెన్నై పోలీసులు నెల్లూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంతపేట పోలీసులు చెన్నై చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే మహిళ మృతదేహాన్ని అక్కడే ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు.



రమణమ్మ(ఫైల్)

# ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో మార్పులు

## రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గం

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించను: డిజిపి ద్వారకా తిరుమలరావు

**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులు ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండే విధంగా పోలీసు వ్యవస్థలో ఇంకా మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రశ్న లేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని, అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహించిన ప్రొబిషన్ డిఎస్పీ పాసింగ్ పరేడ్ హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డిజిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణే తమ విధానం అని డిజిపి స్పష్టం చేశారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావప్రకటన స్వేచ్ఛ అంటూ నిందితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు.

తప్పు జరిగితే 30 యేళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపిఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యా యం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపి డిజిపి తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డిజిపి తెలిపారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.



మంగళవారం మీడియాతో మాట్లడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

# శవరాజకీయాలు చేస్తోన్న వైఎస్సార్సీ

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నదాంట్లో తప్పేముంది: హోంమంత్రి అనిత

**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలోవైఎస్‌ఆర్‌సిపి శవ రాజకీయాలు చేస్తోందని, ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంచేస్తూ కూటమి ప్రభుత్వాన్ని బదనాము చేసేందుకు యత్నిస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత ఆరోపించారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ వ్యాఖ్యలలో తప్పేముందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, పోలీస్ ఉన్నతిధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తుంటానన్నారు. పవన్‌కళ్యాణ్‌కు అన్ని విషయాలు తెలుసు కాబట్టి మాట్లాడారని ఆమె వివరణ ఇచ్చారు. డిప్యూటీ సీఎం మాట్లాడిన దానిపై కారణాలు వెతకాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఏ కేసు విషయంలో ఆగ్రహంగా ఉన్నారో నాకు తెలుసు అన్నారు. త్వరలో ఆయనతో మాట్లాడతానని, పిఠాపురం సభలో మాట్లాడిన దానిలో ఎలాంటి రాజకీయం లేదని నాకు తెలుసు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భద్రతకే 12 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే డబ్బును శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు కోసం ఖర్చు చేసి ఉండొచ్చు కదా అని ఆమె ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ప్రస్తుతం గ్లోబల్ ప్రచారానికి దిగుతున్నారన్నారు. తిరుపతిలో ప్రస్తుతం జరిగిన సంఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా పూర్తి కాక ముందే వైసీపీ నాయకులు హంగామా చేస్తున్నారని ఆమె విమర్శించారు. అక్కడ ఏదో జరిగిపోయిందని అప్పుడే పరామర్శలు, విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లల రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. శాంతిభద్రతకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.



# నలుగురు విజిలెన్స్ అధికారులు మాతృసంస్థకు

**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి స్వామివారిని దర్శించుకోవడం పై విజిలెన్స్ అధికారుల వైఫల్యం కనిపించింది. దీనిపై నలుగురు ఏవిఎస్ఓలను మాతృసంస్థకు బదిలీ చేస్తూ టిటిడి సివిఎస్ఓ శ్రీధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయ ఏవిఎస్ఓ మనోహర్, సాయిగిరిధర్, పద్మనాభన్, శివయ్యలను సాగనంపారు. వీరి స్థానాల్లో కొత్తవాళ్ళు రానున్నారు. సాధారణంగా రాజకీయ పార్టీల జెండాలు, చిహ్నాలు, స్టిక్కర్లతో ఉన్నవారిని ఆలయంలోనికి అస్సలు పంపరు. అలాంటిది వైసిపి నేత కావడంతో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అనుమతించారు.

# పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు

## లండన్ వేదికగా ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్

## తెలంగాణ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటక యవనికపై తెలంగాణ పర్యాటకం తనదైన ప్రత్యేకతను చాటుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. లండన్ వేదికగా ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌ఇన్క్రెడిబుల్ ఇండియా స్టాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురైస్వామి, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాలండన్ టీ ఎక్స్చేంజ్ ఛైర్మన్ తో భేటి అయిన మంత్రి తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు, హైద రాబాద్‌లో టీ ఎక్స్చేంజ్ ఔట్లెట్, లండన్ ఐ తరహాలో ఐకానిక్ జాయింట్ వీల్ ఏర్పాటుపై చర్చిం చారు. త్చెలంగాణ పర్యాటక శాఖ స్టాల్ ని ప్రారంభించిన మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణామోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా. వంశీ కృష్ణ, డా. రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సీయం రేవంత్ రెడ్డి పర్యాటక రంగపై ప్రత్యేక దృష్టి సారించడంతో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లుతున్నట్లు తెలిపారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ లో తెలంగాణ పర్యాటక రంగాన్ని సరికొత్తగా ప్రపంచానికి పరిచయం చేస్తామని తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం ఇన్క్రెడిబుల్ ఇండియా స్టాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ శ్రీధర్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. లండన్ లో మూడు రోజుల పాటు జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (జూగిలీ) లో ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాలు, భారత్ నుంచి 10 పైగా రాష్ట్రాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి

# సాంకేతిక కారణాలతో తెలంగాణ టెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

## 7వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని విద్యాశాఖ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** సాంకేతిక కారణాలతో టెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడింది. అభ్యర్థులు ఈ నెల 7నుంచి దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ తెలిపింది. ఎవరూ ఆందోళన చెందాల్సింది లేదని వివరించింది. కాగా మంగళవారం టెట్ నోటిఫికేషన్ 2025ను విడుదల చేసింది. గతేడాది మే నెలలో తొలిసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం మరోమారు నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

మొదట అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీ లోపు టెట్ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలిపారు. అయితే కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దరఖాస్తుల స్వీకరణ ఆలస్యం అవుతుండడంతో వాయిదా వేశారు. ఈ మేరకు టెట్ రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఈనెల 7 నుంచి స్వీకరిస్తారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్‌సైట్‌లో మరింత సమాచారం ఉంటుందని, ఏవైనా సందేహాలుంటే అందులో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సర్కార్ ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది. టెట్ పేపర్1కు డీఈడీ, పేపర్2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు.

స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుం డటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్ష రాయ నున్నారు. టెట్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు పెట్టగా జనవరిలో పదోసారి జరగనుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్ నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం.

## సెల్‌ఫోన్ చోరీ, మిస్సింగ్ కేసుల రికవరీలో

# తెలంగాణకు ద్వితీయ స్థానం

## సిఇఐఆర్ పోర్టల్‌తో 557 రోజుల వ్యవధిలో

## 50,788 ఫోన్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచార ణలో, బాధితులకు న్యాయం చేకూర్చ డంలో సిఐడి మరో ఘనతను అందుకుంది. ఈ విషయంలో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ ద్వితీయ స్థానంలో నిలిచింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇ క్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 557 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా సెల్‌ఫోన్లను చోరీచేసే ముఠాల నుంచి 50,788 ఫోన్లను జప్తు చేసుకుని బాధితులకు అందచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కే సులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను 2023 ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబం ధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను అదే నెలలో అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టే షన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ శిఖా గోయల్ వ్యవహ రిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు అం దగానే దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి రోజు 91 ఫోన్లు రికవరీ అవుతుండగా గత ఏడాది వరకు ఇది 87గా వుండేది. దేశ వ్యాప్తంగా సెల్‌ఫోన్ చోరీల రికవరీలో తెలంగాణ ద్వితీయ స్థానంలో వుందని శిఖా గోయల్ తెలిపారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవంతం గా అమలవుతుండడంలో ఎన్‌జెపి సైబర్ క్రైం ఎస్‌పి లావణ్య, సెక్యూరిటీ డిడిజి హేమంత్ రత్వే, అర్వింద్ కుమార్ తదితరులు కీలకంగా వ్యవహరించారు. ఈ సంద ర్భంగా సెల్‌ఫోన్ల రికవరీలో విశేష కృషి చేసిన సిఐడి అధికారులకు డిజిపి జితేందర్ తన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

# 2036 ఒలింపిక్స్‌కు రెడీ

## ఐఒసికి భారత్‌కు లేఖ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** విశ్వక్రీడలు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సమాయత్తమవుతోంది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు ఆసక్తి వ్యక్తీకరణ తెలియజేస్తూ ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీకి అధికారికంగా లేఖను పంపిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అక్టోబర్ 1వ తేదీనే దీనిని పంపినట్లు తెలుస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తామని, ఈ విషయంలో వెనక్కి తగ్గమని గతంలో ప్రధాని మోడీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారతీయులు ఉత్సాహంగా ఉన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్య మిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చేస్తాం. ఏ విషయంలోనూ వెనక్కి తగ్గం. ఇది 140 కోట్ల భారతీయుల కల. అలాగే 2029 యూత్ ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం అని ఆయన అన్నారు. మరోవక్క 2028, 2032 ఒలింపిక్స్ వేదికలు ఖరారయ్యాయి. దాంతో అందరిచూపు 2036పై పడింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్ రేసులో ఉంది అని భారత ఒలింపిక్ కమిటీ గతంలో వెల్లడించింది. 2025లో ఐఒసి అధ్యక్ష ఎన్నికల తర్వాత 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. విస్తృత స్థాయిలో బిడ్డింగ్ కాకుండా ఆసక్తి ఉన్న దేశాల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఐఒసి నాయకత్వం విభాగం ఈ ఆతిథ్య హక్కులను కట్టబెట్టే ఆస్కారం ఉంది. స్పాన్సర్లు, ప్రసార హక్కులు, ప్రభుత్వ మద్దతు, ప్రజల ఆదరణ ఇలా ఏ రకంగా చూసుకున్నా భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడం వల్ల ఐఒసికి లాభం చేకూరే అవకాశం ఉంది. అందుకే ఐఒసి కూడా భారత్ వైపు మొగ్గు చూపేందుకు ఆసక్తితో ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# ఆహారభద్రతపై ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండొద్దు. సరియైన పద్ధతిలో వ్యాపారం చేసుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, వెంగళరావు నగర్‌లో ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ నియమాలను అను సరిస్తూ బిజినెస్ చేసుకునేవారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తప్పు చేస్తే ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదనీ, హాస్టళ్లలో పిల్లలకు మంచి భోజనం పెట్టనివారిని కూడా తప్పకుండా శిక్షిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ అంటే బిర్యానీకి, మంచి ఫుడ్‌కి ఫేమస్ అనీ, ఆ పేరును విశ్వవ్యాప్తం చేసేలా హోటల్ ఇండస్ట్రీ, స్ట్రీట్ ఫుడ్ ఇండస్ట్రీ ఉండాలన్నారు. ప్రతి హోటల్‌ను, రెస్టారెంట్‌ను, స్ట్రీట్ సైడ్ ఫుడ్ స్టాల్స్‌ను, డైట్ క్యాంటీన్లను అధికారులు తనిఖీలు చేస్తారనీ, పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచబోతున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం కలెక్టరేట్లలోనే స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామనీ, నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరించడంతో పాటు కొత్తగా వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో మరో మూడు ఫుడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కొత్తగా 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ తీసుకొస్తున్నామనీ, ఇప్పటికే వాహనాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు. సంవత్సరానికి కనీసం 24 వేల ఫుడ్ సాంపిల్స్ టెస్ట్ చేసేలా ల్యాబులను ఆధునీకరిస్తాం. మనం హైదరాబాదీలం, భోజన ప్రియులం. మంచి భోజనం దొరుకుతుందంటే, నాలుగైదు కిలోమీటర్ల దూరమైనా వెళ్లి తింటాం. కానీ, కొంత గిరాకీ పెరగగానే, ఆ హోటల్‌లో ఫుడ్ నాణ్యత తగ్గుతోంది. అలా ఉండకూడదు, బ్రాండును కాపాడుకోవాలి. క్వాలిటీ, హైజీన్ మెయింటెయిన్ చేయాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.

# ఫుడ్‌పాయిజన్ ఘటనపై రాజకీయాలు తగవు

### మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు చేయడం మానుకోవాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీతక్క హితవు పలికారు. ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యబారిన పడిన విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదన్న మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండించారు. ఫుడ్ పాయిజన్ ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం తక్షణం స్పందించిందని మంత్రి సీతక్క తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించిందన్నారు. తానే స్వయంగా ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఓ పీవో ఖుష్బూ గుప్తా లతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఏలాంటి అపాయం జరక్కుండా తగు చర్యలు చేపట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ఉన్న సీతక్క పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా హెల్త్ మానిటరింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఘటన జరిగిన క్షణం నుంచి ఐటీడీఓ పీవో ఖుష్బూ గుప్తా దగ్గరుండి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారన్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ సూపరిండెంట్ సత్యనారాయణతోపాటు అక్కడి డాక్టర్లతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మానిటర్ చేసినట్లు మంత్రి తెలిపారు. సీఎం కార్యాలయం సైతం నిరంతరం విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటూనే ఉందన్నారు. మంచిర్యాల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించి, మరింత మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌ను తరలించినట్లు తెలిపారు. విద్యార్థినుల వైద్య ఖర్చులతో పాటు రహదారి ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే రూ.5 లక్షల మేర బిల్లులను చెల్లించినట్లు చెప్పారు. వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయంలో సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా జరిగిన పలు ఫుడ్ పాయిజన్ కేసుల వివరాలను సీతక్క విడుదల చేసారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాజకీయాలు చేసి పిల్లలను, తల్లిదండ్రులను భయ బ్రాంతులకు గురి చేయవద్దని విపక్షాలకు హితవు పలికారు. విద్యార్థులు కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పడంతో నిమ్స్ సందర్శనను వాయిదా వేసుకున్నట్లు సీతక్క తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం, తాను నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుం టున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# పోలీసు శాఖలో సంస్కరణలు తేవాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో సంస్కరణలు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. పోలీ సు శాఖను బలోపేతం చేసేందుకు, అవినీతిని నిర్మూలించి, పోలీసుల్లో జవాబుదారితనం పెంపొందించేలా చేసేందుకు సంస్కరణలు అవసరమని సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు సిఎంకు రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు. పోలీసు శాఖలో సంస్కరణలు తేవాలన్నది సుప్రీం కోర్టు చాలాకాలం చెప్పిందని, ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లాల స్థాయిలో భద్రతా కమిషన్, పోలీసు కంప్లయింట్ అథారిటీ ఏర్పాటు చేయడం ముఖ్యమైనద ని ఆయన తెలిపారు. భద్రతా కమిషన్ పోలీసు శాఖ పరితీరును సమీక్షించడంతో పాటు తగిన సూచనలు, సలహాలు, పోలీసులు చట్టపరంగా విధులు నిర్వహించే విధంగా తనవంతు పాత్రను పోషిస్తుంద ని ఆయన తెలిపారు.

భద్రతా కమిషన్‌ను హైకోర్టు విశ్రాంత జడ్జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పోలీసు శాఖలో ఐపిఎస్ అధికారులు మొదలుకుని అన్ని స్థాయిల అధికారులపై వచ్చే అవినీతి ఆరోపణలపై విచారిస్తుందని, ఇదే విధంగా జిల్లా స్థాయిలో వుండే కమిషన్‌కు జిల్లాల విశ్రాంత జడ్జిలు నాయకత్వం వహిస్తారని పద్మనాభ రెడ్డి తెలిపారు. దీంతో పాటు పోలీసు కంప్లయింట్ అథారిటీని ఏర్పాటు వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లాల స్థాయిలో వీటిని ఏర్పాటు చేయాలని దీనివల్ల పోలీసులపై వచ్చే అన్ని రకాల ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకునే అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. గతంలో హైదరాబాద్, వరంగల్‌లో పోలీసు కంప్లయింట్ అథారిటీని ఏర్పాటు చేసినా అవి వాస్తవంలో కార్యరూపం దాల్చలేదని ఆయన తెలిపారు. 2021లో హైకోర్టులో వున్న కేసు నేపథ్యంలో అప్పటి సర్కారు ఆదరబాదరగా భద్రతా కమిషన్‌ను ఏర్పాటు చేసినా అది ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని ఆయ న వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ మరింత పారదర్శకంగా పనిచేసేందుకు భద్రతా కమిషన్‌ను, పోలీసు కంప్లయింట్ అథారిటీని వెంటనే ఏర్పాటు చే యడంతో పాటు వీటికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేయాలని పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన అంతంతే

### ఘోరంగా విఫలమైన సర్కారు: మాజీమంత్రి హరీశ్‌రావు



చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 5, ప్రభాతవార్త:** కొమరంభీమ్ జిల్లా వాంకిడి మండలం గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్ పాజియన్ జరిగి 60 మంది అస్వస్థతకు గురైతే ఇద్దరు బాలికలను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకు వచ్చారు. చికిత్స పొందుతున్న విద్యార్థి నులను మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శిచారు. ఎనిమిదో తరగతి చదువుతున్న మహాలక్ష్మి, తొమ్మిదో తరగతి చదువుతున్న జ్యోతిని మెరు గైన చికిత్సల కోసం నిమ్స్‌కు తరలించారని తెలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని ఆయన తెలిపారు. ధైర్యంగా ఉండాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పానని తెలిపారు.

11 నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగెట్టేలా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారాయని ఆయన విమర్శించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందన్నారు. ఇప్పటిదాకా నాకు తెలిసిన సమాచారం ప్రకారం ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని ఆయన అన్నారు. దాదా పు 600 మంది విద్యా ర్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్‌పాయిజనింగ్ బారిన పడ్డారని, పాములు, ఎలుకల కాట్ల ఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రులు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల బిజీలో ఉన్నారని, చిన్నారులను ఎవరు పట్టించుకుంటారని ఆయన ఎద్దేవా చేశారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేన్నారు. రాజకీయాల జోలికి పోకుండా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**విద్యార్థినులకు మంత్రులు పొన్నం, సురేఖ పరామర్శ**

తీవ్రఅస్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్సకోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ మంగళవారం నిమ్స్‌ను సందర్శించి విద్యార్థినులను పరామర్శించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ ప్రభు త్వం జరుపుతుందని భరోసా ఇచ్చారు.

# ఇంట్లో పనికోసం పిలిచి యువతిపై ముగ్గురు యువకుల అత్యాచారయత్నం

### మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో దారుణం

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 5, ప్రభాతవార్త:** ఓ మహిళపై అత్యాచారం చేయబోగా ఆమె తీవ్రంగా భయకంపితురాలై యథాతథ స్థితిలో రోడ్డుపైకి పరుగులు తీసిన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైటెకసిటీ ప్రాంతంలో ఓ మహిళా కార్మికురాలు బస్టాప్‌లో బస్‌కోసం ఎదురు చూస్తూ నిలబడింది. ఆ సమయంలో ముగ్గురు యువకులు ఆటోలో వచ్చి పని చేయాలని, బట్టలు ఉతకాలని, డబ్బులిస్తామని చెప్పి మధురానగర్‌లోని ఇంటికి తీసుకువచ్చారు. తీరా ఇంటికి వచ్చాక ఆ ముగ్గురు యువకులు ఆమెపై అత్యాచార యత్నానికి ఒడిగట్టారు. దీంతో తీవ్ర భయకంపితురాలైన ఆ మహిళ పెద్దగా కేకలు వేస్తూ రోడ్డుపైకి పరుగులు తీసింది. చుట్టుపక్కల వారు ఆమెకు బట్టలు అందజేసి స్థానిక మధురా నగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆమెనుండి ఫిర్యాదును స్వీకరిం చారు. నిందితుల్లో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పరారయ్యారని పోలీసులు అంటున్నారు. కేసు నమోదు చేసుకుని మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ సిద్ధాంతంతో పనిచేస్తోన్న మోడీ సర్కారు

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి బోలాసింగ్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న మోడి సర్కార్ సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ సిద్ధాంతంతో పనిచేస్తుందని బులంద్ షహర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి బోలాసింగ్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అభివృద్ధి విషయంలో ఏ రాష్ట్రంపైనా వివక్ష చూపించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా, ప్రజలకు లబ్ధి జరగకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎప్పుడు ఏం మాట్లాడుతారో, ఆయన ఆలోచన ఏమిటో ఆయనకే తెలియదు. ఒక పార్లమెంటు అభ్యర్థిగా గెలిచిన తర్వాత, రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ప్రవర్తిస్తున్నాని అన్నారు. విదేశాలకు వెళ్లి భారతదేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తానని చెప్పిన రాహుల్ గాంధీ అమెరికాకు వెళ్లి రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. నెహ్రూ, ఇందిర, రాజీవ్, రాహుల్ గాంధీ వంటివారు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేసినవారే అన్నారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.అంబేద్కర్, ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి, బిజెపి ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివుడు, బండారి సుభాష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 46 యేళ్ల నిరీక్షణ 'ప్రజావాణి'తో ఫలవంతం

### వంద రోజుల్లో అందిన పట్టాదారు పాసుపుస్తకం

### సిఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారుడి కృతజ్ఞతలు



ప్రజావాణిలో పట్టాదారు పాసుపుస్తకాన్ని లబ్ధిదారుడికి అందిస్తున్న డా.చిన్నారెడ్డి, దివ్య.

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 5, ప్రభాతవార్త:** పొలం పట్టాదారు పాసుపుస్తకం కోసం 46ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న రైతు కల ప్రజావాణి ద్వారా సాకారమైంది.ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే తనకు పట్టాదారు పాసు పుస్తకం రావడంతో రైతు కొమ్మన బోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన రైతు కొమ్మన బోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలకు ధన్యవాదాలు తెలియజేసారు. నల్లగొండ జిల్లా నకరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం కట్టంగూర్ మండలం, ఎర్రసాని గూడేనికి చెందిన కొమ్మన బోయిన పిచ్చయ్య ఒక ఎకరం భూమి పట్టాదారు పాసు పుస్తకం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే భూమి పాస్ పుస్తకం చేతికందింది. 1978లో అందిన ఒక ఎకరం భూమి పట్టా సర్వేనెంబర్ 215బై 3కి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం కోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగు తూనే ఉన్నారు. అయితే ప్రజావాణి గురించి తెలుసుకున్న ఆయన పట్టాదారు పాసు పుస్తకం కోసం గత ఏడాది జులై నెలలో దరఖాస్తు చేసుకున్నారు.వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసుపుస్తకం చేతికి రావడంపై పిచ్చయ్య అనందం వ్యక్తం చేసారు. తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్‌లతో కల్సి ప్రజావాణికి వచ్చి చిన్నారెడ్డి, దివ్యలను s వారి చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకం తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా తన లాంటి వారికి ఎంతో భరోసా కల్గిందన్నారు.

# భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలి

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రయ్య. చిత్రంలో ఇ.టి.నర్సింహ తదితరులు ఉన్నారు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 5, ప్రభాతవార్త:** అనేక పోరాటాల ద్వారా రాజ్యాంగంలో పౌరులకు ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టతోపాటు స్వేచ్ఛ, సమానత్వం, రక్షణ పొందే హక్కులు కల్పించబడ్డాయని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య చెప్పారు. ఇంకా దేశంలో కోట్లాది మంది ప్రజలు నివసిం చడానికి ఇల్లు లేకపోవడం అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దున్నేవాడికి భూమి అనే నినాదం అనేక చట్టాలకు రూపకల్పన చేసిందని ఆయన గుర్తుచేశారు.

భూదాన్ భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయని, ప్రభుత్వ అధికారుల కనుసన్నలతో కబ్జాదా రులు తప్పుడు పత్రాలను సృష్టించి భూదాన్ భూములను పేదలకు పంచాలని, అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్‌తో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళ వారం సత్య నారాయణరెడ్డి భవన్‌లో జరిగిన భూములను తమ వశం చేసుకున్నారని ఆరోపించారు. వాటిపైన సమగ్ర విచారణ జరిపించి పేదలకు భూములను పంపిణీ చేయాలని జస్టిస్ చంద్రయ్య డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ మాట్లాడుతూ పేద ప్రజ లు నివసించడానికి ఇల్లు, వ్యవసాయం చేసుకోవ డానికి భూములు ఇవ్వాలనే ఉద్దేశంతోనే సర్వసేవా సంఘం ఏర్పాటు అయ్యిందని, కాని దీనికి భిన్నంగా పాలకులు ఆ లక్ష్యాలకు తూట్లు పొడు స్తూ రెవెన్యూ అధికారులతోనే కుమ్మక్కు అయ్యి పేదలకు దక్కవలసిన భూములను డబ్బులు ఉన్న వారికి కట్టబెట్టారని ఆరోపించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో విశ్రాంత డిఎంహెచ్ఓ డా. ఆవులప్ప, ఐఎఎల్ జాతీయ కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, ప్రొఫెసర్ వినా యక్‌రెడ్డి, సర్వసేవా సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే నుండి ఎస్‌జిటి టీచర్లను మినహాయించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుంచి ఎస్‌జీటీ టీచర్లను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సిఎం రేవంత్ రెడ్డికి... బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘనేనని వ్యాఖ్యానించారు.36,559 ఎస్జీటీలు, 3,414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధమన్నారు. ఉదయం 9 గంటల నుండి మ. 1 గంటల వరకే (ఒంటి పూట) పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నదన్నారు. కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తున్నదన్నారు. ఇవి కాకుండా మరే ఇతర పనులకు వినియోగించకూడదని విద్యాహక్కు చట్టం నిర్దేశిస్తున్నదన్నారు. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు.. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలి నాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయన్నారు. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుందన్నారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా ఆధ్వర్యంలో సర్వే

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్టు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారి ఆదేశాలతో అమీన్‌పూర్‌లో మంగళవారం హైడ్రా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. జేడీ సర్వే కార్యాలయ అధికారులతో పాటు హైడ్రా అధికారులు ఈసర్వేలో పాల్గొన్నారు. ఎకరాకు పైగా ఉన్న పార్కు స్థలంతో పాటు.. రహదారులను గోల్డెన్‌కీ వెంచర్ వాళ్లు కబ్జాచేశారంటూ వెంకటరమణ కాలనీ వాసుల ఫిర్యాదు చేశారు. ఇరు పక్షాల వాళ్లు కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆదేశాల మేరకు సర్వే జరిపించిన హైడ్రా మొత్తం 5 సర్వే నంబర్లలోని 150 ఎకరాలకు పైగా ఉన్న స్థలాన్ని సర్వే చేసింది. ఈసర్వేఅంతా వెంకటరమణ కాలనీ, చక్రపురి కాలనీ వాసులు, గోల్డెన్ కీ వెంచర్ నిర్వాహకులతో పాటు.. పరిసర కాలనీ వాసులు, గ్రామస్థుల సమక్షంలోజరిగింది. లే ఔట్లను పరిశీలించి.. సర్వే నంబర్ల ఆధారంగా పార్కు స్థలాలతో పాటు.. రహదారులను కాపాడే పనిలో హైడ్రా నిమగ్నమైంది. సర్వే నంబర్లు, హద్దురాళ్ల ఆధారంగా భూముల సరిహద్దులను నిర్ధారించి.. ఎవరి లే ఔట్‌లోకి ఎవరు చొరబడ్డారనేది తేల్చేందుకు హైడ్రా అధికారులు కసరత్తు చేస్తున్నారు.ఈ సర్వేలో హైడ్రా, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

### వాహనం స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త:** ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారి పడుతుంది. పేదలకు ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రేషన్ డీలర్లతో కుమ్మక్కై బియ్యం కొనుగోలు చేసి ఇతర జిల్లాకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని డీలర్లు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు డీలర్లు గత కొన్ని దశాబ్దాలుగా దుర్వినియోగం చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి బీహారీ కూలీలకు, కోళ్లఫారాలకు అధిక ధరకు రేషన్ బియ్యం విక్రయిస్తున్నట్లుగా తెలుస్తోంది. తాజాగా ఘట్‌కేసర్‌లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని బియ్యం వాహనాని ౖ స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జగ్గయ్యతండాకు చెందిన భూక్య రాజేందర్ రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. అశోక్ లేలాండ్ వాహనం (టిఎస్30టి1021)లో 24 బియ్యం సంచులు (50 కిలోల) 12 క్వింటాళ్లనుఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్‌అజీజ్ సహకారంతో రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇత్తర ప్రాంతాల్లో అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు వాహనం, బియ్యం స్వాధీనం సీజ్ చేశారు. ఈవ్యవహారంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించేందుకు యత్నించిన సయ్యద్ అబ్దుల్‌అజీజ్, రాజేందర్‌లను విచారించి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టుబడ్డ అబ్దుల్‌అజీజ్ గతంలో కూడా పలుస్లారు అక్రమంగా రేషన్ బియ్యం విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పీడీఎస్ బియ్యం ఏ రేషన్ దుకాణంలో కొనుగోలు చేసి తరలిస్తున్నారో తమకు తెలియదని విచారణలో తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యవసాయ మహిళా విస్తరణ అధికారులకు అండగా ఉంటాం

### రాష్ట్ర మహిళా కమిషన్ శారద భరోసా

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** వ్యవసాయ మహిళా విస్తరణ అధికారులకు అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద భరోసా ఇచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఛైర్‌పర్సన్ శారదతో వ్యవసాయ మహిళా విస్తరణ అధికారులు భేటీ అయ్యారు. ప్రధానంగా డిజిటల్ క్రాప్ సర్వేలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి విస్తరణ అధికారులు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మహిళా విస్తరణ అధికారులకు అండగా ఉండాలంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్‌పర్సన్ వారికి న్యాయం చేస్తామన్నారు. డిజిటల్ సర్వే తదితర విధి నిర్వహణలో విస్తరణ అధికాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంతో సంప్రదిస్తానని చెప్పారు.




ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.చిన్నారెడ్డి

# ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు 1,031

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 5, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1031దరఖాస్తులు అందాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 580దరఖాస్తులు,పంచాయితీరాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 172 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 81 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 2 దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 196 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# 'భైరవం' ఫస్ట్ లుక్

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పవర్ ఫుల్ 'భైరవం' టైటిల్‌తో రూపొందు తున్న మూవీ ఫస్ట్ లుక్‌లో టెర్రి ఫిక్‌గా కనిపించారు. ఈ ఫస్ట్‌లుక్ ఆయన్ని రగ్గడ్ అండ్ రస్టిక్‌గా ప్రజెంట్ చేసింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న దేవాలయం, ప్రజలు కాగడాలు పట్టుకొని వుండటం పోస్టర్‌కు మరింత ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈమూవీలో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారని ఫస్ట్ లుక్ పోస్టర్ సూచించింది. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నియోనోయిర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నంబర్ 16కి పవర్ ఫుల్ భైరవం అనే టైటిల్ పెట్టారు. టైటిల్ డిజైన్ విశేషంగా ఆకట్టుకుంది. భైరవంలో ప్రముఖ తారాగణం, సాంకేతిక సిబ్బంది ఉన్నారు. మనోజ్ మంచు, నారా రోహిత్‌ల ఫస్ట్ లుక్ పోస్టర్లు ఒకదాని తర్వాత ఒకటి త్వరలో విడుదల కానున్నాయి. బెల్లం కొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ స్క్రీన్‌ను షేర్ చేసుకోడం సినీ అభిమానులకు కన్నుల పండగలా వుండబోతోంది. ఈ చిత్రానికి సినిమాటో గ్రాఫర్ హరి కె వేదాంతం, మ్యూజిక్ కంపోజర్ శ్రీ చరణ్ పాకాల, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్‌వెంకట్ డైలాగ్స్ రాశారు. మేకర్స్ రాబోయే రోజుల్లో మరిన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లని అం దించనున్నారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధా మోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్).



# ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో 'ఎస్‌డిటి18'

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ఎస్‌డిటి18' చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హను మాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మి స్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబు కీలక పాత్ర పోషి స్తున్నారు. రగ్గడ్ లుక్‌లో ప్రెజెంట్ చేసిన జగపతి బాబు ఇంట్రో పోస్టర్ చాలా క్యురియాసిటీ పెంచింది. ఇటివలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రెజెంట్ చేసింది.





నికితా శర్మ నయా లుక్

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ధూం ధాం'

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయి న్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ధూం ధాం సినిమా హైలైట్స్ జరిగిన ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ హెబ్బా పటేల్. డైరెక్టర్ సాయి రాజేశ్ ఒకరోజు ఫోన్ చేసి ధూం ధాం ప్రాజెక్ట్ గురించి చెప్పారు. రైటర్ గోపీ మోహన్ దగ్గర కథ ఉంది. మీకు నచ్చితే చేయండి అన్నారు. నేను కథ విన్నాను. స్క్రిప్ట్ బాగా నచ్చింది. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ ఇది. ఈ మధ్య కాలంలో నేను అన్నీ సీరియస్ రోల్స్ చేస్తూ వస్తున్నాను. ఇలాంటి సినిమా నేను చేసి చాలా కాలమవుతోంది. నాకు రిఫ్రెషింగ్‌గా ఉంటుందని అనిపించింది. అందుకే వెంటనే ఒకే చెప్పాను. ధూం ధాం సినిమాలో నా క్యారెక్టర్ పేరు సుహానా. తనొక బబ్లీ గర్ల్. బాగా డబ్బున్న అమ్మాయి. ఇంట్లో ఇచ్చిన ఫ్రీడమ్ వల్ల తను కోరుకున్న వెకేషన్‌కు వెళ్తుంటుంది. అలా ఒక వెకేషన్‌లో హీరోను కలుస్తుంది. అక్కడి నుంచి వారి స్నేహం, ప్రేమ మొదలవుతాయి. ఈ చిత్రంలో నటించడం నాకు కష్టంగా అనిపించలేదు. కేక్ వాక్ లాంటి ఫీలింగ్ కలిగింది. చేతన్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. తను మంచి కోస్టార్. మా ఇద్దరిలో ఎవరు జూనియర్, ఎవరు సీనియర్ అనేది చూసుకోలేదు. కెమెరా ముందు ఎవరు ఎంత యాక్టివ్‌గా, ఎనర్జిటిక్‌గా పర్‌ఫార్మ్ చేస్తాం అనేది ఆలోచించాం. పోలెండ్‌లో లాంగ్ షెడ్యూల్‌చేశాం. అక్కడ వింటర్ ఇంకా స్టార్ట్ కాకముందేవెళ్లాం. సాంగ్ షూట్స్ లో సారీస్‌లో కనిపిస్తాను. చలిపెద్దగా లేకపోవడం వల్ల ఇబ్బందిగా అనిపించలేదు. మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ టీమ్ మొత్తం ఎంతో కంఫర్ట్‌గా ఉండేలా చూసుకున్నారు. పోలెండ్‌లో కూడా ఏ రోజూ మాకు ఇబ్బంది కలిగించలేదు. ప్రొడ్యూసర్‌గా మూవీ పర్ఫెక్ట్‌గా వచ్చేందుకు తాను చేయాల్సిన సపోర్ట్ హండ్రెడ్ పర్సెంట్ ఇచ్చారు. మంచి ప్యాషనేట్ ప్రొడ్యూసర్‌గా ఆయనకు పేరు వస్తుంది. డైరెక్టర్ సాయి కిషోర్ చాలా జోవియల్‌గా ఉంటారు. నాకు సరదాగా మాట్లాడు తూ ఉండే వ్యక్తులంటే ఇష్టం. సాయి కిషోర్ అలాంటి పర్సన్. ఆయనతో వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. ధూం ధాం టీమ్‌లో నేను గతంలో పనిచేసిన కొందరు టెక్నీషి యన్స్ ఉన్నారు. గోపీ సుందర్ కంపోజ్ చేసిన సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. నాకు టమాటో బుగ్గల పిల్ల ఫేవరేట్ సాంగ్. అలాగే సాంగ్స్ మ్యూజికల్‌గా ఎంత బాగుంటాయో విజువల్‌గా కూడా అంతే బాగుంటాయి.



హీరోయిన్ హెబ్బా పటేల్

# ఎవరూ టచ్ చేయని కథ 'రహస్య ఇదం జగత్'

సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది.రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈచిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతల, హిరణ్య రావినూతల ఈ చిత్రాన్ని నిర్మిసు న్నారు. నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు కోమల్ ఆర్ భరద్వాజ్ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.



కోమల్ ఆర్ భరద్వాజ

**మీ నేపథ్యం ఏమిటి?** నాకు చిన్నప్పటి నుంచే నాకు సినిమాలంటే చాలా ఆసక్తి. మా నాన్న స్టేజీ షోలకు రైటర్. అమ్మ కూడా కవితలు రాస్తుంటేవారు. మా ఇంటి వాతావరణం నుంచే నాకు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చిన్నప్పటి నుంచే నేను దర్శకుడవుతాను అని ఇంట్లో చెప్పేవాడిని.కానీ అమెరికా వెళ్లి ఎం.ఎస్ చేశాను. ఇక నా గురించి నేను రియలైజ్ అయిన తరువాత ఫిలిం స్కూల్‌లో జాయిన్ అయ్యాను. ఆ తరువాత చాలా షార్ట్ ఫిలింస్ చేశాను. చాలా అవార్డులు కూడా దక్కాయి. **సైన్స్ అండ్ మైథలాజికల్‌గా కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీయాలని ఎందుకనిపించింది?**

దర్శకుడిగా ఒక వైవిధ్యమైన కొత్త కథలో రావాలని అనుకున్నాను. ఆ సమయంలోనే ఈ కథ నన్ను వెతు క్కుంటూ వచ్చింది. శ్రీ చక్రం గురించి తవ్వకాలు జరిగిన ప్రదేశం నేను వుండే ప్లేస్‌కు చాలా దగ్గరగా వుంటుంది. శ్రీ చక్రం కోసం జరిగిన అన్వేషణ. నన్ను బాగా ఇన్‌స్పయిర్ చేసింది. ఈ కథను ఇంట్రెస్టింగ్ చెప్పొచ్చు అనిపించింది. **ఈ కథలో వున్న ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏమిటి?**

ఈ కథలో ఆడియన్స్ బాగా థ్రిల్లగా ఫీలయ్యే అంశాలు చాలా వున్నాయి. మన కథలు, మన పురాణాలు గురించి మన పూర్వీకుల గురించి ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ పాయింట్స్ వున్నాయి. **ఇలాంటి కాంప్లికేట్ కథను ఎంత వరకు సరళంగా చెప్పారు?**

ఇలాంటి హెవీ కథను.. ఫోర్స్ ఫుల్ కాకుండా.. సింపుల్‌పైగా చెప్పాను. ఈ కథలో సందర్భ, కథకు తగ్గట్టుగా క్యారెక్టర్స్, ఎలిమెంట్స్ వుంటాయి. క్యారెక్టర్ ట్రావెల్స్‌లో ఈ కథలన్నీ బయటికొస్తాయి. చాలా సింపుల్‌పై చేశాం. **యూఎస్‌లో సాఫ్టవేర్ రంగంలో సెటిలైన మీరు దర్శకత్వం వైపుకు రావడం రిస్క్ అనిపించలేదా?** రిస్క్ వుంది. కానీ దర్శకత్వం అనేది నా యాంబిషన్ ఫాషన్‌తో వున్న వాళ్లు అందరూ రిస్క్‌తీసుకుని ఎదిగినవాళ్లే. నేను కూడా నా కథను, నా పొటెన్షియల్ నమ్మి ఈ సినిమా చేశాను. **ఈ సినిమాలో అందరిని కొత్తవాళ్లను ఎందుకు తీసుకున్నారు?** ఈ సినిమాలో అందరూ కొత్తవాళ్లేఅయినా ఆర్టిస్టులునటులుగా ప్రూవ్ అయిన వాళ్లే, కొత్తవాళ్లు ఈ కథను తెలియని వాళ్లతోఈ సినిమా బెటర్‌గా వుంటుందనే ది నా ఫీలింగ్.

# 'జీబ్రా' ఫస్ట్ సింగిల్ మెలోడీ సాంగ్

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసి పేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్స్, మోషన్ వీడియో, టీజర్‌తో మేకర్స్ క్యూరియాసిటీని పెంచుతూ సినిమా ప్రమో షన్స్ జరుగుతున్నాయి. టీజర్ మంచి రెస్పాన్స్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ మేరీ తేరీ సాంగ్‌ని రిలీజ్ చేశారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ ఈ సాంగ్‌ని మెస్మరైజింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణా చారి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. విజయ లక్ష్మి, సంతోష్ వెంకీ తమ ఫ్లజెంట్ వోకల్స్‌తో లైవ్లీగా పాడారు. ఈ సాంగ్‌లో సత్య దేవ్, ప్రియా భవానీ శంకర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. విజువల్స్ కూల్ అండ్ సూపర్బ్‌గా వున్నాయి. ఈ సాంగ్ ఇన్స్‌టంట్ హిట్‌గా నిలిచింది. లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాలో సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిషినాటో, సునీల్, కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. జీబ్రా మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: సత్య దేవ్, డాలీ ధనంజయ, సత్యరాజ్, ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో, సత్య అక్కల, సునీల్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, ఎడిషినల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: వి రెడ్డి, పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్లు: పద్మజ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్, సహ నిర్మాత: ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి, డీవోపీ: సత్య పొన్మార్, సంగీతం: రవి బస్రూర్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్ :మీరాఖ్ స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు, పీఆర్వో: వంశీ శేఖర్.



# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' థియేట్రికల్ ట్రైలర్

యంగ్ అండ్ డైనమిక్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ్ లేటెస్ట్ మూవీ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సుధీర్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. స్వామి రారా, కేశవ వంటి సూపర్ డూపర్ సక్సెస్‌ల తర్వాత నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో రూపొందుతోన్న హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ ఇది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, రెండు సాంగ్స్‌కు ప్రేక్ష కుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా ప్రారంభమైన ప్రమోషన్స్ జోరుగా సాగుతు న్నాయి. ఈ క్రమంలో సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే ఇందులో హీరో నిఖిల్ రిషి అనే రేసర్ పాత్రలో కనిపించనున్నారు. తనకు లవ్ స్టోరీస్ ఉంటాయి. రుక్మిణి వసంతన్ డబ్బు కోసం ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. అలాగే దివ్యాంశ కౌశిక్‌తోనూ మరో ప్రేమ కథ ఉంటుం ది. రిషికి అనుకోకుం డా డబ్బు మరో పని చేయడానికి ఒప్పు కుంటాడు. దీంతో అసలు గందరగోళం ప్రారంభమవుతుంది. ఓ చచ్చిన వ్యక్తిని తరలించటానికి రిషి సిద్ధమైనప్పుడు ఏం జరుగుతుంది. ఓ వైపు పోలీసులు, మరోవైపు గూండాలు అతన్ని వెంబడిస్తారు. చాలా సమస్య లు చుట్టుముడతాయి. అప్పుడు తన రేసింగ్ నైపుణ్యంతో వారినుంచి రిషి ఎలా బయటప డ్డాడు. ఇంతకీ రిషి ఎవరి డెడ్ బాడీని తరలిం చాలని అనుకున్నాడు? అజయ్, జాన్‌విజయ్.. రిషిని వెంబడించటానికి ఏ పరిక రాన్ని వాడుతుంటారు? అనే విషయాలు తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. ఇదే ట్రైలర్‌లో సత్య, సుదర్శన్ పాత్రలను కూడా మనం చూడొచ్చు. నరాలు బిగపట్టేలా చేజింగ్ సన్నివేశాలు సినిమాలో ఉండబోతున్నాయి. సినిమాను ఉత్కంఠభరితమైన యాక్షన్ ప్యాక్డ్ మూవీగా తెరకెక్కించారు. యాక్షన్, రొమాన్స్, ఫన్ వంటి అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. ప్రేక్షకులు ఈ సినిమాతో ఓ సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్‌ను పొందనున్నారు. బాపినీడు.బి సమర్పణలో శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి సంస్థపై ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ దీన్ని నిర్మించారు. రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగులోకి పరిచయం అవుతున్నారు. యోగేష్ సుధాకర్, సునీల్, షా, రాజా సుబ్రమణ్యం సహ నిర్మాతలు. సింగర్ కార్తీక్ ఈ చిత్రంలోని పాటలకు సంగీతాన్ని అందించగా సన్నీ ఎం.ఆర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందించారు. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్, నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేశారు.



# 'ఘాటి' ఫస్ట్ లుక్, స్పెషల్ గ్లింప్స్

క్వీన్ అనుష్క శెట్టి సెన్సేషనల్ హిట్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో క్రేజీ హై బడ్జెట్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. విమర్శకుల ప్రశం సలు పొంది, కమర్షియల్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేదం తర్వాత అనుష్క, క్రిష్ కాంబి నేషన్‌లో ఇది రెండవ ప్రాజెక్ట్. ఈ హై బడ్జెట్ వెంచర్‌కి ఘాటి అనే టైటిల్‌ని లాక్ చేశారు. ఈ సినిమా షూటింగ్ కేవలం మూడు రోజుల్లో కో ఇన్సిడెంట్‌గా అనుష్క పుట్టినరోజుతో పూర్తవు తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, మేకర్స్ రెండు ముఖ్యమైన అప్‌డేట్‌లను అందిస్తున్నారు. మూవీ ఫస్ట్ లుక్, ఎ స్పెషల్ గ్లింప్స్ ఇన్‌టు ది వరల్డ్‌ని రిలీజ్ చేస్తున్నారు. టైటిల్ పోస్టర్‌లో ట్రెక్కర్లు ఘాట్‌లను నావిగేట్ చేసే బ్రెత్ టేకింగ్ సీన్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపు ణుల వివరాలను కూడా ఆ రోజు వెల్లడించనున్నారు. తారాగణం: అనుష్క శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, బ్యానర్లు: యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్, పీఆర్వో: వంశీ శేఖర్.



అనుష్క శెట్టి

# శివరాత్రికి 'తమ్ముడు' విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మా ణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వం లో రూపొందుతున్న ప్రెస్టీ జియస్ మూవీ "తమ్ముడు". ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. "తమ్ముడు" సినిమా రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసు కొస్తున్నట్లు ప్రకటించారు. తమ్ముడు సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. కాగడా చేత పట్టిన నితిన్, భుజానికి పాపను ఎత్తుకుని పరుగెడుతూ రావడం, ఆయనతో పాటు ఊరి ప్రజలు కూడా కాగడాలతో వెంటే వస్తుండటం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ రిలీజ్ డేట్ పోస్టర్ తమ్ముడు సినిమా మీద మరిన్ని అంచనాలు పెంచుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా, దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందిం చారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా రిలీజ్‌కు వస్తుండటం సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. నటీనటులు నితిన్, లయ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటో గ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా, బ్యానర్:శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: దిల్‌రాజు, శిరీష్, రచన, దర్శకత్వం: శ్రీరామ్‌వేణు.



# భిక్షమెత్తిన చేతులులతో వైద్యం..



**నాకే ఆ అవకాశం వచ్చుంటేనా.. ఎవరైనా విజయం సాధించినప్పుడో.. ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడో చాలామంది అనుకునే మాటే ఇది! కానీ వచ్చినదాన్ని వినియోగించుకుని తలరాతను మార్చుకునేదెందరు? అలాంటివారికి పింకీ హర్యన్‌ని చూపించాలి. ఇంతకీ ఈమెవరు? ఏం సాధించింది .. అంటే..**

సరిగ్గా ఇరవై ఏళ్ల క్రితం.. నలుగురు జాలిపడి డబ్బులిస్తే కడుపు నిండుతుంది. లేదంటే అమ్మానాన్నలతో కలిసి చెత్తకుండీలో ఏదైనా ఆహారం దొరుకుతుందేమో అని వెతుక్కోవాల్సిందే! ఇదీ పింకీ హర్యన్ పరిస్థితి. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల దగ్గర్లోని మెక్‌లోడ్‌గంజ్ అనే మారుమూల ప్రాంతం ఈమెది. ఆమెనోసారి టిబెట్ బౌద్ధసన్యాసి చూశారు. ఆయన ధర్మశాలలోని ఛారిటబుల్ ట్రస్ట్‌కి డైరెక్టర్



కూడా. నాలుగేళ్ల ఆ చిన్నారి పరిస్థితి చూసి చలించిపోయిన ఆయన తనకు సాయం చేయాలనుకున్నారు. అమ్మాయి తల్లిదండ్రులతో ఆమెకు చదువు చెప్పిస్తా.. తనతో పంపమన్నారు. కానీ వాళ్లు ససేమిరా అన్నారు. కొన్నిగంటలపాటు కష్టపడితేగానీ వాళ్లు ఒప్పుకోలేదు. చిన్నారి పింకీని ధర్మశాలలోని ఆశ్రమానికి తీసుకొచ్చి స్కూల్లో చేర్పించారాయన.

**కొత్త మనుషులు, తెలియని ప్రదేశం :** తొలిరోజుల్లో అక్కడ ఉండటానికి పింకీ కాస్త భయపడింది. కానీ అక్కడివాళ్లు ఆమెను ప్రేమగా ఆదరించారు. తరువాత తన తలరాతను, ఇప్పుడు ఆమె పరిస్థితినీ మార్చేది చదువే అని అర్థమయ్యాక కష్టపడి చదవడం మొదలుపెట్టింది. వైద్యవిద్య ప్రదేశపరీక్ష నీట్‌లోనూ ర్యాంకు సాధించింది. కానీ దానికయ్యే ఖర్చు ఆమెను ముందడుగు వేయనీయలేదు. అప్పుడు యూకెకు చెందిన మరో ట్రస్ట్ ఆమెకు అండగా నిలిచింది. వాళ్ల ఆసరాతో 2018లో చైనాలోని మెడికల్ కళాశాలలో సీటు సాధించడమే కాదు తాజాగా విద్యాభ్యాసమూ పూర్తిచేసుకుని వచ్చింది. విదేశాల్లో చదివింది కాబట్టి, ఇక్కడ ప్రాక్టీసు చేయాలంటే అర్హత పరీక్ష రాయాలి. పనిలో ఉందామె. చిన్నతనంలో అత్యంత కఠినమైన పరిస్థితులను చూశా. అవే నన్ను కష్టపడి చదివేలా చేశాయి. చిన్నప్పుడు ఏమవుతావంటే అనుకోకుండానే డాక్టర్ అని సమాధానమిచ్చా. ఇప్పుడా విద్యతోనే పేదవారికి సాయపడాలనుకుంటున్నానంటోన్న పింకీ స్ఫూర్తితో ఆమె తోబుట్టువులూ స్కూల్లో చేరారు. కష్టంతో తన తలరాతను మార్చుకున్న పింకీ కథ ఆదర్శమేగా మరి. ▫

# ఫోర్బ్స్ డిజిటల్ స్టార్ జాబితాలో స్థానం..

**భిన్నంగా ప్రయత్నించాలన్న తపన వీక్షకుల అభిరుచి పసిగట్టగల నేర్పు ఉంటే చాలు.. సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ క్రియేటర్‌గా మారిపోవచ్చు. పేరుతో పాటు డబ్బులూ సంపాదించొచ్చు. అలాంటి వందమందిని ఫోర్బ్స్ 'డిజిటల్ స్టార్స్'గా ఎంపిక చేసింది. వారిలో తెలంగాణకు చెందిన కొమ్మిరెల్లి ఆకాంక్ష ఒకరు. బ్యూటీ, ఫ్యాషన్ విభాగంలో రాణిస్తోన్న ఆమె ఏం చెబుతున్నారంటే..**



ప్రతిభ ఏ ఒక్కరి సొత్తూ కాదు.. మనం దాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తే చాలు.. గుర్తింపు అదే వస్తుందని నా నమ్మకం. మా స్వస్థలం నార్కట్‌పల్లికి దగ్గర్లోని యడవెల్లి. నాన్నకొమ్మిరెల్లి అనంతరెడ్డి రియల్‌ఎస్టేట్, ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్నారు. అమ్మ మమత గృహిణి. వారికి మేం ముగ్గురం కూతుళ్లం. మమ్మల్ని బాగా చదివించి స్థిరపడేలా చేయాలని.. పాతికేళ్ల క్రితమే హైదరాబాద్ వలసొచ్చేశారు. ఇక్కడే ఇంటర్‌వరకూ చదివా. పుణెలోని సింబయాసిస్‌లో బిటెక్ చేశా. చదువయ్యాక ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కానీ, నాకు మాత్రం రొటీన్‌గా ఉండే ఉద్యోగాలు కాకుండా కాస్త భిన్నంగా ఉండేదేదైనా ప్రయత్నించాలనిపించేది. దాంతో 2019లో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌ల్లో వీడియోలు చేయడం ఆరంభించా.

**ఆరు నెలలు వరకు చూడలేదు..** ఆ సమయంలోనే కొన్ని విదేశీ బ్యూటీవ్లాగ్స్ నన్ను ఆకర్షించాయి. మనదగ్గర అలాంటివేమైనా ఉన్నాయేమో చూస్తే ఇతర భాషల్లో కొన్ని కనిపించాయి. దాంతో తెలుగులో మేకప్ టిప్స్, ప్రొడక్ట్స్, బ్యూటీ కేర్.. వంటి విషయాలు చెబుతూ పలు వీడియోలు చేసి అప్‌లోడ్ చేసేదాన్ని. మొదట ఆరునెలల్లో ఇన్‌స్టా, యూట్యూబ్ రెండింటికి కలిపి 200 మందిని మించి ఫాలోవర్లు లేరు. ఉన్నవాళ్లు కూడా బంధువులూ, స్నేహితులే. వీడియోలకీ పెద్దగా ఆదరణా దక్కలేదు. అయినా నేనేం నిరాశపడలేదు. నెమ్మదిగా వ్యూయర్‌షిప్‌ని పెంచుకునే టెక్నిక్స్ తెలుసుకున్నా. వీక్షకులకు నచ్చే కంటెంట్‌ని పెంచా. మరో రెండు నెలలకు ఫాలోవర్లు 30,000లకు పెరిగారు. ఇప్పుడా సంఖ్య రెండింట్లోనూ మూడు లక్షలకు పైగానే.

**జీతం కంటే ఎక్కువే...** నా వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరగడంతో అమెజాన్, మింత్రా, నైకా, లారియకల్ వంటి.. ఫ్యాషన్ బ్యూటీ పరిశ్రమలు, ఈ కామర్స్ వెబ్‌సైట్లు తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగానూ నియమించుకున్నాయి. మరికొన్ని వాణిజ్య సంస్థలతోనూ కొలాబరేషన్ వీడియోలూ చేశా. ఈ మధ్య ముంబయిలో గార్నియర్ బ్రాండ్ కోసం బిల్‌బోర్డ్‌లోనూ కనిపించా. ఇలా ప్రకటనలు, ప్రచారాలతో ఉద్యోగం చేసి సంపాదించిన దానికంటే ఎక్కువే అందుకుంటున్నా. హీరోయిన్లతోనూ పనిచేశా. అయితే, ఈ ప్రయాణంలో చాలా రోజులు నేనేం చేస్తున్నానో అమ్మానాన్నలకు తెలియదు. ఆ తరవాత తెలిసినా కాదనకుండా ప్రోత్సహించారు. నా అనుభవాల్ని పంచుకునే అవకాశం టెడెక్స్ ఇచ్చింది. ఆ వీడియో చూసి ఎంతోమంది అమ్మాయిలు మీ నుంచి స్ఫూర్తిపొందాం అంటే గర్వంగా అనిపిస్తోంది. తాజాగా ఫోర్బ్స్ డిజిటల్ స్టార్ జాబితలో 86వ స్థానంతో చోటు దక్కించుకోవడం ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ ఉంది. ఫాలోవర్స్ స్పందన ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేస్తారు. ▫

# మన శరీరం మాట వినదు!

**చాలాసార్లు మనసు మాట విన్నట్టుగా, మనం శరీరం మాట వినం కదా!** అందుకే, లేనిపోని నారోగ్యాలు... పుట్టినరోజు, పెళ్లిరోజుల్లాంటి వేడుకలప్పుడు చికెన్, మటన్, తింటారు లామంది. ఇక కేకులు, చిప్స్, చాక్లెట్ల ఇష్టపడని అమ్మాయిలు ఉండరేమో! అంతేనా, సందర్భంతో పనిలేకుండా ఎప్పుడంటే అప్పుడు వాటిని తినే అలవాటూ ఇప్పుడు పెరిగిపోయింది. ఇదే ఇప్పుడు చాలామందిలో అలర్జీలకు. ఈ పదార్థాలలో ఉండే



హిస్టామిన్ అనే సాయనం... ఆకలి మందగించడం, తల తిరగడం, మూడ్ స్వింగ్స్... లాంటి వాటికి కారణం అవుతోంది. అంతేకాదు, హిస్టామిన్ పాళ్లు అధికంగా ఉన్న ఆహారం తినడం వల్ల దోమలు ఎక్కువగా కుట్టడం, నిద్రలేమి, భావోద్వేగాల్లో మార్పులూ వస్తాయట. నెలసరిలో అధిక రక్తస్రావానికీ, పిల్లల్లో పొత్తికడుపు నొప్పి, విపరీతమైన జలుబు, దగ్గులకూ ఇది కారణమవుతుందట. ఒక్కోసారి హృద్రోగాలు వచ్చే ముప్పు ఉంటుందట. శుద్ధి చేసిన మాంసం, చాకొలెట్స్, నూనెలో వేయించిన పదార్థాల వల్లే కాదు, ఆల్కహాల్, ఎక్కువ రోజులు నిల్వ ఉన్న చీజ్, వంకాయ, కొన్ని రకాల పుల్లని పండ్లు, డ్రైఫ్రూట్స్, పప్పులు.. లాంటివీ అలవాట్లు కలిగించవచ్చు. అందుకే, ఏయే ఆహారపదార్థాలు తింటే పడడం లేదో గమనించుకోవాలి. శరీరం ఇచ్చే సూచనలను అర్థం చేసుకోవాలి అంటున్నారు నిపుణులు.

**ఎలా తినాలంటే...** కేకులు, బిస్కెట్లు లాంటి బేకింగ్ పదార్థాల తయారీలో తాజా గుడ్లను మాత్రమే వాడాలి. ఆల్కమ్ బేకింగ్ పౌడర్, నిల్వ వస్తువులు ఉండే పదార్థాలను వాడకూడదు. రెడీమేడ్ ప్యాకెట్లు బదులుగా తాజావి వాడడం మంచిది. ప్యాకింగ్ చేసిన బంగాళదుంప చిప్స్ లాంటివి. తినొద్దు. దీర్ఘకాలంపాటు పులియబెట్టే పదార్థాలైన చీజ్, సోయాసాస్... వంటివాటిల్లో హిస్టామిన్ శాతం ఎక్కువ. కాబట్టి, పూర్తిగా దూరంగా ఉండాలి. అలాగే మాంసాన్ని గ్రిల్ చేయడం కన్నా ఉడికించుకుని తింటే మేలు.

**అవకాడో, డ్రైఫ్రూట్స్...** లాంటివి పడనప్పుడు మిల్లెట్స్, బియ్యం, క్వినోవా, సాల్మన్ చేప లాంటివి తినొచ్చని సూచిస్తున్నారు పోషకాహార నిపుణులు. ▫

# ఇల్లు సర్ది చూడు !

**పండగల సీజన్‌లో అందరి ముందు ఒకటే సవాలు.. ఇల్లు సర్దుకోవడం. ఏళ్లుగా తిరగేసిన పుస్తకాలు, వాడకుండా పడేసిన ఛార్జర్లు, ఎప్పటికీ చూడని డీవీడీలూ సీడీలూ, ఉపయోగంలో వంట పాత్రలు, వాడడానికి వీలులేక దాచిన బట్టలు.. ఇంటినిండా ఇలాంటివెన్నో. ఇల్లు కట్టి చూడు... అనే సామెతను ఇప్పుడు ఇల్లు సర్ది చూడుఖిగా మార్చాలేమో! మరి దీనికి పరిష్కారం లేదా? అంటే ఎందుకు లేదు!**

తారలుగా వస్తున్న పాత వస్తువులకు తోడు అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా కొనే వాటితో ఇల్లు గోడౌన్‌లా మారిపోతుంది. స్టోర్ రూమ్‌లోనే కాదు అల్మరాల్లో, కిచెన్ సొరుగుల్లో, బాల్కనీలో మంచం కిందా... ఎక్కడ చూసినా వాడకుండా దాచిన వస్తువులే! ఈ గందరగోళానికి కారణం మనమే. చాలా వస్తువుల్ని ఎప్పుడైనా అవసరం పడతాయనే ఉద్దేశంతో కొంటుంటాం. కానీ ఏళ్ల పాటు ఆరోజు రానే రాదు. డబ్బు పెట్టి కొన్నాం కదా అని వాటిని పడేయడానికి మనసొప్పదు. ఇవి కాకుండా పాత బట్టలు, వినియోగించ లేని పిల్లల గ్యాడ్జెట్స్, బొమ్మలు, అలంకార వస్తువులు... ఎన్నెన్నో! ఎంత డబ్బు పెట్టి కొన్నా, అవి కొంత కాలం తర్వాత ఉపయోగపడవు. పండగలప్పుడు ఇల్లు సర్దుతామా.... ఎంత చెత్త ఉందో అప్పుడు గుర్తిస్తాం! కానీ ఏవి చేయాలో ఓ పట్టాన తేల్చుకోలేం. మనం వస్తువులకు యజమానులం తప్ప బానిసలం కాదని గుర్తించుకుంటే మీ పని తేలిగ్గా పూర్తవుతుంది.



**జపనీస్ పద్ధతిలో...** ఇల్లు సర్దుకోవడం గురించి జపాన్‌కు చెందిన ఆర్గనైజింగ్ కన్సల్టెంట్ మారీ కండో రూపొందించిన కానర్‌బారీ విధానంకొన్ని సూచనలు చేస్తుంది. ఈమె స్ఫూర్తితో మనదేశంఅలాంటి సంస్థలు అనేకం వచ్చాయి కూడా. కాన్‌మారీ ఏం చెబుతోందంటే..

- ఇంటి సర్దే ముందు, ఎలా ఉంటే బావుంటుందనుకుంటునాననేరో ఊహించుకోవాలి. రోజూ ఎక్కడ, ఎంత సమయం గడపాలనుకుంటున్నారో నిర్ణయించుకోవాలి.
- కొన్నింటి విషయంలో ఉంచకాలా, పడేయాలా అనే అనుమానం ఉంటుంది. దీన్ని అధిగమించడానికి 'కాన్సెప్ట్ ఆఫ్ స్పార్కింగ్ జాయ్‌ను పాటించండి. వస్తువుని పట్టుకోగానే మనసుకి హాయి అనిపిస్తే వాటిని ఉంచాలట. అవి జ్ఞాపకాలు, అనుబంధాలకు సంబంధించాలి. అలా చేస్తే ఇల్లు సర్దడం సులభమే కాదు, తేలిక కూడా. వస్తువుని వాడాక తిరిగి తీసిన చోటే పెట్టేస్తారు.
- పుస్తకాలు ఇతర వసవ్తువుల్ని అరల్లో నిలువుగా పెడితే గుర్తించడం తేలికట. దుస్తుల్నీ వీలైతే హ్యాంగర్లకు వేలాడదీయండి. ఎంపిక సులభమవుతుంది.
- స్టేషనరీ, మందులు, పిల్లల బొమ్మలు.. తదితరాల కోసం ప్రత్యేక పెట్టెలు ఉంచితే.. వాడాక తిరిగి అందులోనే సులువుగా పెట్టేయొచ్చు.
- ఇక, పడేసే వాటిని కృతజ్ఞతా భావంతో పడేయాలట. ఆ వస్తువు ఉండటంవల్ల ఎలా మేలు జరిగింతో గుర్తుచేసుకోవాలట. అప్పుడు మనసు తేలిక పడుతుంది.

**ఇవీ గుర్తుపెట్టుకోండి...**

- ఇల్లు తరచూ సర్దలేకపోవడానికి మరో కారణం.. అది ఒక్క రోజులో అయ్యే పని కాదని... నిజమే కానీ, వాయిదా పరిష్కారం కాదు! అందుకని వంటగది, హాల్, బెడ్రూమ్, స్టోర్రూమ్, బాల్కనీ.. ఇలా విభజించుకుని రోజుకొకటి సర్దుకుంటే వారంలో పూర్తయిపోతుంది.
- బయటకు కనిపించని ఫ్రిజ్ లోపల దృష్టి పెట్టండి. ముందుగా డిఫ్రాస్ట్ చేసి వేడి సబ్బునీళ్లు, వెనిగర్ కలిసిన ద్రావణంతో శుభ్రం చేయాలి.
- సోపా, మంచం, కిటికీలూ, అద్దాలూ.. ఇలా ఇంట్లో ప్రతిదానిపైనా దృష్టి పెడితే మీ ఇల్లు అద్దంలా మెరిసిపోతుంది.

**హోర్డింగ్ డిజార్డర్:** క్రితంసారి ఆఫర్లకి కొన్న వస్తువులను తెరవనైనా తెరవండి. పండగ ఆఫర్ చేస్తారు అనగానే ఇంకేవో కొనేస్తారు. కొనాలన్న తపన నుంచి.. ఎంత చెప్పినా బయటపడింది. దీన్నే హోర్డింగ్ డిజార్డర్ చెబుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ. మన దగ్గర అన్నీ ఉండాలి..“ అనే ఆలోచనే దీనికి కారణం.. అవసరానికి ఇష్టానికి మధ్య సమన్వయం లోపించి అనవసరమైన వస్తువులు కొనడమే ఈ డిజార్డర్ హోర్డింగ్ డిజార్డర్‌తో డిప్రెషన్, డెమెన్షియా లాంటి సమస్యలు వస్తాయట డిజిటల్ హోర్డింగ్ మరో కొత్త సమస్య డిజిటల్ పుస్తకాలు, సినిమాలూ, ఫొటోల్ని ఫోన్లూ, హార్డ్ డ్రైవ్లూ, డిస్కుల్లో పెడతారు. . వాటిని చూసేందుకు సమయమే ఉండదు. ▫

# పిల్లల ప్రవర్తన బాలేదా ?

అఖిల తన ఎనిమిదేళ్ల కొడుకుని స్నేహితులు, బంధువుల దగ్గరకు తీసుకెళ్లినప్పుడు తల్లిని కొట్టడం, అవమానంగా మాట్లాడటం జరిగింది. ఇంటికెవైనా వచ్చినప్పుడూ అంతే అసహజంగా ఉంటాడు. తోటిపిల్లలతోనూ పేచీలే. అయితే, మిగిలిన సమయాల్లో సాధారణంగానే వాళ్ల ఏకాగ్రతను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తే అసంతృప్తికి దారితీస్తాయి. ఇవన్నీ తీవ్ర ఒత్తిడిగా మారి వాళ్ల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.



**ప్రేమతో సాధించాలి...** పిల్లలకెప్పుడూ తల్లిదండ్రులు ఓ భరోసాగా నిలబడాలి. తమ సమస్యకు పెద్దవాళ్లవద్ద పరిష్కారం దొరుకుతుందనే నమ్మకాన్ని కలిగించాలి. వాళ్లలో దూకుడు కనిపించినప్పుడు అది వారి ఒత్తిడిగా గుర్తించాలి. వారికిష్టమైన రంగాన్ని అభిరుచిగా పరిచయం చేసి అందులోకి అడుగుపెట్టేలా ప్రోత్సహించాలి. అందులో విజయాలు సాధించడం మొదలు పెడతారు. అలాగే ఇతరపిల్లలతో పోల్చకూడదు. వాళ్లలో ప్రత్యేకతలను గుర్తించి ప్రశంసిస్తే చాలు, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తారు. అతిగా బావోద్వేగాలను ప్రదర్శించకుండా నిబ్బరంగా ముందుకు నడుస్తారు. ▫

# కురులకు లవంగ స్నానం!

పట్టుకుచ్చు లాంటి కురులంటే మనసు పారేసుకోని వారుండరు. ఒత్తైన జుట్టుతో ముఖం మరింత అందంగా మారుతుంది. అయితే వాతావరణ మార్పులు, కాలుష్య ప్రభావం శిరోజాలు పొడిబారి జీవాన్ని కోల్పోతాయి. ఇలాకాకుండా ఉండాలంటే లవంగ స్నానం మంచిది అంటున్నారు నిపుణులు.

రెండు కప్పుల నీళ్లలో రెండు టేబుల్స్ లవంగాలు వేసి అయిదారు నిమిషాలపాటు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని ఒక రాత్రంతా ఉంచి, ఆ తర్వాత వడకట్టి పొడిసీసాలో నింపి మూత బిగించి చల్లని ప్రదేశంలో భద్రపరచాలి. తలస్నానం చేసిన వెంటనే ఈ నీటిని తలకు రాయాలి. కుదుళ్ల పట్టించి మాడుపై మృదువుగా పది



నిమిషాలపాటు మర్దన చేసి మరో అయిదునిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత మంచినీళ్లతో జుట్టును కడిగేస్తే సరి.

**ప్రయోజనాలెన్నో....** రుచిని పెంచే లవంగాల్లో కురులకు రక్తాన్ని వంటచేసే గ్రంథులను ఉత్తేజపరిచే లక్షణాలు ఉన్నాయి. ఇన్ఫెక్షన్లను నిరోధించి ఇవి కుదుళ్లను, మాడును ఆరోగ్యంగా ఉంచుతాయి. చైనాలో పురాతన ఔషధంగానూ, మన దేశంలో ఆయుర్వేదవైద్యంలోనూ వినియోగించే ఈ లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లూ పుష్కలంగా ఉంటాయి. యాంటీమైక్రోబియల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో మాడుపై ఇన్ఫ్లమేషనూ ఇవి తగ్గించ గలవు. దీనితో శిరోజాలు రాలడం, చుండ్రు, దురదవంటి సమస్యలు దూరమవుతాయి. యుక్తవయసులోనే జుట్టు నెరవడాన్ని ఈ లవంగ స్నానం నియంత్రిస్తుంది. వారానికి రెండుసార్లు చేస్తే ఈ స్నానంతో మృదువైన శిరోజాలను సొంతం చేసుకోవచ్చు. ▫

# ధర్మమార్గంలోనే ధన్యత

మనం సమగ్రంగా రూపొందించడానికి చేకూర్చుకునే సంపద శీలం. లోకంలో మనుషులు రెండు రకాల స్వభావాలను కలిగి ఉంటారు. సద్గుణాలతో దైవలక్షణాలు కలవారు కొందరైతే, చెడు లక్షణాలతో అసుర ప్రవృత్తి కలవారు మరికొందరు. గీతలో శ్రీకృష్ణభగవానుడు శీల స్వభావాలను గురించి స్పష్టంగా ప్రవచించాడు.



నిర్భయత్వం, ఇంద్రియనిగ్రహం, అంతఃకరణశుద్ధి, సత్యభాషణం, అహింస, త్యాగం, క్షమ, ధైర్యం వంటి సద్గుణాలే దైవీసంపద, కపటం, దర్పం, పౌరుషం, కామం, క్రోధం వంటి లక్షణాలు రాక్షస సంపత్తి. వీరు విషయభోగాలే సుఖమని భావిస్తున్నారు. లౌకికవాంఛలను నెరవేర్చుకునేందుకు ఇతరులకు ఎంత హాని చేసేందుకైనా వెనకాడరు. పరుల సొమ్మును ఆశించటం, పరకాంతావ్యామోహం, ఒకరిని దూషించడం, హింసించడం వంటి లక్షణాలు ఉన్నవారి గురించి ఆదిశంకరాచార్యులు శారీరక అందాలు మాంసపుముద్దలు మాత్రమే. వాటిని చూసి మోహావేశా లెందుకు? ఆత్మాలోకనం ముఖ్యం. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోకూడదు.. అంటూ తేటతెల్లంగా వివరించారు. సద్గుణ సంపన్నులైన సజ్జనులను గురించి సుభాషితకర్త భర్తృహరి ఖఇతరులు తమను నిందించినా, ప్రశంసలు కురిపించినా, సంపదలు ఉన్నా. పోయినా, ఏది దక్కినా, అన్నీ చేజారినా.. నీతికోవిదులైనవారు ధర్మమార్గాన్ని మాత్రం ఎన్నడూ వదలరు అంటూ స్పష్టం చేశాడు. సంపదలు గనుక పోతే ఏమీ నష్టం లేదు. ఆరోగ్యం పోతే కొంత చేజారినట్టు. అదే శీలం పోతే మట్టుకు సర్వం కోల్పోయినట్లు.. అంటూ ఆంగ్లంలో వానుడి ఉంది. కనుక సౌశీల్యం అనేది దేశంతో, కాలంతో సంబంధం లేకుండా ఎక్కడైనా, ఎవరికైనా చాలా ముఖ్యమైంది. కనుక ధర్మమార్గంలో నడిచి ధన్యులమవుదాం. ▫

ఆధ్యాత్మికం


# చికెన్ షామి కబాబ్



**కావలసినవి:** సెనగపప్పు: కప్పు, బోన్లెస్ చికెన్ ముక్కలు: అరకిలో, ఉప్పు: తగినంత, కారం: టేబుల్‌స్పూను, ఎండుమిర్చి: ఐదు, లవంగాలు ఆరు, కొత్తిమీర తురుము: 2 టీస్పూన్లు, మిరియాలు: పది, దాల్చినచెక్కలు: రెండు, వాము: టీస్పూను, కొత్తిమీరతురుము: కట్ట, పుదీనా కట్ట( చిన్నది), అల్లం తురుము: టేబుల్స్పూను, వెల్లుల్లిరెబ్బలు: పది, గుడ్లు: ఆరు, నూనె వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం ..** సెనగపప్పులో చికెన్ ముక్కలు, మసాలా దినుసులు అన్నీ వేసి ఉడికించాలి. చికెన్ ముక్కలు పూర్తిగా ఉడికిన తరవాత దించి మిశ్రమాన్ని మెత్తగా మెదిపి పక్కన ఉంచాలి. ..ఓ గిన్నెలో మూడు గుడ్లసొనలు వేసి గిలకొట్టాలి. అందులోనే కొత్తిమీర తురుము, పుదీనా తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లంవెల్లుల్లి వేసి కలపాలి. తరువాత గిలకొట్టిన గుడ్డుసొన మిశ్రమాన్ని వేసి కలపాలి. ఇప్పుడు ఆర పెడతారు. దీన్ని గుండ్రని బిళ్లల్లా చేయాలి. మిగిలిన గుడ్ల సొనను ఓ గిన్నెలో వేసి గిలకొట్టాలి. బిళ్లల్లా చేసిన కబాబ్లమీద గుడ్డు సొనను బ్రష్‌తో రాసి కాగిన నూనెలో వేయించి తీయాలి. ▫

ఆట



## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో మనిక ఓటమి

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్ టోర్నీలో భారత్ స్టార్ మనిక బత్రా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. జర్మనీలో జరిగిన మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో ప్రపంచ 26వ ర్యాంకర్ మనిక 6-11, 11-13, 6-11తో 10వ ర్యాంకర్ దక్షిణ కొరియాకు చెందిన యుబిన్ చేతిలో ఓటమిపాలైంది. 22 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మనిక తన సర్వీస్‌లో 14 పాయింట్లు గెల్చుకుంది. మనికకు 4,250 డాలర్లు (3 లక్షల 57 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 15వ ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## క్వార్టర్ ఫైనల్స్‌కు రిత్విక్

**ఢిల్లీ:** మోజెల్లి ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్‌చౌదరి రాకెట్ పట్టకుండానే క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. తొలి రౌండ్‌లో భారత్ ప్లేయర్ రిత్విక్-పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కబ్రాల్ జోడీతో తలపడాల్సిన ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ కజాక్స్-హరోల్డ్ మయోట్ జంట గాయం కారణంగా బరిలోకి దిగ లేదు. దీంతో రిత్విక్-కబ్రాల్ ద్వయానికి తొలి రౌండ్‌లో వాకోవర్ లభించింది. వాస్తవానికి ఈ టోర్నీలో భారత్‌కే చెందిన అర్జున్ ఖడేతో రిత్విక్ జతగా పోటీ పడాల్సి ఉంది. అయితే గతవారం బ్రాటిస్లావాలో జరిగిన స్లొవాక్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ఛాలెంజర్ టోర్నీ సందర్భంగా అర్జున్‌కుగాయమైంది. దాంతో అర్జునుమోజెల్లి ఓపెన్ టోర్నీ నుండి వైదొలగగా, పోర్చుగల్ ప్లేయర్ కబ్రాల్‌తో కలిపి రిత్విక్ పోటీ పడుతున్నాడు. కాగా స్లొవాక్ ఓపెన్‌లో రిత్విక్ సెమీస్‌కు చేరడంతో అతన ఏటీపీ డబుల్స్ ర్యాంక్ కూడా మెరుగైంది. గత వారం 85వ ర్యాంక్‌లో నిలిచిన రిత్విక్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో 5 స్థానాలు ఎగబాకి 80వ ర్యాంకుకు చేరుకున్నాడు. రిత్విక్ భాగస్వామి అర్జున్ ఖడే 76వ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, శ్రీరామ్ బాలాజీ 4 స్థానాలు పడిపోయి 65వ ర్యాంక్‌లో ఉన్నాడు. ఇక గత ఏడాది అగస్టు నుండి టాప్-10లో ఉన్నభారత్ వెటరన్‌స్టార్ రోహన్‌బోపన్న తాజార్యాంకింగ్స్‌లో 4 స్థానాఉల పడిపోయాయి. పారిస్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో భారత్ ప్లేయర్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన వెబ్డెన్ జోడీ రెండో రౌండ్‌లో నిష్క్రమించడంతో బోపన్న ర్యాంక్‌పై ప్రభావం చూపింది. ప్రస్తుతం బోపన్న 12వ ర్యాంక్‌లో ఉన్నాడు.

## రియాద్‌లో ఐపిఎల్ మెగా వేలం

### 24, 25 తేదీలు ఖరారు

### 46 ప్లేయర్ల రిటెన్షన్ వ్యయం రూ.558 కోట్లు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలానికి అంతా సిద్ధమవుతోంది. ఇప్పటికే మొత్తం 10 ఫ్రాంచైజీలు రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాలను విడుదల చేశాయి. ఈ సారి ఊహించని రీతిలో ఐదుగురు కెప్టెన్లు వేలానికి సిద్ధమవుతున్నారు. ఈ ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి వేదిక, తేది ఖరారయ్యాయి. ఈ సారి ఐపీఎల్ వేలం సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిపేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. వేలం ఏయే తేదీల్లో జరిగేది కూడా నిర్ణయమైంది. ఈ నెల 24, 25 తేదీల్లో ఆటగాళ్ల కొనుగోలుకు ఈ మెగా వేలం జరగనుంది. అన్ని ఫ్రాంచైజీలకు ఈ మేరకు దీనికి సంబంధించిన సమాచారం అందింది. ఈ తేదీల్లో 204 స్లాట్స్ కోసం వేలం జరగనుంది. బిసిసిఐ నిబంధనల ప్రకారం అన్ని ఫ్రాంచైజీలు అక్టోబరు నెలాఖరుకు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలను విడుదల చేశాయి. ఒక్కో ఫ్రాంచైజీకి కేటాయించిన 120 కోట్ల మొత్తం బడ్జెట్‌లో రిటెన్షన్ జాబితా తరువాత వాటి వద్ద ఇంకా ఎంత డబ్బులు మిగిలి ఉన్నాయో అనేది తేలిపోయింది. ఈ మిగిలిన డబ్బులతోనే వేలానికి దిగనున్నాయి. దాదాపు అన్ని జట్ల వద్ద చాలా తక్కువ డబ్బు మిగిలిఉండగా, కొనాల్సిన స్లాట్స్ ఎక్కువగా ఉండటం విశేషం. శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, అర్షదీప్ సింగ్, మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ షమీ, మిచెల్ స్టార్క్, యజ్వేంద్ర చాహల్, గ్లెన్ మాక్స్‌వెల్, ఇషాన్ కిషన్ వంటి స్టార్ ఆటగాళ్లు వేలంలోకి రానున్నారు. ఇప్పటి వరకూ ఫ్రాంచైజీలు 46 మందిని రిటైన్ చేసుకున్నాయి. ఈ 46 మంది విలువ 558.5 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ సారి వేలంలోకి రావడంతో భారీ ఎంమౌంట్ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తదితర ఫ్రాంచైజీలు ఇప్పుడు కొత్త కెప్టెన్ల కోసం వెదుకుతున్నాయి. ఫ్రాంచైజీలు నిలుపుదలలో అనేక ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకున్నాయి. ధృవ్ జురెల్, రింకూ సింగ్, మతిషా పతిరానాతో సహా కొంత మంది ఆటగాళ్లకు ఊహించని ప్రైజ్ మనీ దక్కింది. జూరెల్ జీతం 20 లక్షల రూపాయల నుండి 14 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే రింకూ ఆదాయం 55 లక్షల రూపాయల నుండి 13 కోట్ల రూపాయలకు, పతిరానా జీతం 20 లక్షల రూపాయల నుండి 13 కోట్ల రూపాయలకు, మయాంక్ యాదవ్, రజత్ పటీదార్ల జీతం 20 లక్షల రూపాయల నుండి 111 కోట్ల రూపాయలకు పెరిగింది. దాంతో రానున్న మూడేళ్లకు కొత్త జట్ల స్వరూపం మారిపోనుంది.





## పేకాటలో భారత్‌కు రజత పతకం

**ఢిల్లీ:** బ్యూనస్ ఎయిర్స్ వేదికగా జరిగిన వరల్డ్ బ్రిడ్జ్ (పేకాట) ఒలింపియాడ్‌లో భారత్‌కు రజత పతకం దక్కింది. ఇండియా సీనియర్స్ బ్రిడ్జ్ జట్టు ఈ రతజ పతకాన్ని కైవసం చేసుకుంది. అమెరికన్లతో జరిగిన ఫైనల్స్‌లో భారత్ సీనియర్స్ తృటిలో స్వర్ణ పతకానిన చేజార్చుకున్నారు. ఫైనల్స్ మ్యాచ్‌లో భారత్ జట్టు 258-165 తేడాతో అమెరికా చేతిలో టోమి పాలైంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గేమ్ హోరా హోరీగా సాగింది. మొదటి రెండు రౌండ్ల తర్వాత ఇరు జట్ల స్కోఉ దాదాపు టై అయ్యాయి. మూడో రౌండ్‌లో అమెరికన్లు పైచేయి సాధించి స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకున్నారు.

## భారత్ ఫుట్‌బాల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్

### 24 మంది ఆటగాళ్లపై నిషేధం



**ఢిలీ:** భారత్ ఫుట్‌బాల్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ సంచలనం అయింది. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై 24 మంది ఆటగాళ్లపై నిషేధం విధిస్తూ భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. మిజోరం ప్రీమియర్ లీగ్‌లో పలువురు ఆటగాళ్లు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారు. దాంతో స్థానిక పోలీసుల సాయంతో విచారణ చేపట్టిన మిజోరం ఫుట్‌బాల్ సమాఖ్య కఠిన నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ ఫిక్సింగ్‌తో సంబంధం ఉన్న 24 మంది ఆటగాళ్లపై మూడు క్లబ్స్‌పై నిషేధం విధించింది యాచ్ ఫిక్సింగ్‌కు సూత్రధారులుగా వ్యవహరించిన ఇద్దరిపై ఏకంగా జీవితకాలం నిషేధం విధిస్తూ ఫుట్‌బాల్ సమాఖ్య తీర్మానించింది. అలాగే 5గురు ఆటగాళ్లపై 4 సంవత్సరాలు, 19 మంది ఆటగాళ్లపై 3 సంవత్సరాలు, మరో 8 మంది ఆటగాళ్లపై ఒక సంవత్సరం పాటు నిషేధం అమల్లో ఉంటుందని ప్రకటించింది. ఈ సందర్భంగా మిజోరం ఫుట్‌బాల్ సమాఖ్య మంగళవారం ఒక ప్రకటనలో మిజోరాం ప్రీమియర్ లీగ్-11 సీజనుకు సంబంధించిన మ్యాచ్‌ల్లో ఫిక్సింగ్ జరిగినట్లు ఫుట్‌బాల్ సమాఖ్య దృష్టికి వచ్చింది. ఈ విషయమై స్థానిక పోలీసులతో కలిసి విచారించినట్లు వివరించింది. ఇందులో 24 మంది ఆటగాళ్లు అవినీతికి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందని స్పష్టం చేసింది. అందుకనే వాళ్లకు తగినశిక్ష వేశామని వెల్లడించింది. కాగా మ్యాచ్‌ఫిక్సింగ్‌తో సంబంధం ఉన్న మూడు క్లబ్‌లలో ఒకటైన సిహెఫెర్ వెంఘులున్ ఎఫ్‌సీ ఈ మధ్యే ముగిసిన మిజోరం ప్రీమియర్ లీగ్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. ఐజ్వాల్ ఎఫ్‌సీతో జరిగిన సెమీ ఫైనల్లో సిహెఫెర్ ఓటమిపాలైంది.

## ఆర్‌బిఐకి 98% రూ.2వేల నోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** రూ.2000 నోట్లు ప్రస్తుతం కనుమరుగైపోయాయి. పెద్దనోట్లను ఉపసంహరించుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత యేడాది కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నోట్లకు సంబంధించి మరో విషయాన్ని వెల్లడించింది. రూ.2000 నోట్లలో 98.04 శాతం తిరిగి బ్యాంకులకు వచ్చాయని, కేవలం రూ.6,970 కోట్ల నోట్లు మాత్రమే ప్రజల వద్ద ఉన్నాయని తెలిపింది. మే 19, 2023న రూ.2000 బ్యాంకు నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. మే 19, 2023న బ్యాంకింగ్ వేళలు ముగిసే సమయానికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చెలామణిలో ఉన్నాయని ఆర్బీఐ తెలిపింది. అక్టోబర్ 31, 2024న ట్రేడింగ్ ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న నోట్ల విలువ రూ.6,970 కోట్లుగా ఉంది. మే 19, 2023 వరకు చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.04 శాతం తిరిగి వచ్చినట్లు ప్రకటనలో పేర్కొంది. ఈ నోట్లను డిపాజిట్ చేసే లేదా మార్చుకునే సదుపాయం అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంక్ శాఖలలో అందుబాటులో ఉంది. ఈ సదుపాయం ఇప్పటికీ రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది. సెంట్రల్ బ్యాంక్ రూ.2000 బ్యాంకు నోట్లను చెలామణి నుండి తీసివేసినప్పుడు 7 అక్టోబర్ 2023 వరకు ప్రజలకు సమీపంలోని ఏదైనా బ్యాంకు శాఖలో డిపాజిట్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. దీని తరువాత ప్రజలు 19 ప్రాంతీయ కార్యాలయాలు, ఆర్బీఐ పోస్టల ద్వారా నోట్లను మార్చుకునే సదుపాయాన్ని కల్పించారు. గత యేడాది మే 19 నుండి రిజర్వ్ బ్యాంక్ 19 ప్రాంతీయ కార్యాలయాలలో కూడా రద్దు చేసిన రూ.2,000 బ్యాంక్ నోటును మార్చుకునే సదుపాయం అందుబాటులో ఉంది. అయినప్పటికీ అక్టోబర్ 9, 2023 తర్వాత ఈ కార్యాలయాల్లో నోట్ల మార్పిడికి రద్దీ పెరిగింది. అప్పటి నుంచి ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు రూ.2000 నోట్లను కూడా స్వీకరిస్తున్నారు. దేశంలోని పోస్టాఫీసుల ద్వారా ప్రజలు రూ.2,000 నోట్లనుఆర్‌బీఐ కార్యాలయాలకు కూడా పంపుతున్నారు. ఈ డబ్బు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. బ్యాంకు నోట్ల డిపాజిట్/మార్పిడి పనులు ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయంలో జరుగుతున్నాయి. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలో ఉన్నాయి.



## రికార్డు స్థాయిలో ఆన్‌లైన్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశవ్యాప్తంగా పండుగ సీజన్ సేల్ ముగియనుంది. గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్ ఇ-కామర్స్ కంపెనీలను పండుగ సీజన్‌లో విజయవంతంగా కొనసాగింది. పండుగ సీజన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు దాదాపు రూ. 1 లక్ష కోట్ల మొత్తం అమ్మకాలను నమోదు చేశాయని పరిశ్రమ డేటా పేర్కొంది. ఇది గత సంవత్సరం కంటే ఐదవ వంతు ఎక్కువ. కామర్స్ కన్సల్టెన్సీ డేటామ్ ఇంటెలిజెన్స్ ప్రకారం, గత సంవత్సరం రూ.81,000 కోట్లు, 2022లో రూ.69,800 కోట్లు స్థిరమైన నమూనాను కొనసాగిస్తూ, ఈ సంవత్సరం పండుగ విక్రయాలు 23పైగా పెరిగాయి. ఈ సీజన్‌లో సుమారుగా రూ. ఒక లక్ష కోట్ల (దాదాపు11.9బిలియన్లు) అమ్మకాలను నమోదు చేశాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 20 శాతానికిపైగా పెరిగింది. అయితే అమెజాన్ మెట్రోయేతర నగరాల నుండి 85కంటే ఎక్కువ కస్టమర్‌లను చేర్చుకుంది. ఇది స్మార్ట్‌ఫోన్‌లు, టెలివిజన్ సెట్‌లు, గృహోపకరణాలు, కిరాణ సామాన్లు, ఫ్యాషన్‌తో సహా అన్ని వర్గాలలో కనిపించిందని డాటమ్ ఇంటెలిజెన్స్ కన్సల్టెంట్ ఒకరు చెప్పారు. పరిశ్రమ అధికారుల ప్రకారం, పండుగల సీజన్ లో జరిగే మొత్తం అమ్మకాల్లో ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, కిరాణా, సౌందర్యం, వ్యక్తిగత ఆరోగ్యం కోసం ఎక్కువ డబ్బుఖర్చు చేశారు. ఈ సీజన్‌లో స్మార్ట్‌ఫోన్‌లు ప్రముఖ కేటగిరీగా ఉద్భవించాయి. ఈసీజన్‌లో షాపింగ్‌మొత్తం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో దాదాపు 65 వాటాను కలిగి ఉంది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ నుండి వచ్చిన డేటా కూడా స్మార్ట్‌ఫోన్‌లను అత్యధిక సంపాదన వర్గంగా చూపుతుంది. ఫ్లిప్‌కార్ట్ టాప్ బ్రాండ్‌ల కోసం డిమాండ్‌లో 17శాతం పెరుగుదల నమోదైంది. ఈవిక్రయాలలో 70 శాతానికిపైగా చిన్న నగరాల నుండి వచ్చాయి.



ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌లు, సౌందర్య ఉత్పత్తులు, బ్రాండెడ్ వస్తువుల గరిష్ట అమ్మకాలు జరిగాయి. 23 శాతం పెరిగిన అమ్మకాలు మెట్రోయేతర వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం, లగ్జరీ బ్రాండ్‌ల కొనుగోలు పెరగడం పండుగసీజన్‌లో వ్యాపారం పెరగడానికి దోహద పడింది. ఇ-

## ఓలా ఎలక్ట్రిక్ షేర్లు డౌన్

**ముంబై, నవంబరు 5:** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మంగళవారం క్షీణించాయి. మూడు నెలల లాకిన్ పీరియడ్ ముగిసిన నేపథ్యంలో ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ఓలా షేర్లు ఏకంగా 7శాతానికిపైగా క్షీణించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో 7.08 శాతం క్షీణించి రూ.75.08 వద్ద ట్రేడవుతున్నాయి. లాకిన్ పీరియడ్‌లో భాగంగా దాదాపు 18.2కోట్ల విలువైన షేర్లను విక్రయించడానికి లేదు. ఇవి మొత్తం ఈక్విటీల్లో 4శాతానికి సమానం. కంపెనీ ఐపిఓగా మార్కెట్లోకి రావడానికి ముందు ప్రమోటర్లు, యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సమీకరిస్తాయి. స్టాక్‌లలో ఆకస్మిక విక్రయాలు జరగకుండా ఉండేందుకు వీరికి కేటాయించిన షేర్లపై లాకిన్ పీరియడ్ విధిస్తాయి. అంటే మార్కెట్‌లో షేర్లు లిస్టయిన వెంటనే వీళ్లు తమ వాటాలను విక్రయించే అవకాశం ఉండదు. ఈ లాకిన్ పీరియడ్ గడువు ముగిసేంతవరకు ఓపెన్ మార్కెట్లో విక్రయించడానికి, ట్రేడ్ చేయడానికి కూడా వీలుండదు. సాధారణంగా ఈ లాకిన్ పీరియడ్ ఆరు నెలలు ఉంటుంది. ఒక్కోసారి యేడాది వరకు దీన్ని పొడిగిస్తారు. ఈ గడువు ముగిశాకే నిర్దిష్ట వాటాదారులు స్టాక్ మార్కెట్లో వారి వాటాలను విక్రయించగలుగుతారు. ఒక్కోసారి లాకిన్ పీరియడ్ ముగిసిన వెంటనే యాంకర్ ఇన్వెస్టర్లు భారీఎత్తున షేర్లను మార్కెట్లోకి వదులుతారు. దీంతో షేర్లపై ఒత్తిడి పెరుగుతుంది. ధర పడిపోయే అవకాశం ఉంటుంది.



## మార్కెట్లోకి మళ్లీ 'భారత్' బ్రాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 5:** అధిక ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించేందుకు కేంద్రం చర్యలకు ఉపక్రమించింది. భారత్ బ్రాండ్‌పై తక్కువ ధరకే గోధుమ పిండి, బియ్యం విక్రయాలను పునః ప్రారంభించింది. దీనికి సంబంధించిన రెండో దశను మంగళవారం ప్రారంభించింది. నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్, కేంద్రీయ భండార్, ఇ-కామర్స్ సంస్థల ద్వారా ఈ విక్రయాలు చేపట్టనున్నారు. ధరల భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు తాత్కాలికంగా ఈ విక్రయాలు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఫేజ్-2 ప్రారంభం సందర్భంగా తెలిపారు. రెండో దశలో భాగం 3.69 లక్షల టన్నుల గోధుమలు, 2.91 లక్షల టన్నులు బియ్యాన్ని ఎఫ్‌సిఐ నుంచి సేకరించినట్లు మంత్రి తెలిపారు. కేటాయించిన స్టాక్ పూర్వయ్యే వరకు విక్రయాలు కొనసాగుతాయన్నారు. అవసరమైతే అదనపు కేటాయింపులు జరుపుతామని మంత్రి తెలిపారు. గోధుమ పిండిని కిలో రూ.30కే విక్రయిస్తామని మంత్రి తెలిపారు. ఇవి5, 10 కేజీల ప్యాకెట్స్‌లో లభిస్తాయి. బియ్యం కిలో రూ.34 చొప్పున విక్రయించనున్నారు. ఇవి కూడా 5, 10 కేజీల ప్యాకెట్ల రూపంలో లభిస్తాయి. గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది జూన్ వరకు తొలి



దశలో విక్రయాలు చేపట్టారు. మొత్తం 15.20లక్షల టన్నుల గోధుమలు, 14.58 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించారు. అయితే ఫేజ్-1లో గోధుమపిండిని రూ.27.5కి, బియ్యాన్ని రూ.29కే విక్రయించారు. గతంతో పోలిస్తే ఈ సారి వాటి ధరలను కాస్త పెంచారు. తమ ఉద్దేశం వ్యాపారం కాదని, వినియోగదారులకు ఊరట కల్పించడమేనని జోషి తెలిపారు. వినియోగదారులు కోరుకుంటే మరిన్ని చిన్న ప్యాకుల్లో సైతం వీటిని తీసుకొస్తామని పేర్కొన్నారు.

## వాణిజ్యం

## టాప్‌గేర్‌లో టూవీలర్ విక్రయాలు

**ముంబై, నవంబరు 5:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీదారులైన టీవీఎస్ మోటారు కంపెనీ, హీరో మోటో కార్ప్, రాయల్ ఎన్ ఫీల్డ్ దేశీయ విక్రయాల్లో 13 నుంచి 26 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అయితే బజాజ్‌ఆటో మాత్రం ఈవిషయంలో క్షీణతను చవిచూసింది. పండగ సీజన్ అన్ని కంపెనీలకు ఉత్సాహాన్ని కలిగించగా, బజాజ్ ఆటో మాత్రం వెనుకబడింది. దీపావళి సందర్భంగా అక్టోబర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు బాగా జరిగాయి. చెన్నైకి చెందిన టీవీఎస్ మోటార్స్ దేశీయ అమ్మకాల్లో (వైఓవై) 13శాతం పెరుగుదలను సాధించింది. ఈ కంపెనీ 3,90,489 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 3,44,957 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాదిలో పోల్చితే ఈసారి విక్రయాల్లో మంచి వృద్ధి నెలకొంది. అలాగే టీవీఎస్ ఎలక్ట్రిక్ వెహికల్ విభాగంలోనూ ముందంజలో దూసుకుపోతోంది. దాదాపు 45 శాతం మేర అమ్మకాలను పెంచుకుంది. దేశ ప్రజలకు టీవీఎస్ వాహనాల మీద నమ్మకానికి ఇదినిదర్శనంగా నిలుస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన హీరో మోటాకార్ప్ కూడా పండగ సమయంలో అమ్మకాలను గణనీయంగా పెంచుకుంది. దేశీయ విక్రయాల్లో 17.4 శాతం వృద్ధిని నమోదు చేసింది. గ్రాండ్ ఇండియన్ ఫెస్టివల్ ఆఫ్ ట్రస్టు ప్రచారం ద్వారా ఈ అక్టోబర్‌లో 657,403 యూనిట్లను విక్రయించింది. ముఖ్యంగా ధన్ తేరాస్‌లో జోరుగా విక్రయాలు జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా హీరో మోటోకార్ప్ వాహనాలకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా 100 సీసీ, 125 సీసీ సెగ్మెంట్ వాహనాలపై కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. రాయల్ ఎన్ ఫీల్డ్ కూడా పండగ సందర్భంగా విక్రయాలను పెంచుకుంది. దాదాపు 26 శాతం వృద్ధిని సాధించింది. అక్టోబర్ నెలలో 1,01,886 యూనిట్ల అమ్మకాలు జరిగింది. గతేడాది ఇదే నెలలో 80,958 యూనిట్లను మాత్రమే విక్రయించింది. దీంతో ఈ దీపావళి ఆ కంపెనీకి ఉత్సాహం కలిగించింది. క్లాసిక్, కొత్త మోడళ్లకు బాగా డిమాండ్ ఏర్పడింది. బజాజ్ ఆటో కంపెనీకి మాత్రం దీపావళి కలిసి రాలేదు. ఈ సంస్థ వాహనాల విక్రయాలు 8శాతం తగ్గిపోయాయి. కేవలం 2,55,909 యూనిట్లను మాత్రమే అక్టోబర్ నెలలో విక్రయించగలిగింది. దేశంలోని ద్విచక్ర తయారీదారులు అక్టోబర్‌లో ఎగుమతుల్లో గణనీయమైన ప్రగతి సాధించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు తర్వాత బలంగా పుంజుకొన్నాయి. ఇంట్రాడే కనిష్టాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర రాణించగా, నిఫ్టీ 24,200పాయింట్ల ఎగువన ముగిసింది. మెటల్, ఫైనాన్షియల్, బ్యాంకింగ్, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం భారీ నష్టాల నుంచి సూచీలు కోలుకున్నాయి. సెన్సెక్స్ ఉదయం 78,542.16 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,296.70 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కొనుగోళ్ల మద్దతు కారణంగా పైకి ఎగబాకింది. చివరికి 694.39 పాయింట్లు పెరిగి 79,476.63 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 217 పాయింట్లు పెరిగి 24,213.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.11 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. సెన్సెక్స్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్‌బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.53 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,747 డాలర్ల వద్ద ట్రేడయింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.